అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 4-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

కేరళ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక




బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం ఆర్థిక మంత్రి బాలగోపాల్‌ను అభినందిస్తున్న కేరళ సీఎం పినరయి విజయన్ 2లో..

సంపుటి : 9 | సంచిక : 34 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

బీబీసీ డాక్యుమెంటరీ నిషేధంపై

కేంద్రానికి సుప్రీం నోటీసులు

మూడు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం



న్యూఢిల్లీ: గుజరాత్ హింసాకాండ విషయంలో మోడీ పాత్రపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీపై నిషేధాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఈ విషయంలో ధర్మాసనం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. పబ్లిక్ డొమైన్ నుంచి డాక్యుమెంటరీని తీసివేయడానికి జారీ చేసిన ఆర్డర్ కాపీని కోరింది. ఈ వివాదానికి సంబంధించి కేంద్రానికి సుప్రీం నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు విచారణను ఏప్రిల్‌కు వాయిదా వేసింది.డాక్యుమెంటరీని బ్లాక్ చేయడానికి, సోషల్ మీడియా నుంచి లింక్‌లను తీసివేయడానికి అత్యవసర అధికారాలను ఉపయోగించడాన్ని పిటిషన్‌లు సవాలు చేశాయి. బ్లాక్ చేసే ఉత్తర్వును కేంద్రం ఎప్పుడూ అధికారికంగా ప్రచారం చేయలేదనీ, రెండు భాగాల డాక్యుమెంటరీపై నిషేధాన్ని "దుష్ప్రవర్తన, ఏకపక్షం, రాజ్యాంగ విరుద్ధం" అని పేర్కొంటూ న్యాయవాది ఎంఎల్ శర్మ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. డాక్యుమెంటరీ నిషేధానికి వ్యతిరేకంగా ప్రముఖ జర్నలిస్ట్ ఎన్ రామ్, సామాజిక కార్యకర్త ప్రశాంత్ భూషణ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాలు వేర్వేరుగా పిటిషన్‌లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. గత నెల 21న, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్, 2021 (ఐటీ చట్టం) కింద కేంద్రం అత్యవసర నిబంధనలను ఉపయోగించి వివాదాస్పద బీబీసీ డాక్యుమెంటరీ "ఇండియా : ది మోడీ క్వశ్చన్"కి సంబంధించి షేర్ చేయబడిన లింక్‌లను, పోస్టులను బ్లాక్ చేయాలని యూట్యూబ్, ట్విట్టర్ లను ఆదేశించిన విషయం తెలిసిందే.

చర్చకు కేంద్రం నో..

- అదానీ వ్యవహారంపై చర్చించాల్సిందే : ప్రతిపక్షాలు
- స్తంభించిన ఉభయ సభలు
- సోమవారానికి వాయిదా

వివరాలు 2లో..

రాష్ట్రాభివృద్ధి

దేశానికి ఆదర్శం

ఉభయసభలనుద్దేశించి గవర్నర్ తమిళసై సౌందరరాజన్





6న రాష్ట్ర బడ్జెట్

- 8న పద్దులపై చర్చ... అదే రోజు బీఏసీ భేటీ
- 5, 7 తేదీల్లో అసెంబ్లీకి సెలవు
- బీఏసీలో నిర్ణయాలు



నవతెలంగాణబ్యూరో
-హైదరాబాద్

రాష్ట్ర వార్షిక బడ్జెట్ (2023-24)ను సోమవారం ప్రవేశ పెట్టాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) నిర్ణయించింది. శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, శాసనమండలిలో సభా వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పద్దులను ప్రతిపాదించనున్నారు. శుక్రవారం...5లో

- ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అన్ని రంగాల్లో సమ్మిళిత అభివృద్ధి సాధిస్తున్న తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని గవర్నర్ తమిళసై సౌందరరాజన్ అన్నారు. శుక్రవారంనాడామె అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ప్రారంభోపన్యాసం చేశారు. ఒకనాడు కరెంటు కోతలతో, వ్యవసాయం కుదేలై, తాగునీటి కోసం తల్లడిల్లిన తెలంగాణ ఇప్పుడు అన్నిరంగాల్లోనూ పురోభివృద్ధి సాధిస్తున్నదని చెప్పారు. దీనికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు పరిపాలనా దక్షత, ప్రజా ప్రతినిధుల నిరంతర కృషి, ప్రభుత్వ సిబ్బంది అంకితభావం వల్లే సాధ్యమైందని తెలిపారు. పెట్టుబడుల స్వర్గధామంగా, ఐటీ రంగంలో మేటిగా, పర్యావరణ పరిరక్షణలో ధీటుగా నిలుస్తున్నదని కొనియాడారు. ఎనిమిదిన్నరేండ్ల స్వల్ప వ్యవధిలోనే రాష్ట్రం అనేక విజయాలను సాధించి, దేశం నివ్వెరపోయే అద్భుతాలను ఆవిష్కరించిందని అన్నారు. 2014-15లో రాష్ట్ర ఆదాయం రూ.62 వేల కోట్లు ఉంటే, స్వరాష్ట్రంలో ప్రభుత్వ కృషితో 2021 నాటికి రూ.1 లక్షా 84 వేల కోట్లకు పెరిగిందన్నారు.

తలసరి ఆదాయం పెరిగింది

తలసరి ఆదాయం రూ.లక్షా 24 వేల నుంచి 2022-23 నాటికి రూ.3.17 లక్షలకు పెరిగిందని వివరించారు. అన్ని రంగాల్లో రెట్టింపుస్థాయిలో అభివృద్ధి జరిగిందనీ, పెట్టుబడి వ్యయాన్ని అధికం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతిని సాధించిందని ప్రసంసించారు. వ్యవసాయరంగ అభివృద్ధి, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతుబీమా, మూడున్నరేండ్ల రికార్డు సమయంలో నిర్మించిన కాళేశ్వరం భారీ ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణం అంశాలను ప్రస్తావించారు. 2014-15లో రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల సాగునీటి సౌకర్యాలు ఉండగా, ఇప్పుడు 73 లక్షల 33 వేల ఎకరాలకు పెరిగాయని తెలిపారు. ఫలితంగా ధాన్యం దిగుబడి...5లో

గవర్నర్ ప్రసంగం ప్రశాంతం

- సర్కారు ప్రగతి మాత్రమే ప్రస్తావన
- కేంద్రంపై పల్లెత్తు మాటా లేదు
- రావల్సిన నిధుల వాటాపైనా నో కామెంట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శాసనసభ సమావేశాల్లో గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ప్రారంభోపన్యాసం ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం ఉభయసభలను ఉద్దేశించి అసెంబ్లీలో ఆమె ప్రసంగించారు. పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సాధించిన అభివృద్ధి అంశాలను మాత్రమే గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఆ ప్రసంగ పాఠాన్ని రాష్ట్ర ప్రభుత్వమే...5లో

ఇండ్లు, స్థలాలు దక్కే వరకు పోరాటం

అర్హులందరికీ డబుల్ ఇండ్లు ఇవ్వాలి

- 9న హైదరాబాద్ మహాధర్నాకు తరలిరావాలి : తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య
- రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా
- తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేత

నవతెలంగాణ- మొఫసిల్ విలేకరులు

'అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్స్ ఇవ్వాలి. అవి దక్కే వరకు పోరాటాలు చేస్తాం. స్థలాలున్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయాలి. వీటిపైన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలి. ఇండ్ల పథకానికి అవసరమైన నిధుల్ని బడ్జెట్‌లో కేటాయించాలి..' అని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. పేదలు పెద్దఎత్తున తరలివచ్చారు రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని తెలంగాణ ప్రజాసంఘాల...2లో





వివరాలు 10లో..

ముగిసిన

కళాతపస్వి అంత్యక్రియలు

అణిముత్యాల్లాంటి సినిమాలతో తెలుగు సినిమాను విశ్వవ్యాప్తంగా చాటిన దిగ్గర్శకుడు కళాతపస్వి కె.విశ్వనాథ్ అంత్యక్రియలు శుక్రవారం ముగిశాయి. హైదరాబాద్‌లోని పంజాగుట్ట శ్మశానవాటికలో కుటుంబసభ్యులు, అభిమానులు, సినీ ప్రముఖుల సమక్షంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతకుముందు ఫిలిం ఛాంబర్‌లో ఆయన పార్థీవదేహానికి అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. మూసధోరణిలో కొట్టుకుపోతున్న తెలుగు సినిమా కథల గమనాన్ని మార్చిన లెజెండరీ దర్శకుడు విశ్వనాథ్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని పలువురు సినీ ప్రముఖులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అంతిమయాత్రలో అభిమానులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని కళాతపస్వికి తుది వీడ్కోలు పలికారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి మృతి చెందారు.దీంతో ఐదు దశాబ్దాల పాటు తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన కళాతపస్వి ఇక లేరన్న వార్తతో తెలుగు చిత్రసీమను శోకసంద్రంలో మునిగిపోయింది.


సినీ పరిశ్రమ ఉన్నంతకాలం

గుర్తుండిపోతారు

- గవర్నర్, సీఎం సహా పలువురి సంతాపం
- ఆణిముత్యాలను అందించారు :తమ్మినేని
- పరిశ్రమను కొత్త పుంతలు తొక్కించారు : కూనంనేని 5లో..

పడిపోయిన బీటెక్ ప్రవేశాలు

- ఐదేండ్లలో కనిష్టం.. పది శాతం తగ్గుదల : ఏఐఎస్‌హెచ్‌ఈ నివేదిక
- అధిక ఫీజులు.. తక్కువ ప్లేస్‌మెంట్‌లు కారణాలు : ప్రొఫెసర్లు




న్యూఢిల్లీ : గత ఐదేండ్లలో అండర్‌గ్రాడ్యుయేట్ల (యూజీలు)లో ఇంజినీరింగ్ ప్రాధాన్యత క్రమంగా తగ్గింది. ఇంజినీరింగ్ ప్రవేశాలు పది శాతం పడిపోయాయి. ఉన్నత విద్యపై ఆలిండియా సర్వే (ఏఐఎస్‌హెచ్‌ఈ) ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ నివేదిక సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా 2016-17లో ఇంజినీరింగ్ ప్రవేశాలు మొత్తం 40.85 లక్షలుగా ఉన్నాయి. అయితే, అది 2020-21లో 36.63 లక్షలకు పడిపోవడం గమనార్హం. ఇక ఇతర విభాగాల మొత్తం అడ్మిషన్లు మాత్రం పెరుగుదలను నమోదు చేయడం గమనార్హం. 2019-20 మరియు 2020-21లో లో...5లో

పాలసీదారుల సొమ్ము భద్రం

ఎల్ఐసీ ఉద్యోగ సంఘాల వెల్లడి

- కాంగ్రెస్ ఆందోళనలను విరమించుకోవాలి

హైదరాబాద్ : పాలసీదారుల సొమ్ము చాలా భద్రంగా ఉందని ఎల్ఐసీ ఉద్యోగ సంఘాలు పేర్కొన్నాయి. అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌తో అదానీ గ్రూపు కంపెనీల షేర్లు తీవ్రంగా నష్టపోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఎల్ఐసీ పెట్టుబడులుగా పెట్టిన పాలసీదారుల సొమ్ము ప్రమాదంలో పడిందని రాజకీయ పార్టీలు, పెద్ద ఎత్తున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా దీనిపై ఫెడరేషన్ ఆఫ్ ఎల్ఐసి ఆఫ్ ఇండియా క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ ఫీల్డ్ వర్కర్స్ ఆఫ్ ఇండియా(ఎన్ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యూఐ), ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ), ఆల్...5లో



పత్తి రైతుకు ప్రయివేటే దిక్కా..?

సీసీఐని ఎత్తివేసే యోచనలో కేంద్రం

- తాజా బడ్జెట్‌లో కేవలం రూ.లక్ష కేటాయింపు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే అధికంగా పత్తి సాగు
- ప్రభుత్వ సంస్థ లేకపోతే ప్రయివేటు వ్యాపారులు చెప్పిందే ధర

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. ఇప్పటికే ధర లేక బయట అమ్ముకోలేక ఇండ్లల్లోనే పంటను నిల్వ చేసుకుని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు పత్తి రైతులకు వెన్నుదన్నుగా ఉంటున్న ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని కేంద్రం ఎత్తివేసే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే తాజా బడ్జెట్‌లో ఈ సంస్థకు కేవలం రూ.లక్ష నిధులు కేటాయింపులు చేయడం ఇందుకు బలం చేకూరుస్తోంది. ఇన్నాండ్లు కొనుగోళ్లలో ప్రభుత్వరంగ సంస్థ ఉందనే భరోసాతో ఉన్న పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం దిక్కుతోచని స్థితిని కల్పించేలా మారింది. ముఖ్యంగా పత్తి పంటపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ వాసులకు మరింత ఇబ్బందులు ఎదురు కానున్నాయి. కిందటేడాది బడ్జెట్‌లో సీసీఐ సంస్థకు రూ.9247కోట్లు కేటాయించిన కేంద్రం.. తాజా 2023-24 బడ్జెట్‌లో కేవలం రూ.లక్ష కేటాయించడంతో సంస్థ మనుగడ కొనసాగడం కష్టమేననే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. అదే జరిగితే.. ప్రయివేటు వ్యాపారులు చెప్పిందే ధర ఉండే ప్రమాదం ఉంది.

పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐది ప్రత్యేక పాత్ర. ప్రతి ఏటా రైతుల నుంచి కొనుగోళ్లు చేస్తూ వారికి వెన్నుదన్నుగా ఉండేది. కరోనా కాలం నుంచి పత్తి కొనుగోళ్లను చేపట్టడం లేదు. తాజాగా 2022-23ఏడాదిలోనూ...5లో



నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

కేరళ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

పెరిగిన రాష్ట్ర ఆదాయం

- రెండంకెలకు చేరిన వృద్ధిరేటు
- కొబ్బరి కనీస మద్దతు ధర పెంపు
- వ్యవసాయ రంగంలో స్టార్టప్‌ల కోసం రూ.1000కోట్లు
- కేరళ బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి బాలగోపాల్

తిరువనంతపురం : కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాలతో ఒత్తిళ్ళు పెరుగుతున్నప్పటికీ కేరళ సమగ్రాభివృద్ధికి అనుసరించే ప్రణాళికను ఆర్థిక మంత్రి కె.ఎన్.బాలగోపాల్ శుక్రవారం వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేరళ వార్షిక బడ్జెట్‌ను ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ, ప్రకృతి విపత్తులు, కరోనా వంటి మహమ్మారులు విసిరిన సవాళ్ళన్నింటినీ సమర్ధవంతంగా ఎదుర్కొనగలిగామని చెప్పారు. అభివృద్ధి రేటు రెండంకెలకు చేరుకుందనీ, 2012 తర్వాత ఇదే అత్యధికమని అన్నారు. అన్ని అడ్డంకులను, అవరోధాలను ప్రభుత్వం దాటగలిగిందని చెప్పారు. దుర్భర దారిద్ర్యమనేది పూర్తిగా నిర్మూలించబడుతుందని హామీ ఇచ్చారు.

రాష్ట్ర స్వంత ఆదాయం పెరిగిందని, ఈ ఏడాది రూ.85వేల కోట్లకు చేరుకుంటుందని చెప్పారు. రుణాల ఉచ్చులో రాష్ట్రం చిక్కుకోదని చెప్పారు. అవసరమైతే మరిన్ని రుణాలు తీసుకోవడానికి రాష్ట్రానికి ఇంకా అవకాశం వుందన్నారు. కేంద్రం అనుసరించే ఘర్షణాయుత వైఖరే రాష్ట్రానికి ప్రధాన అడ్డంకిగా మారిందన్నారు. వివిధ ప్రాజెక్టుల కోసం కేరళ మౌలిక సదుపాయాల పెట్టుబడుల నిధి బోర్డు (కేఐఐఎఫ్‌బీ) ఇప్పటివరకు రూ.22,801 కోట్లు ఖర్చు చేసిందన్నారు. అయితే, రాష్ట్ర అభివృద్ధి కార్యకలాపాల్లో పాలు పంచుకుంటున్న కేఐఐఎఫ్‌బీని దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టేందుకు రూ.2వేల కోట్లను కేటాయించామని చెప్పారు. రబ్బర్ సబ్సిడీకి రూ.600కోట్లు కేటాయించామన్నారు. రూ.1000 వరకు ధర వుండే లిక్కర్‌పై రూ.20ను సామాజిక భద్రతా సెస్‌గా విధించనున్నట్లు ప్రకటించారు. వెయ్యి రూపాయిల ధర దాటిన వాటిపై రూ.40 సెస్సు వుంటుందన్నారు. పెట్రోల్‌పై రూ.2ను సామాజిక భద్రతా సెస్‌గా విధిస్తున్నట్లు బాలగోపాల్ ప్రకటించారు. టెక్నో పార్క్‌లో కొత్త డిజిటల్ సైన్స్ విభాగం ప్రారంభించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో స్టార్టప్‌లను ప్రారంభించేందుకు గానూ మేక్ ఇన్ కేరళ ప్రాజెక్టు కోసం రూ.1000 కోట్లను కేటాయించినట్లు ప్రకటించారు. విజిళం రింగ్ రోడ్‌కు రూ.1000కోట్లు, విజిళం పోర్టు ప్రాజెక్టుతో సంబంధమున్న అభివృద్ధి ప్రాజెక్టుకు రూ.6వేల కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. వ్యవసాయాభివృద్ధి కోసం రూ.971కోట్ల ప్రాజెక్టును చేపడుతున్నట్లు తెలిపారు. కొబ్బరి కనీస మద్దతు ధరను రూ.2 పెంచారు. దాని ధరను రూ.34గా నిర్ధారించారు. కేరళ ఆర్‌టీసీకి రూ.3400కోట్లు కేటాయింపులు ప్రకటించారు.

బిల్లులు రాక.. ఆర్థిక ఇబ్బందులతో..

- బీరిశెట్టి గూడెం సర్పంచ్ నెహ్రూ ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-దంతాలపల్లి

గ్రామ అభివృద్ధి పనుల బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో.. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామ సర్పంచ్ గుగులోతు నెహ్రూ నాయక్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. టీఆర్ఎస్ నుంచి తొలిసారిగా సర్పంచిగా పోటీ చేసి గెలుపొందిన నెహ్రూ నాయక్.. కొన్ని నెలలుగా అభివృద్ధిలో భాగంగా.. గ్రామపంచాయతీలో వాకింగ్ ట్రాక్, గ్రావెలింగ్, ఫెన్సింగ్, మోటార్ రిపేర్లు, పైపులైన్ రిపేర్లు, వీధి లైట్లు, బ్లీచింగ్ పౌడర్ తదితర పనుల కొరకు సుమారు రూ.6 లక్షలు అప్పులు చేసి పనులు చేయించాడు. ఆయా పనులకు బిల్లులు రాక, కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై శుక్రవారం పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన తొర్రూర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. కాగా, గ్రామ ఉపసర్పంచ్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తుల వేధింపులతోనే తన కుమారుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని సర్పంచ్ తల్లి పీప్లా ఆరోపించారు.



ప్రయివేటు టీచర్ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- మంత్రి సబితకు టీపీటీఎల్‌ఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల సంక్షేమం కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల ఫెడరేషన్ (టీపీటీఎల్‌ఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎ విజయ్‌కుమార్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్‌ను కేటాయించాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రయివేటు విద్యాసంస్థల్లో ఎనిమిది లక్షల మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు పనిచేస్తున్నారని వివరించారు. వారు విద్యారంగానికి సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా వారి కష్టాల కడగండ్ల గురించి పట్టించుకునే వారే లేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజు లక్షల మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపడానికి వారు కొవ్వొత్తుల్లా కరిగిపోతున్నారని తెలిపారు. అయినా వారి ఇంటిలో చీకటే కనిపిస్తుందని పేర్కొన్నారు. వారి శ్రమను గుర్తించడం లేదని తెలిపారు. విద్యారంగానికి తోడ్పాటునందిస్తున్న ప్రయివేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు విద్యాసంస్థలతోపాటు అందులో పనిచేస్తున్న వారిని రిజిస్టర్ చేయాలనీ, గుర్తింపు కార్డులివ్వాలని కోరారు. ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలనీ, ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపచేయాలని సూచించారు.

అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని తెలిపారు. విద్యాసంస్థలు మధ్యలో మూసేయకుండా చట్టం చేయాలని పేర్కొన్నారు. కనీస వేతనం తప్పనిసరి చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎల్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు సైదులు, కె విజయ్‌కుమార్, పి విజయ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ ప్రసంగాన్ని ఆహ్వానిస్తున్నాం

- తొందరగా క్రమబద్ధీకరణ చేపట్టాలి : కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ అసెంబ్లీలో 'కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించే ప్రక్రియ కొనసాగుతున్నది' అని ప్రసంగించడాన్ని ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాలేజీల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం (టీఎస్‌జీసీసీఎల్‌ఏ-475) ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల బాధలను చూసి ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు మానవతా దృక్పథంతో క్రమబద్ధీకరణ కోసం 2016లో జీవో నెంబర్ 16ను జారీ చేశారని వివరించారు. ఇప్పటి వరకు వైద్యారోగ్య శాఖ, విద్యా శాఖలో మెజార్టీగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకులు ఏ ఒక్కరు కూడా క్రమబద్ధీకరణ కాలేదని తెలిపారు.

ఈ మధ్యకాలంలో గత అసెంబ్లీ సమావేశంలోనే 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. కానీ ఇంతవరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులు రాకపోవడం వల్ల కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకులు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని వెంటనే క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేసి దేశవ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగుల వెట్టిచాకిరీ విధానాన్ని రూపుమాపటానికి మార్గం చూపెట్టాలని కోరారు.

జీతాలు రాలే!

- ఆందోళనలో ఆర్టీసీ కార్మికులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రతినెలా ఒకటవ తేదీనే ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు వేస్తున్నామని చెప్పున్న టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఈనెల 3వ తేదీ వచ్చి దాటినా ఇంకా జీతాలివ్వలేదు. సంక్రాంతికి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చిందని యాజమాన్యం ప్రకటించింది. అయినా జీతాలు ఎందుకు ఇవ్వలేదనే ప్రశ్న కార్మికుల్ని వేధిస్తున్నది. గతంలో కూడా ఆర్టీసీ కార్మికులకు జీతాలు ఎప్పుడు ఇస్తారో చెప్పలేని స్థితి ఉండేది. సకాలంలో జీతాలు రాకపోవడంతో బ్యాంకు ఈఎమ్‌ఐలు కట్టలేక దాదాపు 80 శాతం మంది ఖాతాలు నిరర్థక ఆస్తులు (ఎన్పీఏ)గా మారిన విషయం తెలిసిందే. అదే సమయంలో ఓవర్ డ్రాఫ్ట్‌తో పాటు భారీగా అప్పులు ఇస్తానన్నారని ఆర్టీసీ ఖాతాలన్నింటినీ ఎస్‌బీఐ నుంచి యూనియన్ బ్యాంకుకు మార్చారు. మరి ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఓవర్ డ్రాఫ్ట్ ఇవ్వడాన్ని విరమించుకుందా? లేక ఉద్దేశ్యపూర్వకంగానే యాజమాన్యం ఆలస్యంగా కార్మికుల జీతాలు నిలుపుదల చేసిందా అనే అంశం చర్చనీయాంశంగా మారింది. మళ్లీ కార్మికులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు చెల్లించలేక, ఈఎమ్‌ఐలు బౌన్స్ అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

జీతాలు సక్రమంగా రావట్లేదనే ఏకైక కారణంతో కొందరు ఉద్యోగులు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వీఆర్‌ఎస్) తీసుకున్నారనే ప్రచారం కూడా సంస్థలో జరుగుతుంది. మరోసారి వీఆర్‌ఎస్‌ను ప్రోత్సహించేదిశగా యాజమాన్యం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదేమో అని కార్మికులు చర్చించుకుంటున్నారు. శనివారం జీతాలు రాకుంటే సోమవారం (6వ తేదీ)నాటికైనా ఇస్తారా..లేదా అని సందేహాలను ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. "అన్నీ బాగున్నాయి...సంస్థ దినదినాభివృద్ధి చెందుతుంది" అని వేదికలపై ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్న యాజమాన్యం ఇప్పటికైనా దీనిపై తక్షణ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

అభద్రత తొలగించండి
వీఎస్ రావు, ప్రధాన కార్యదర్శి, టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

జీతాలు సకాలంలో రావట్లేదనే అభద్రతాభావాన్ని కార్మికుల్లో తొలగించే చర్యలు యాజమాన్యం తీసుకోవాలి. యూనియన్ బ్యాంక్ ఓవర్‌డ్రాఫ్ట్ ఎందుకు ఇవ్వలేదో స్పష్టం చేయాలి. కార్మికుల ఖాతాలు ఎన్పీఏలుగా మారకుండా చర్యలు తీసుకోవాలి.

ఇచ్చేదే తక్కువ..అదీ టైంకి ఇవ్వకుంటే ఎలా?
ఎర్ర స్వామికుమార్, ప్రధాన కార్యదర్శి, టీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘ్

ఆర్టీసీ కార్మికులకు ఇచ్చే జీతాలే తక్కువ. అదీ సకాలంలో ఇవ్వకుంటే ఎలా? బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు చెల్లించాలి కదా? ఈఎమ్‌ఐలు బౌన్స్ అయితే బాధ్యత యాజమాన్యం తీసుకుంటుందా? 9 ఏండ్లుగా ఆర్టీసీ కార్మికులకు జీతాలు పెంచలేదు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఇండ్లు, స్థలాలు దక్కే వరకు పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. హిమాయత్‌నగర్, హయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరాహార దీక్ష, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల సాధన కోసం ఈ నెల 9వ తేదీన ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ప్రజల డిమాండ్ మేరకు ప్రజాపోరాటం చేయడంలో సీపీఐ(ఎం) ముందుంటుందన్నారు. ఇండ్లు లేని పేదలకు ఎర్రజెండా అండ, దండగా ఉంటుందన్నారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలో పేదలకు లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని చెప్పారు. బీఆర్‌ఎస్‌తో సీపీఐ(ఎం) కలిసి పనిచేసినా.. ప్రజాసమస్యలపై పోరాటం చేయడంలో వెనుకాడబోమని చెప్పారు.

కాప్రా మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నాలో పట్నం రాష్ట్ర నాయకులు డిజి.నర్సింహారావు మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉచితంగా కేటాయిస్తామని వాగ్దానం చేశారని, ఇప్పటికీ 9 సంవత్సరాలు అవుతున్నా ఏ ఒక్కరికీ ఇల్లు కేటాయించలేదని అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్‌రాములు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పేదలు ఇండ్లు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున నిరసన తెలిపారు.

సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు వందలాది మంది పేదలు దరఖాస్తులతో తరలివచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ.. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తోందన్నారు. ప్రతిపక్షం కూడా పేదల ఇంటి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్స్ నిర్మించి ఇస్తామని చెప్పిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొద్ది మందికే పరిమితం చేసిందన్నారు. పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు అవసరమైన నిధులను ఈ బడ్జెట్‌లోనే కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కమిషనర్ చిత్రామిశ్రాకు వినతిపత్రం అందజేశారు.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట మహాధర్నా అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రవికి వినతిపత్రాన్ని అందజేశారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామ ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బిరెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు.

గుడిసవాసులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా బిరెడ్డి సాంబశివ మాట్లాడుతూ.. పస్రా పరిధి శివారు సర్వేనెంబర్-109లోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. గుడిసెవాసులకు రూ.5లక్షలతో పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు.

చర్చకు కేంద్రం నో...

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ వల్ల ఎల్‌ఐసీకి జరిగిన నష్టంపై చర్చించాల్సిందేనని పార్ల మెంటులో ప్రతిపక్షాలు రెండోరోజూ పట్టు బట్టాయి. దాంతో ఉభయ సభల కార్యకలాపా లు స్తంభించాయి. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతున్నదని పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఇది కాస్తా పార్లమెంటులో గందరగోళానికి దారి తీసింది. దాంతో సోమవారం వరకు ఉభయ సభలు వాయిదా పడ్డాయి. శుక్రవారం లోక్ సభ ప్రారంభం కాగానే అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తు చేపట్టాల్సిందేనని ప్రతిపక్షాలు కోరాయి. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటి (జేపీసీ), సీజేఐ ఆధ్వర్యంలోని కమిటీతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశాయి. వారి అభ్యర్థనలను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిరాకరించారు.

దీంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. నినాదాలు హెూరెత్తిం చడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. దీంతో సభ ప్రారంభమైన ఆరు నిమిషాలకే వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలోనూ అదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రారంభ మైన ఏడు నిమిషాలకే సభ సోమవారానికి వాయిదా పడింది. మరోవైపు రాజ్యసభ ఛైర్మెన్ కూడా ప్రతిపక్షాల వాయిదా తీర్మానాలను తోసిపుచ్చా రు. దాంతో ప్రతిపక్ష నేతల నిరసనల మధ్య రాజ్యసభ మధ్యాహ్నం 2.30 గంటల వరకు వాయిదా పడింది. తరువాత మళ్లీ కార్యాకలాపాలు ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాల నుంచి అదే డిమాండ్ వినిపించింది. చివరికి ఎలాంటి చర్చ లేకుండానే రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది. కాగా పార్లమెంట్‌లో అనుసరిం చాల్సిన వ్యూహంపై చర్చిం చేందుకు 16 ప్రతిపక్ష పార్టీ ల నేతలు శుక్రవారం భేటీ అయ్యారు.

ఎందుకు రావట్లేదు.. : కేటీఆర్

పిలిస్తేనేగా వచ్చేది : ఈటల

- అసెంబ్లీలో వారిద్దరి మధ్య మాటామంతీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసనసభలో శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ముందు ఆసక్తికర ఘటన చోటుచేసుకున్నది. మంత్రి కేటీఆర్ స్వయంగా బీజేపీ శాసన సభ్యులు ఈటల రాజేందర్, రఘు నందన్‌రావు కూర్చున్న బల్ల వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో వారిరువురూ ఒకరినొకరు పలకరించుకున్నారు. రఘు నందన్‌రావునూ ఎలా ఉన్నావ్? అని అడిగారు. ఈ సమ యంలో రఘునందన్‌రావు నిల్చోవడానికి ప్రయత్నించగా 'వద్దు..వద్దు..కూర్చోనే మాట్లాడు' అని కేటీఆర్ వారించారు. ఆ ముగ్గురు మాట్లాడుతున్న క్రమంలో బీజేపీ మరో శాసనసభ్యుడు రాజాసింగ్ అక్కడికెళ్లారు. ఆ సమయంలోనే హాల్‌లోకి అడుగు పెట్టిన సీఎల్పీ నేత భట్టి విక్ర మార్క కూడా వారి వద్దకు చేరుకోగానే..కేటీఆర్ పలుకరించి ఆపారు. అనంతరం భట్టి, ఈటల, కేటీఆర్ నవ్వుతూ కనిపించారు.

ఈటల రాజేందర్ నెత్తిని నిమిరుతూ భట్టి విక్ర మార్క నవ్వారు. అంతలోనే గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ సభలో వస్తున్నారనే సందేశంతో ఎవరి సీట్ల వద్దకు వారెళ్లి ఆసీనులయ్యారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన అనం తరం దీనిపై ఈటలను మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. కేటీఆర్ తనను పలుకరించి "ఏంటి అధికారిక కార్యక్రమాలకు కూడా రావట్లేదు. హుజురాబాద్ పర్యటనలో పాల్గొన లేదు" అడిగారని చెప్పారు. ఈ క్రమంలోనే 'మీరు పిలిస్తేనే కదా నేను వచ్చేది? కనీసం కలెక్టర్ కూడా ఆహ్వానం పలుకరా? ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో సర్కారు తీరు సరిగ్గా లేదు' అని కేటీఆర్‌కు చెప్పినట్టు ఈటల వివరించారు. ఆ సమయంలో భట్టి కూడా జోక్యం చేసుకుని తమని కూడా పిలవట్లేదు అన్నారనీ, దాంతో ముగ్గురం నవ్వుకున్నామని ఈటల చెప్పారు. శివాజీ తరహాలో గడ్డం పెంచుకుని కాషాయచొక్కా ధరించి వచ్చిన రాజాసింగ్‌ని కేటీఆర్ నవ్వుతూ పలుకరించారు. ఆ తర్వాత 'ఈ రంగు చొక్కా నచ్చదు. కండ్లలో గుచ్చుకుంటున్నట్టు ఉన్నది' అని కేటీఆర్ అన్నట్టు తెలిసింది. దీనికి ప్రతిగా రాజాసింగ్ 'మీరు కూడా భవిష్యత్తులో ఈ రంగు చొక్కా ధరించొచ్చు' అని అన్నారని తెలిసింది.

ఒక్కో పోస్టుకు 116 మంది పోటీ


- గ్రూప్-4కు 9.51 లక్షల దరఖాస్తులు
- ముగిసిన దరఖాస్తుల స్వీకరణ : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-4 పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. గ్రూప్-4కు 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అంటే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో పోస్టుకు 116 మంది పోటీ పడుతున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-4 పోస్టులకు 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. జులై ఒకటో తేదీన ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2ను ఓఎంఆర్ విధానంలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదిం చాలని అధికారులు సూచించారు.

న్యాయమూర్తికే నోటీసుపై హైకోర్టు ఆగ్రహం

నవతెలంగాణ - హైదరాబాద్



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవీ దేవి వద్ద టూరిజం శాఖకు చెందిన కేసు విచారణ సమయంలో న్యాయవాది బాల ముకుంద్‌రావు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఆ న్యాయమూర్తికే నోటీసు జారీ చేయడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. న్యాయమూర్తికి నోటీసు ఇవ్వడాన్ని కోర్టు ధిక్కారంగా పరిగణించే అంశంపై చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని, జడ్జికి ఇచ్చిన నోటీసును వాపస్ తీసుకోవాలని సూచించింది. లేదంటే జైలు శిక్ష విధిస్తామని హెచ్చరిం చింది. జడ్జికి నోటీసు ఇవ్వడం న్యాయవాద నిబంధనలకు వ్యతిరేకం కాబట్టి న్యాయవాదిగా కూడా అతడిపై చర్యలకు ఆదేశిస్తామని చెప్పింది. విచారణను 17కు వాయిదా వేసింది.

ఎమ్మెల్యేల కేసుపై సోమవారం తీర్పు...

ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ ప్రతినిధులు ఎర వేశారనే కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును కొట్టేయాలంటూ ప్రభుత్వం వేసిన అప్పీల్‌పై హైకోర్టు సోమవారం తన తీర్పును వెలువరించనుంది. ఆ కేసును సీబీఐకి బదిలీ చేస్తూ ఇచ్చిన తీర్పును కొట్టేయాలంటూ ప్రభుత్వం, సిట్, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వేసిన అప్పీళ్లపై గత నెలలో వాద ప్రతివాదనలు పూర్తయ్యాయి. వాటిపై చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ సోమవారం తీర్పును వెలువరించనుంది.

రూరల్ ప్రాక్టీస్ చేయాల్సిందే..

వైద్య విద్యకు సంబంధించి పీజీ స్టడీస్ పూర్తయ్యాక ఒక ఏడాది రూరల్ ఏరియాల్లోని ప్రభుత్వ దవాఖానాల్లో ప్రాక్టీస్ చేయాలన్న ప్రభుత్వ నిబంధనను హైకోర్టు సమర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం గత ఆగస్టులో ఇచ్చిన నోటిఫికేషన్‌పై డాక్టర్ అభినవ్ సింగాలా తదితరులు వేసిన రిట్లపై విచారించిన జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం ఏడాదిపాటు గ్రామాల్లో వైద్య సేవలందించాలని చెప్పారు.

నామాపై ఈడీ కేసులో స్టేటస్‌కో

బ్యాంకు నుంచి రుణం తీసుకుని వేరే కంపెనీలకు మళ్లించారంటూ ఈడీ నమోదు చేసిన కేసులో ఎంపీ నాగా నాగేశ్వరరావు, ఆయన కొడుకు పృథ్వీ తేజలకు ఊరట లభించింది. సీబీఐ నమోదు చేసిన కేసులో నిందితులు కానప్పు డు ఈడీ కేసు నమోదు చేసి తమ ఆస్తులను సీజ్ చేయడం అన్యాయమంటూ నామా తదితరులు వేసిన రిట్‌ను చీఫ్ జస్టిస్ భూయాన్ విచారించారు. ఈడీ వాదనల కోసం విచారణను వచ్చే నెల 3కి వాయిదా వేశారు. అప్పటి వరకు ఆ కేసు విచారణ యథాతథంగా ఉంచాలంటూ ఆదేశించారు.

దేశవ్యాప్తంగా హగ్ హెర్ మోర్ ప్రచార కార్యక్రమం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశవ్యాప్తంగా హగ్‌హెర్ మోర్ ప్రచార కార్యక్రమాన్ని చేపడుతు న్నామని ఐటీసీ ఫుడ్స్ డివిజన్, బిస్కట్స్, కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హ్యారీస్ షెరీ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఐటీసీ సర్వేలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది తమ తల్లులను ఆప్యాయంగా కౌగిలించుకోవడమనేది బాల్యం నాటితో పోలిస్తే 50 శాతం తగ్గిందని తెలిపారు. తమ 'సంతోషాలకు' ప్రధాన మూల కారణం తమ తల్లులేనని సర్వేలో పాల్గొన్నవారిలో 60 శాతం మంది చెప్పా రని పేర్కొన్నారు. ఉరుకుల పరుగుల ప్రపంచంలో ఒత్తిళ్లు పెరిగిపోతు న్నాయనీ, కాస్త విశ్రాంతి పొందడానికి ఆన్‌లైన్‌లో కంటెంట్ చూడటమో, గేమ్స్ ఆడటమో, సోషల్ మీడియాను చూసుకోవడమో చేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులతో కలిసి గడిపే సమయం, భౌతికంగా వారికి దగ్గరగా ఉండటం అనేది తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐటీసీ సన్ ఫీస్ట్ మామ్స్ మేజిక్ ఇటీవల నిర్వహించిన సామాజిక ప్రయోగంలో 'తల్లిని ఆప్యాయంగా కౌగిలించుకోవడం' అనే అంశంపై మంచి స్పందన వచ్చిందని తెలిపారు.

కంటివెలుగు డాక్టర్లు, సిబ్బందికి డీజీపీ అభినందనలు

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

డీజీపీ కార్యాలయంలో గత పది రోజులుగా సాగిన కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ పది రోజుల్లో డీజీపీ కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారులూ, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ కలిపి మొత్తం 1154 మందికి కంటి పరీక్షలు డాక్టర్లు నిర్వహించారు. ఇందులో 515 మందికి అద్దాలను ఇవ్వగా.. మరో 312 మందికి కంటికి సంబంధించి తదుపరి పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచించారు. ఈ సందర్భంగా 'కంటి వెలుగు' లో పాల్గొన్న డాక్టర్లు, ఇతర మెడికల్ సిబ్బంది డీజీపీ అంజనీ కుమార్ వ్యక్తిగతంగా కలిసి అభినందనలు తెలిపారు.

రెండున్నర లక్షల ఉద్యోగాలిస్తాం !

వృద్ధులకు పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు

- పాత పెన్షన్ పథకం పునరుద్ధరిస్తాం : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోని విడుదల చేసిన లెఫ్ట్ ఫ్రంట్

అగర్తలా : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తాము అధికారంలోకి వస్తే, 2.5లక్షల కొత్త ఉద్యోగాలను కల్పిస్తామని, నిరుపేదలైన వృద్ధులకు పెన్షన్ ఇస్తామని హామీ ఇస్తూ సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష సంఘటన హామీ ఇచ్చింది. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం 15పేజీల ఎన్నికల ప్రణాళికను వామపక్ష సంఘటన విడుదల చేసింది. పాత పెన్షన్ పథకాన్ని తిరిగి ప్రవేశపెడతామని, ప్రతి ఏటా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలను పెంచుతామని కూడా హామీ ఇచ్చింది. తొలగించబడిన 10,323 మంది టీచర్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని, కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరిస్తామనీ, గిరిజన మండలికి మరింత స్వయంప్రతిపత్తి కల్పిస్తామని కూడా ఎన్నికల ప్రణాళిక వాగ్దానం చేసింది. వామపక్ష సంఘటన కన్వీనర్ నారాయణ్‌కర్ ఇక్కడ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, 2018లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత త్రిపురలో ప్రజాస్వామ్యం గొంతు నొక్కివేయబడుతోందని విమర్శించారు.

"బీజేపీ-ఐపీఎఫ్‌టీ ప్రభుత్వ హయాంలో ప్రజల ఓటింగ్ హక్కులు కాలరాయ బడుతున్నాయి. తమ వాణిని వినిపించేందుకు ప్రజలకు గల స్వేచ్ఛ హరించివేయబడుతోందని అన్నారు. ఎన్నికల్లో వామపక్ష సంఘటన గెలుపొందితే తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరిస్తామని నారాయణ్ కర్ చెప్పారు. ఈ ఎన్నికల్లో వామపక్ష సంఘటనకు ప్రజలు పట్టం గడితే రాబోయే ఐదేండ్లలో రెండున్నర లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని వాగ్దానం చేశారు. మార్గదర్శకాల ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను కూడా క్రమబద్ధీకరిస్తామని చెప్పారు. 60ఏండ్లు దాటిన ఏ వ్యక్తికైనా, వారి వార్షికాదాయం లక్ష లోపు వున్నట్లైతే, వారికి సామాజిక పెన్షన్ లభిస్తుందని కర్ చెప్పారు. వినియోగదారుల ధరల సూచీ ఆధారంగా ప్రభుత్వ ఉద్యో గులకు కరువు భత్యాన్ని ఏడాదికి రెండుసార్లు పెం చుతామని తెలిపారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరి స్తామన్నారు. త్రిపురలో 1,88,494 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించేందుకు ఏడాదికి 200 రోజుల పని దినాలను కల్పిస్తామని కూడా వామ పక్ష సంఘటన వాగ్దానం చేసింది. త్రిపుర గిరిజన స్వయంప్రతిపత్తి ప్రాంతాల జిల్లా మండలి (టీటీఏఏడీసీ) కి ఉన్నత స్థాయి స్వయం ప్రతిపత్తిని కల్పిస్తామన్నారు. అవినీతి రహిత, ప్రజాను కూల ప్రభుత్వాన్ని అందించ డానికి లెఫ్ట్ ఫ్రంట్ కట్టుబడి వుందని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే ఉమ్మడి కనీస కార్యక్రమాన్ని విడుద ల చేస్తామని చెప్పారు.

సీపీఐ(ఎం) 43సీట్లకు పోటీచేస్తుండగా, వామపక్ష సంఘటనలోని ఇతర భాగ స్వామ్య పక్షాలైన ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్‌పీ, సీపీఐలు ఒక్కో సీటుకు పోటీ చేస్తు న్నాయి. పశ్చిమ త్రిపురలోని రామ్‌నగర్ నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థికి లెఫ్ట్ ఫ్రంట్ మద్దతిస్తోంది. కాంగ్రెస్ 13సీట్లకు పోటీ చేస్తోంది. 60స్థానాలు గల త్రిపుర అసెంబ్లీకి ఈ నెల 16న ఎన్నికలు జరగను న్నాయి. మార్చి 2వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.





పేదలను విస్మరించిన కేంద్రం

అన్ని వర్గాలకూ ప్రతికూలం

- గణనీయంగా తగ్గిన కేటాయింపులు: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 2023-24 కార్పొరేట్లకు తప్ప ప్రజలకు ఏమాత్రమూ ఉపయోగపడదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. జిమ్మిక్కులు, ఆర్భాటం తప్ప ఇది పూర్తిగా డొల్లతనంతో కూడిన బడ్జెట్ అన్నారు. ఖమ్మం నగరంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సమావేశానికి హాజరైన తమ్మినేని, అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల గురించి బడ్జెట్లో ఒక్క మాట కూడా లేదన్నారు. నిజాన్ని దాచి అందమైన చిత్రాన్ని చూపేందుకు ఆర్థిక సర్వే ప్రయత్నించిందని విమర్శించారు. నిరుద్యోగం, ఆరోగ్యం, విద్య తదితర ముఖ్యమైన సమస్యలను బడ్జెట్ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతో శక్తినిస్తుందని కేంద్రం చెబుతున్నదని, మరి ఆర్థిక వృద్ధిరేటు 6.5శాతానికే పరిమితమవుతుందని ఆర్థిక సర్వే ఎందుకు అంచనా వేసిందని ప్రశ్నించారు. గత ఆర్థిక సంవత్సరంలో మ్యానుఫ్యాక్చరింగ్ రంగం వృద్ధిరేటు 9.9శాతం నుంచి 1.6శాతానికి పడిపోయిందన్నారు. ఏకబిగిన నాలుగేండ్ల ఆర్థికవృద్ధి తగ్గటం స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని తెలిపారు. ఆహార సబ్సిడీని 29 శాతానికి తగ్గించారని, మధ్యాహ్న భోజనానికి నిధులు 9.4శాతం తగ్గాయని, పౌష్టికాహార పథకాలకు ఏకంగా 38 శాతం తగ్గా యని విమర్శించారు. బడ్జెట్లో అణగారిన వర్గాలైన దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళల సంక్షేమ పథకాలకు కేటాయింపులు చూసి ఆర్థిక విశ్లేషకులు సైతం పెదవి విరుస్తున్నారన్నారు. నీతి ఆయోగ్ మార్గదర్శకాల ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు తప్పనిసరి అన్నారు. ఈ బడ్జెట్లో అలాంటివేవీ చోటు చేసుకోలేదని తెలిపారు. వికలాంగులపైన కేంద్రం వివక్ష చూపిందని, మైనారిటీలకైతే బడ్జెట్లో గతేడాది కంటే ఏకంగా 33 శాతం నిధులను తగ్గిం చిందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటే ఓశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై.విక్రమ్, చింతలచెర్వు కోటేశ్వరరావు, భూక్యా వీరభద్రం, బండి రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ధర్నా : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం కోసం నిధులు కేటాయించాలని ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపు మేరకు. ఈ నెల తొమ్మిదిన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు మహిళలు కదిలి రావాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘం అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి అధ్యక్షతన ఐద్వా సంఘం ఆఫీసుబేరర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామంటూ, స్థలం ఉన్న వారికి రూ.5 లక్షలిస్తామంటూ ఎనిమిదేండ్లుగా చెబుతున్నారనీ, ఆచరణలో హామీలు అమలు కావటం లేదని తెలిపారు.. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది పేదలు ఇండ్లకోసం ధరాఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు.

ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జనవరి నుంచి రాష్ట్ర వ్యాపితంగా గ్రామాలు, పట్టణాల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. లబ్ధిదారులతో మూడో తేదీన మండల కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టామని పేర్కొన్నారు. సమావేశంలో ఐద్వా సీనియర్ నాయకులు టి. జ్యోతి, బి. హైమవతి, కె. ఆశలత, బి.సరళ, డి. ఇందిర, ఎమ్. భారతి, ఎమ్. లక్ష్మమ్మ, కె. నాగలక్ష్మి, పి. శశికళ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి వద్దన్నా...

వామపక్ష భావాలెక్కువున్న జిల్లాలో నెగ్గుకురాలేం

- పొలిటికల్ కేరీర్ ఆగమయ్యేలా గ్రౌండ్ రియాలిటీ
- పొంగులేటికి సన్నిహితుల సూచన
- క్షేత్రస్థాయి రిపోర్టులతో మాజీ ఎంపీ వెనక్కి
- కాంగ్రెస్‌లోకా? వైఎస్ఆర్‌టీపీలోకా? తేల్చుకోలేకపోతున్న వైనం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'కమ్యూనిస్టుల గుమ్మం ఖమ్మం. బలమైన వామపక్ష భావాలకు నిలయం. ఎవరినైనా ఓడించే సత్తా అక్కడ ఎర్రజెండాకున్నది. ఇలాంటిచోట పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బీజేపీలోకి పోవద్దు. పోతే పొలిటికల్ కేరీరే ఆగమవుతుంది' ఖమ్మం జిల్లాలో ఎక్కడ చూసినా ఇదే రాజకీయ చర్చ. ఆయన ఆ పార్టీలోకి వెళ్తే అనుచరులూ వెన్నంటే నడిచేందుకు సిద్ధంగా లేరనే ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలోనే తాను అనుకున్న దానికి భిన్నంగా గ్రౌండ్ రియాల్టీ ఉన్న క్రమంలో బీజేపీలోకి వెళ్లొద్దనే నిర్ణయానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వచ్చినట్టు సమాచారం.

బీఆర్ఎస్ పార్టీని వీడాక ఆయన హడావిడిగా ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిసి వచ్చారు. ఖమ్మంలో గెలవకపోయినా రాజ్యసభ సీటు ఇస్తామంటూ ఆపార్టీ ఆయనకు ఆఫర్ ఇచ్చింది. అయినప్పటికీ ఆయన ఆ పార్టీ అధిష్టానానికి హామీ ఇవ్వలేదు. ఆ తర్వాత క్షేత్రస్థాయిలోకి వెళ్లగా ప్రజల నుంచి అంత పాజిటివ్ రాలేదు. ఖమ్మంలో తనకున్న సంబంధాలు, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటారనే సానుభూతి పొందిన ఆయన బీజేపీలోకి పోతే ఆ పరిస్థితి ఉండబోదనే సంకేతాలు వచ్చినట్టు తెలిసింది. ఖమ్మం జిల్లాలో ఆయన్ను నమ్ముకున్న అనుచరుల్లో, శ్రేణుల్లో దళితులు, వెనుకబడిన సామాజిక తరగతుల వారే ఎక్కువగా ఉన్నారు. ఒకవేళ బీజేపీలోకి వెళ్తే ఆయన వెంట నడిచేందుకు వారంతా సిద్ధం లేరనే విషయంపైనా ఆయన ఒక అవగాహనకు వచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగినా ఆదరణ దక్కుతుందిగానీ..పువ్వుగుర్తుపై ఆయన పోటీచేస్తే కనీసం డిపాజిట్ కూడా దక్కదనే చర్చ ఆ జిల్లాలో జోరుగా సాగుతున్నది. అందుకే ఆయన వామ్మో బీజేపీనా? క్షేత్రస్థాయిలో ప్రజలు రివర్సయితే రాజకీయ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారబోతుందనే ఆందోళనలో ఉన్నట్టు తెలిసింది.

మరోవైపు కాంగ్రెస్ పార్టీలో ఓ వెలుగు వెలిగి ఆ తర్వాత బీజేపీలోకి వెళ్లిన తన సోదరుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డికి అక్కడ అంత గౌరవమూ, ప్రాధాన్యతా దక్కట్లేదన్నది సుస్పష్టం. ఇదే విషయంపై సుధాకర్‌రెడ్డి పలు సందర్భాలలో వేదికలపైనే ఒకింత అసహనానికి గురయిన విషయం బహిరంగ రహస్యమే. ఆలూ లేదు..సూలు లేదు..కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా...తెలంగాణలో పట్టులేని బీజేపీలో ఇప్పుడు మూడుముక్కలాట మాదిరిగా మూడు గుంపులపోరు నడుస్తున్నది. బండి, ఈటల గ్రూపులకు అస్సలే పడట్లేదు. ఈ విషయం కేంద్ర నాయకత్వం దృష్టికి కూడా వెళ్లింది. బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను పార్టీ అధ్యక్షుడిగా ప్రకటిస్తారనే ప్రచారం ఊపందుకున్నది. ఈ క్రమంలోనే బండి సంజయ్, ఈటల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది. వేములవాడ టికెట్ విషయంలో కోల్డ్ వార్ నడుస్తున్నది. అంతర్గత కుమ్ములాటలతో విసిగివేసారిన ఈటల...రేవంత్‌రెడ్డితో టచ్‌లో ఉంటున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ క్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీజేపీలో చేరి తన రాజకీయ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం అంత సులువుకాదనే విషయాన్ని కొంత మంది ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. ఇలాంటి పరిణామాలలో బీజేపీలో చేరి ఉన్న పలుకుబడిని, రాజకీయ కేరీర్‌ను నాశనం చేసుకోవద్దనే ఆలోచనలో ఈ మాజీ ఎంపీ పడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, మిగతా ఏ పార్టీలోకెళ్లినా ప్రజలు ఆశీర్వదిస్తారుగానీ బీజేపీలో చేరితే తనను దగ్గరకు తీయబోరనే భావనకు ఆయన వచ్చారు. అయితే, పొంగులేటి తమ పార్టీలో చేరకున్నా సరే కాంగ్రెస్‌లోకి వెళ్లనీయవద్దనే ఎత్తుగడతో బీజేపీ పావులు కదుపుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఢిల్లీలో బీజేపీ పెద్దలతో భేటీ అనంతరమే పొంగులేటి వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు షర్మిలతో భేటీ కావడం దీనికి బలం చేకూరుస్తున్నది. తెలంగాణలో వైఎస్ఆర్‌టీపీ పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదనే సంకేతాలు ఆయనకు అందాయి. అయితే వైఎస్ఆర్‌టీపీలో చేరి పరోక్షంగా బీజేపీకి సహకరిస్తే ఎలా ఉంటుందనే కోణంలోనూ ఆయన ఆలోచిస్తున్నట్టు అయితే, దీన్ని ప్రజలు ఎలా రిసీవ్ చేసుకుంటారో వేచిచూడాలి.

బీఆర్ఎస్ కాదని బయటికొచ్చాక ఇటు బీజేపీలోకి వెళ్లలేక..పట్టులేని వైఎస్ఆర్‌టీపీలో చేరి నెగ్గుకొస్తామన్న భరోసా లేకపోవడంతో ఆయన పరిస్థితి ముందు నుయ్యి..వెనుక గొయ్యిలా పరిస్థితి తయారైంది. ఈ పరిణామాలను గ్రహించిన కాంగ్రెస్ పార్టీ కూడా రంగంలోకి దిగింది. ఆయనతో భట్టి, రేవంత్‌రెడ్డి, ఇతర అగ్ర నాయకులు సంప్రదింపులు జరుపుతున్నారు. వారు ఆయన్ను తమ పార్టీలోకి రావాలంటూ కోరుతున్నట్టు సమాచారం.

కొత్త సచివాలయంలో అగ్ని ప్రమాదం

- మంటలు వ్యాపించకుండా ఆర్పిన 11 అగ్నిమాపక యంత్రాలు



నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న రాష్ట్ర నూతన సచివాలయంలో శుక్రవారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. లోయర్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఒక భాగంలో మొదట ఈ మంటలు లేచినట్టు అగ్నిమాపక వర్గాలను బట్టి తెలిసింది. అక్కడ ఉన్న బెంచీలు, టేబుళ్లకు తొలుత మంటలు అంటుకున్నాయనీ, ఈ విషయమై వెంటనే అక్కడి సెక్యూరిటీ అధికారులు ఫైర్ సర్వీసులవారికి తెలియజేశారు. వెంటనే అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగి మంటలు విస్తరించకుండా ఆర్పినట్టు తెలిసింది. దాదాపు 11 అగ్నిమాపక యంత్రాలు ఈ మంటలు ఆర్పేందుకు కృషి చేసినట్టు సమాచారం. ఈ ప్రమాదంతో ఏ మేరకు నష్టం జరిగిందనే విషయమై అధికారులు అంచనా వేస్తున్నట్టు తెలిసింది. ఇది చిన్నపాటి అగ్ని ప్రమాదమేననీ, అగ్నిమాపక శాఖ అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఘటన గురించి తెలుసుకోవడానికి మీడియా సచివాలయానికి వెళ్లగా.. సెక్యూరిటీ అధికారులు లోనికి అనుమతించలేదు. కాగా ఈ ఘటనను మాక్ డ్రిల్‌గా అగ్నిమాపక శాఖాధికారులు తెలపగా.. ఇది చిన్నపాటి ఘటన అని సచివాలయం అధికారులు చెప్పారు.

సంపాదకీయం

నాలుగో స్తంభాన్ని కూలిపోనివ్వొద్దు...

"బెయిల్ వచ్చిన తర్వాత కూడా నన్ను జైల్లో ఉంచారు. ఈ రెండు సంవత్సరాలు నాకు చాలా కఠినంగా గడిచాయి. అయితే నేను ఎప్పుడూ భయపడలేదు. ఇకముందూ భయపడను. నేనిప్పుడు నా పోరాటాన్ని క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా కొనసాగిస్తాను" - **సిద్దిఖీ కప్పన్.**

తన పని తాను చేయడానికి ప్రయత్నించినందుకు 850 రోజుల కస్టడీ తర్వాత గురువారం ఉదయం జైలు నుండి విడుదలయ్యాడు జర్నలిస్ట్ సిద్దిఖీ కప్పన్. ఇప్పటికైనా కప్పన్ బెయిల్‌పై విడుదలవ్వడం ఒక ఊరట. కానీ అతను ఏ కారణంచేత నేరస్థుడయ్యాడనేది మాత్రం ప్రజాస్వామ్యానికి

ప్రశ్నించే పాత్రికేయులపై ఈ క్రూర నిర్బంధ చట్టాలను ప్రయోగిస్తున్నారు. ఈ కారణంగా వారు సుదీర్ఘకాలం జైలులో గడపవలసి రావడమే కాదు, తమ ఉద్యోగాలనూ కోల్పోవలసి వస్తోంది. అన్నిటికీ మించి ఇది మిగతా పాత్రికేయ సమూహాలను తీవ్రమైన కలవరానికీ, భయభ్రాంతులకూ గురిచేస్తుంది. ఈ భయం జర్నలిజం యొక్క మౌలిక లక్షణాలనే ధ్వంసం చేస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, నిజం మాట్లాడటమే నేరమనే భయానక పరిస్థితులు సృష్టిస్తే జర్నలిస్టులు కేవలం స్టెనోగ్రాఫర్‌లుగా మారిపోతారని ఈ ఏలినవారి భావన..!

ఇంకా ఓ సవాలుగానే మిగిలివుంది. హత్రాస్‌లో ఓ దళిత బాలికపై అమానవీయంగా దాడిచేసి చెరిచి చంపిన కిరాతక పర్వాన్ని రిపోర్టింగ్ చేయాలనుకోవడమే కప్పన్ నేరమైపోయింది. మార్గమధ్యంలోనే అరెస్టు చేసి 'క్రూరమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా)' కింద జైల్లో పెట్టారు. ఇప్పుడు ఆయన విడుదల ఆనందించ తగినది కాగా, ఈ సందర్భంగా ఆయన 'క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతా' నని చేసిన ప్రకటన ఆహ్వానించ తగ్గది.

ప్రస్తుతం జర్నలిస్టులపై నిర్బంధం గతమెన్నడూ ఎరుగనంత తీవ్రంగా కొనసాగుతోంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వమేర్పడ్డాక అది పరాకాష్టకు చేరింది. రిపోర్టర్స్ వితవుట్ ఫ్రాంటియర్స్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల్లో 2021లో మనస్థానం 142 కాగా, ఇప్పుడు 150వ స్థానం. కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) ప్రచురించిన "జైలు జనాభా లెక్కల" ప్రకారం, డిసెంబర్ 1, 2022 నాటికి, భారతదేశంలో ఏడుగురు జర్నలిస్టులు ఖైదీలుగా ఉంటే, అందులో ఆరుగురి మీద 'ఉపా' కిందనే అభియోగాలు మోపడం గమనార్హం. ఇది తీవ్రవాద నిరోధక చట్టం. కానీ అత్యంత ఆశ్చర్యకరంగా అసమ్మతినీ, అభిప్రాయాలనూ,



ప్రజాప్రయోజన జర్నలిజాన్నీ అణిచివేసేందుకే ఉపయోగించబడుతోందన్నది మన కళ్ళముందరి సత్యం. ఇప్పుడు కప్పన్, మరొక జర్నలిస్ట్ మహ్మద్ మనన్ దార్ విడుదలయ్యారు. గౌతమ్ నవ్‌లఖాను గృహనిర్బంధంలో ఉంచారు. మిగిలిన జర్నలిస్టులు ఇప్పటికీ జైలులోనే మగ్గుతున్నారు. వారిలో ఒకరైన ఆసిఫ్ సుల్తాన్ దాదాపు నాలుగున్నర సంవత్సరాలుగా జైలు జీవితాన్నే అనుభవిస్తున్నారు.

ఇలా ఎందుకు జరుగుతోంది అంటే అది కూడా స్పష్టమే. చట్ట విరుద్ధ కార్యకలపాల నిరోధక చట్టం (ఉపా), జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ), దేశద్రోహం, ప్రజా భద్రతా చట్టం (పిఎస్ఏ) వంటి క్రూరమైన చట్టాల వల్ల మాత్రమే జర్నలిస్టులను ఎక్కువ కాలం నిర్బంధించడం సాధ్యమవుతుంది. ఈ చట్టాల ప్రకారం ఒకసారి అభియోగాలు మోపితే, విచారణ ఏండ్ల తరబడి సాగుతున్నప్పుడు బెయిల్ పొందడం చాలా కష్టం. అందుకే తమను ప్రశ్నించే పాత్రికేయులపై ఈ క్రూర నిర్బంధ చట్టాలను ప్రయోగిస్తున్నారు. ఈ కారణంగా వారు సుదీర్ఘకాలం జైలులో గడపవలసి రావడమే కాదు, తమ ఉద్యోగాలనూ కోల్పోవలసి వస్తోంది. అన్నిటికీ మించి ఇది మిగతా పాత్రికేయ సమూహాలను తీవ్రమైన కలవరానికీ, భయభ్రాంతులకూ గురిచేస్తుంది. ఈ భయం జర్నలిజం యొక్క మౌలిక లక్షణాలనే ధ్వంసం చేస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, నిజం మాట్లాడటమే నేరమనే భయానక పరిస్థితులు సృష్టిస్తే జర్నలిస్టులు కేవలం స్టెనోగ్రాఫర్‌లుగా మారిపోతారని ఈ ఏలినవారి భావన..!

జర్నలిజం నేరంగా పరిగణింపబడుతుందనడానికి కప్పన్ ఉదంతమే ఒక ఉదాహరణ. అతనికి దాదాపు రెండు సంవత్సరాల నిరీక్షణ తర్వాత, 2022 సెప్టెంబర్ 9న "ప్రతి పౌరునికి భావవ్యక్తీకరణ హక్కు ఉంది" అని పేర్కొంటూ భారత సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, 2021లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌చే మోపబడిన మరొక కేసులో అతను జైలులోనే ఉన్నాడు. ఈ కేసులో కూడా అతను డిసెంబర్ 2022 చివరలోనే బెయిల్ పొందాడు. అయినప్పటికీ ఫిబ్రవరి 2దాకా విడుదల కాలేకపోయాడు. ఇంఫాల్‌కు చెందిన జర్నలిస్ట్ కిషోర్‌చంద్ర వాంగ్‌ఖేమ్ గురించి కూడా ఇక్కడ చెప్పుకోవాలి. అతను సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ యూట్యూబ్ వీడియోలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్, ఆర్ఎస్ఎస్‌లను విమర్శించాడు. ఇంకేముంది దేశద్రోహ నేరం(ఎన్ఎస్ఏ) కింద అరెస్టయ్యాడు. మణిపూర్ హైకోర్టు 2019 ఏప్రిల్‌లో వాంగ్‌ఖేమ్ మీద మోపిన అభియోగాలను రద్దు చేసి జైలు నుంచి విడుదల చేసింది. కానీ సెప్టెంబర్ 2020లో మణిపూర్ పోలీసులు అదే దేశద్రోహ ఆరోపణలపై అతన్ని రెండవసారి అరెస్టు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే జర్నలిస్టులపై డజన్ల కొద్దీ కేసులను ఉదహరించవచ్చు. ప్రజా పక్షం వహించే జర్నలిజాన్ని నియంత్రించడానికే ప్రభుత్వాలు ఈ చట్టాలను ఉపయోగిస్తున్నాయని ఇది స్పష్టంగా సూచిస్తోంది. ఈ నేపథ్యంలో పత్రికా స్వేచ్ఛ కోసం, నిజమైన జర్నలిజం కోసం పాత్రికేయ సమాజం మాత్రమే కాదు, పౌరసమాజమూ సమాయత్తం కావాలి. అలా చేయడంలో మనం విఫలమైతే, ప్రజాస్వామ్య సౌధం నాలుగోస్తంభం కూలిపోతుంది.



నీ స్మరణే ఓ ప్రేరణ

'హయత్ లేకె చలో కాయనాత్ లేకే చలో
చలో తో సారే జమానేకో సాథ్‌లేకె చలో...'

బతుకు వెంటబెట్టుకు నడుద్దాం, లోకాన్ని వెంట బెట్టుకు నడుద్దాం! మనం నడిస్తే కాలాన్ని వెంటబెట్టుకు నడుద్దాం!

ముందుకు... ముందుకు నడవాలి... లోకాన్ని, కాలాన్ని, కలాన్ని ఎగురే ఎర్రని పతాకాన్ని వెంట బెట్టుకుని గీతంలా ప్రవహించిన మహోన్నతుడు మఖ్దూం మొయినుద్దీన్. ఆయనను స్మరించుకుని గుండెనిండా చైతన్యాన్ని నింపుకుని మనమూ నడవాల్సిన అవసరముంది. అతనొక వ్యక్తికాదు. నిరంతరం జ్వలించే విప్లవశక్తి. అతను సాయుధ పోరాట యోధుడు. కార్మిక నాయకుడు. కమ్యూనిస్టు నాయకుడు. ప్రజాప్రతినిధి. కవి, కథారచయిత, వ్యాసకర్త, నాటక రచయిత, సాహిత్య విమర్శకుడు. గజల్ కవి, శ్రామికుడు, ప్రేమికుడు. హైదరాబాదు నగర చరిత్ర శిల్పం మెడలో అరుణారుణమై మెరుస్తున్న మోదుగుపూల హారం మఖ్దూం. ఆయనను తలచుకుంటే ఉత్తేజం ఉప్పొంగుతుంది. నేటి మతోన్మాద తిరోమన తిమిర పథగమనంపై నిప్పులు చెరుగుతుంది. అందుకే ఆయన స్మరణలోంచి కొత్త ఖడ్గాన్ని ఎత్తిపట్టుకోవాలి.



కె. ఆనందాచారి

ప్రపంచాన ఇటలీలో ముసోలినీ, జర్మనీలో హిట్లర్‌లతో ఫాసిస్టు ధోరణులు ప్రబలుతున్న కాలంలో మఖ్దూం విప్లవ రాజకీయ జీవితం ఆరంభమయింది. ఆనాటి సోవియట్ ఎర్ర సైన్యం ఫాసిజాన్ని తరిమికొట్టినప్పటికీ నేడు మరో వికృతరూపంలో ప్రజల మీద దాడి చేస్తున్నది. మన దేశంలో ఫాసిస్టు తరహా ఆలోచనలు ఆచరణ విస్తరిస్తున్న సందర్భాన మఖ్దూం కార్యాచరణ మనకు ఎంతో స్ఫూర్తినిస్తుంది. 1936లోనే కమ్యూనిస్టుగా మారిన ఆయన 1939లో విద్యార్థి సంఘాన్ని స్థాపించి ప్రజాపోరాటాలను నిర్మించాడు. 1940లో హైదరాబాద్‌లో కామ్రేడ్స్ అసోసియేషన్ వ్యవస్థాపనతో నాయకుడిగా అడుగులు వేసాడు. ఆ క్రమంలోనే ఫాసిస్టు శక్తులు, నాజీలు సోవియట్ మీద దాడి చేయటంతో ఫాసిస్టు వ్యతిరేక పోరాటానికై హైదరాబాద్‌లో సభను నిర్వహిం చాడు మఖ్దూం. ఆ తర్వాత తెలంగాణ సాయుధ పోరాటంలో యోధుడుగా పీడితుల పక్షాన నిలబడి ముందుకు నడిచాడు.

1908 ఫిబ్రవరి 4న జన్మించిన మఖ్దూంది పేద కుటుంబం. ఐదేండ్ల వయస్సులోనే తండ్రి మరణించగా, పినతండ్రి సంరక్షణలో పెరిగాడు. కళలు, సాహిత్యం పట్ల ఆసక్తితో అధ్యయనం కొనసాగించాడు. హైదరాబాద్ సిటీ కాలేజీలో రెండేండ్లు అధ్యాపకుడుగా పనిచేసి కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఉద్యమంలోకి వచ్చి చేరాడు. జాతీయ స్థాయిలో గొప్ప కవిగా, రచయితగా పేరుగాంచాడు. అయినా ఉద్యమంలో నిబద్ధుడుగా పనిచేశాడు. జైళ్లకెల్లాడు. కార్మికోద్యమంలో పని చేశాడు. రాచరిక నిరంకుశత్వాన్ని ఎదిరించి సాయుధుడై పోరాడాడు. కవితా ప్రేమికుడు, ప్రజా ప్రేమికుడు కావుననే విప్లవ ప్రేమికుడై ప్రజా హృదయాలను చూరగొన్నాడు. ప్రజల కోసమే తన జీవితాన్నంతా వెచ్చించాడు. అశేష ప్రజల బాధలను తన కవనంలో, పాటలో ప్రతిధ్వనించి వారి కోసమే విప్లవ పథాన పయనించిన స్ఫూర్తిమయ జీవితం మఖ్దూంది.

'గుడి మాటున మత మౌఢ్యపు గోపురాలు నిలిచెనే...
తలల్లోన ఆధ్యాత్మిక రాజ్యం నర్తించెనే...
మాయా భ్రమజ్వాలల్లో మనిషి బానిసయ్యెనే
పద పదవే గీతమా! పదవే నా ప్రాణమా!
మస్తిష్కంలోన జనం మత్తు మందు నిండెనే
కార్మిక రక్తపు ప్రవంతి కట్టలు తెగి పారెనే..
న్యాయ సుగంధనిలాలు నింపుము ఈలోకంలో
బ్రతుకును నడిపించునట్టి పాటలు చెరజిక్కెనే...
చుక్కలాంటి చెలిగళాన సితబల్లెం నాటెనే...
పంజరాన పక్షులుగా బ్రతికిరి నీ సహచరులే...
ఈ లోకం నీ కోసం ఎంత పరితపించెనో...
ఈ ధరిత్రి నీరాకకు ఎంత నిరీక్షించెనో...
తోరణాలు తీర్చి జనం దారుల్లో నిలిచిరే...
పద పదవే గీతమా'

అని పాడుకున్న మఖ్దూం ఆనాటి గీతం నేటి మన స్థితికి అద్దం పడుతోంది. గీతాలను, గళాలను చెరసాలలో బంధిస్తున్న సమయాన మఖ్దూం పాటను మళ్ళీ మనం ఎత్తుకోవాల్సిందే. తెలంగాణ నీల వీరులగన్న వేల ధీరుల రక్తంతో పదునెక్కిన నేల. జన విముక్తికోసం కుల మతాల కతీతంగా స్వరమెత్తిన నేల. అందుకే... 'చెక్కు చెదరనీ సంకల్పాలకు వందల సలాములు, అమర వీరులను కన్నతల్లికి సహస్ర సలాములు' అని ఈ నేలకు సలాములు పాడాడు ఆయన. ముంచుకొస్తున్న ముప్పును గమనించకపోతే తీవ్ర నష్టాన్ని అనుభవించాల్సి వస్తుంది. "ఇప్పుడు లోకంలో భయంకరమైన సుడిగాలులు రానున్నాయి. ఇక పూలేమిటీ పూదోటే ఎగిరిపోనుంది" అన్న మఖ్దూం హెచ్చరిక ఇప్పుడు మనకోసమే చెప్పినట్టు అనిపించడం లేదూ! ఆయన స్మరణలో సమాయత్త మవుదాం రండి!

(నేడు మఖ్దూం మొయినొద్దీన్ జయంతి)

సంక్షోభంలో పెట్టుబడిదారీ వ్యవస్థ!

ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ పరిస్థితి మొత్తంగా చూసినప్పుడు దారీ తెన్నూ లేని పరిస్థితి కనిపిస్తోంది. ఆహార దినుసుల ధరలు, ఇంధనం (విద్యుత్తు, చమురు) ధరలు బాగాపెరిగి మొత్తం జీవన వ్యయం భారంగా తయారైంది. వడ్డీ రేట్లు పెరగడంతో పెట్టుబడి వ్యయం కూడా పెరిగింది. దానితోబాటు ద్రవ్య నిల్వలు కూడా భద్రంగా ఉండే దేశాలకు తరలిపోతున్నాయి. ఈ స్థూల ఆర్థిక సూచికలతోబాటు ఉత్పాదకతలో వృద్ధి కూడా మందగించడం ప్రస్తుత సంక్షోభపు లోతును సూచిస్తోంది.

ఆర్థిక పెట్టుబడులకు, ఉత్పత్తి అయిన ఆర్థిక సంపదకు మధ్య నిష్పత్తిని స్థూలంగా ఉత్పాదకత అనవచ్చు. ఒక కార్మికుడిపై చేసే ఖర్చుకి, అతడినుండి రాబట్టే ఉత్పత్తికి మధ్య నిష్పత్తి శ్రామిక ఉత్పాదకత అవుతుంది. శ్రామిక ఉత్పాదకత పెరుగుదల సాంకేతిక అభివృద్ధి మీద, కొత్త సాంకేతికతను ఇముడ్చుకోగలిగిన సామర్థ్యం మీద, కార్మికుడి నైపుణ్యంలో పెరుగుదలమీద-ఇలా అనేక అంశాలమీద ఆధారపడి ఉంటుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో తనతో పోటీపడే వారి మీద పైచేయి సాధించడానికి, పరిశ్రమ మొత్తంగా సాధించే సగటు లాభం కన్నా ఎక్కువ లాభం పొందడానికి ఒక్కో పెట్టుబడిదారుడూ నిరంతరం కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తన పరిశ్రమలో ప్రవేశపెడుతూ వుంటాడు. అదే పని తక్కినవారందరూ కూడా చేయగానే, పరిశ్రమ సగటు ఉత్పాదకత కూడా పెరుగుతుంది. తిరిగి తక్కినవారిమీద పైచేయి కోసం మళ్ళీ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతీ పెట్టుబడిదారుడూ తీసుకువస్తూనే ఉంటాడు.

ఆ విధంగా పెట్టుబడిదారీ విధానం అభివృద్ధితోబాటు ఉత్పాదకతలో వృద్ధి కూడా సద్యోజనితంగా జరిగిపోతూ ఉంటుంది. ఉత్పాదకత పెరుగుదల పెట్టుబడిదారుల లాభాలను మరింత పెంచుతుంది. దానితోబాటు కార్మికుల నిజవేతనాలు కూడా పెరుగుతాయి. అంతేగాక ప్రభుత్వానికి పన్నుల రూపేణా లభించే ఆదాయం కూడా పెరుగుతుంది. దానివలన ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి, మౌలిక సదుపాయాల కల్పనకు మరింత హెచ్చుగా ఖర్చు చేయ గలుగుతాయి.

చిన్న తరహా పెట్టుబడిదారులకు, సంస్థలకు అంత స్థోమత ఉండదు. ఈ కారణాల వలన తక్కువ పెట్టుబడితో, తక్కువ వేతనాలతో, తక్కువ ఉత్పాదకతతో కూడిన పారిశ్రామిక రంగం పెరుగుతోంది. ఇంకోపక్క కొద్దిపాటి బహుళజాతి సంస్థలు మాత్రం అత్యంత ఆధునిక టెక్నాలజీతో, అధిక ఉత్పాదకతతో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అధిక ఉత్పాదకత - అధిక వేతనాలు - అధిక డిమాండ్ వలయం కొనసాగడం సాధ్యం కావడంలేదు. దానివలన కొత్త పరిశోధనలు మందగిస్తున్నాయి. ఇదంతా చూసినప్పుడు పెట్టుబడిదారీ విధానం తాను వేసిన ఉచ్చులో తానే చిక్కుకు పోయిందని స్పష్టమవుతోంది

ఆదాయాలు పెరిగినందువలన మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది. దానిని అందుకోడానికి అదనంగా పెట్టుబడులు అవసరం అవుతాయి. కొత్త యంత్రాలు అవసరమౌతాయి. అయితే ఉత్పాదకత వృద్ధి వలన వచ్చిన ప్రయోజనాలు ఎవరెవరికి ఎంతెంతమేరకు పంపిణీ చేయబడ్డాయి అన్నదానిమీద ఆధారపడి ఈ అభివృద్ధి వలయం కొనసాగుతుంది. కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఎంత ఎక్కువమందికి అందుబాటులోకి వచ్చింది. విద్య, నైపుణ్యం ఏ మేరకు వృద్ధి చెందుతున్నాయి, వంటి అంశాలు ఇక్కడ కీలకం. ఈ అంశాలమధ్య పరస్పరం లంకె ఉంటుంది. ఏ కారణం చేతనైనా ఆ లంకె తెగిపోతే. ఉత్పాదకత అభివృద్ధి పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభంలో పడుతుంది. గత మూడు దశాబ్దాలుగా ఉత్పాదకతలో వేగం తగ్గడం అనేది నిరంతరాయ ధోరణిగా వ్యక్తం అవుతోంది. ముందు సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లోను, ఆ వెంబడే, అభివృద్ధి చెందుతున్న దేశాల్లోను ఇది వ్యక్తం అవుతోంది.

ఉత్పాదకత వేగం తగ్గుదల


1980 దశకం నాటికి బ్రహ్మాండమైన సాంకేతిక పురోభివృద్ధి సాధించారు. సమాచార రంగ టెక్నాలజీలోను, కృత్రిమ మేధో సాంకేతికతలోను, సైబర్ టెక్నాలజీ, ఆటోమేషన్ లోను, జెనెటిక్స్‌లోను, వివిధ పారిశ్రామిక రంగాల్లోను (ఇవన్నీ కలిపి 4.0 టెక్నాలజీ అని అంటున్నారు) అద్భుత పురోగతి ఉంది. అయినప్పటికీ, రెండో చమురు సంక్షోభం తర్వాత సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో ఉత్పాదకత మందగించడం మొదలైంది. తాజా ఐఎల్‌వో నివేదికలను బట్టి 1990 తర్వాత ఉత్పాదకత వృద్ధి వేగం మళ్ళీ పుంజుకుంది. అయితే ఆ తర్వాత మళ్ళీ మందగించడం మొదలైంది. 1991 నాటికి సంపన్న దేశాల్లో కార్మికుల ఉత్పాదకత అభివృద్ధి చెందుతున్న దేశాల కార్మికుల ఉత్పాదకత కన్నా 14 రెట్లు ఎక్కువగా ఉండేది. 2021 నాటికి ఇది 18 రెట్లు అయింది. సంపన్నదేశాల కార్మికుల ఉత్పాదకత పెరగడం వలన ఇది జరగలేదు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వేగం తరుగుదల వలన జరిగింది. గత మూడు దశాబ్దాలలో సంపన్న దేశాలలో కార్మికుల ఉత్పాదకత 46శాతం పెరిగితే అల్పాదాయ దేశాలలో అది 16శాతమే పెరిగింది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో చైనాలో ఉత్పాదకత పెరుగుదల వేగం తక్కిన దేశాలకన్నా చాలా ఎక్కువగా ఉంది. 2000 ముందు వరకూ దక్షిణాసియా దేశాలలోనూ ఎక్కువగా ఉండేది. ఆ తర్వాత బద్దలైన ఆర్థిక సంక్షోభం తర్వాత అక్కడ మందగించడం మొదలైంది. ఇప్పుడున్న వేగంతోటే ఉత్పాదకత వృద్ధి కొనసాగితే సంపన్న దేశాలలోని ఉత్పాదకత స్థాయిలో సగం వరకూ చేరుకోడానికి పేద దేశాలకు 175సంవత్సరాలు పడుతుంది. గనుక వెనుకబడిన దేశాలు ఉత్పాదకత విషయంలో సంపన్న దేశాలతో సమాన స్థాయికి చేరుకోవడం అనేది కనుచూపు మేరలో సాధ్యం అయ్యేలా లేదు. ఇప్పుడు ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలన్నీ ఉత్పాదకత రేటు మందగమనాన్ని చవిచూస్తున్నాయి.

ఒక కొత్త సాంకేతిక విప్లవం జరుగుతున్న దశలో, టెక్నాలజీ ప్రపంచంలో ఏ మూలనుండి ఏ మూలకైనా తరలించగలిగిన నయా ఉదారవాద శకంలో ఈ ఉత్పాదకత మందగమనం సంభవించడమే విడ్డూరం అనిపిస్తుంది. ఇలా జరగడానికి కారణం నయా ఉదారవాద వ్యవస్థలోనే ఉంది. దీనికి సమాధానం శాస్త్ర సాంకేతిక రంగంలో వెతికితే కనపడదు. ఉత్పాదకత వృద్ధికి, దాని ఫలితంగా వచ్చే అదనపు సంపద పంపిణీకి మధ్య ఉన్న లింకు తెగిపోవడంలో ఉంది.

ఇప్పుడు ప్రతీ వినియోగదారుడి ప్రత్యేక అవసరాలకు, అభిరుచులకు అనుగుణంగా కొత్త ఉత్పత్తులను డిజైన్ చేయడానికి పూనుకుంటున్నారు. అందుకు వినియోగదారులకు సంబంధించిన డేటా కీలకం. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే ఆ డేటా చాలా ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. దానిని చేజిక్కించుకుని డిజిటల్ ప్లాట్‌ఫారంలలో పదిలపరిచి వినియోగిస్తున్నారు. తద్వారా మొత్తం ప్రపంచమార్కెట్ పైన తమ గుత్తాధిపత్యాన్ని చెలాయించాలనుకుంటున్నారు.

అదనపు సంపద పంపిణీలో అసమానతలు

ఉత్పాదకత పెరిగినందువలన ఉత్పత్తి అయ్యే అదనపు సంపదను, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆర్థిక వ్యవస్థ మొత్తానికి అందుబాటులోకి తెచ్చేలా పంపిణీ జరగాలి. అలా జరగనందువలన వాటి నడుమ ఉండే లంకె తెగిపోతుంది. ఇప్పుడు కొత్త సాంకేతికత ఉపయోగించినందువలన పెరిగిన ఉత్పాదకత ఫలితాలను సంపన్నులే చేజిక్కించు కుంటున్నారు. దానికి తోడు పెద్ద పెద్ద సంస్థలు కొత్త సాంకేతిక పరిజ్ఞానం మీద (పేటెంట్ల వ్యవస్థ ద్వారా) గుత్తాధిపత్యం కలిగివున్నాయి. దానివలన ఆ పరిజ్ఞానం ఆర్థిక వ్యవస్థ మొత్తానికి విస్తరించకుండా పరిమితం అయిపోతున్నది. ఇప్పుడు ప్రతీ వినియోగదారుడి ప్రత్యేక అవసరాలకు, అభిరుచులకు అనుగుణంగా కొత్త ఉత్పత్తులను డిజైన్ చేయడానికి పూనుకుంటున్నారు. అందుకు వినియోగదారులకు సంబంధించిన డేటా కీలకం.



ప్రపంచ వ్యాప్తంగా చూసుకుంటే ఆ డేటా చాలా ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. దానిని చేజిక్కించుకుని డిజిటల్ ప్లాట్‌ఫారంలలో పదిలపరిచి వినియోగిస్తున్నారు. తద్వారా మొత్తం ప్రపంచమార్కెట్ పైన తమ గుత్తాధిపత్యాన్ని చెలాయించబూనుకుంటున్నారు. కొద్ది సంస్థల చేతుల్లో ఈ డిజిటల్ డేటా ఇరుక్కుపోయినందువలన టెక్నాలజీ ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద విస్తరించడానికి ఆటంకం కలుగుతోంది. నయా ఉదారవాద వ్యవస్థలో కార్మికులు ఉత్పత్తిలో పొందే వాటా బాగా తగ్గిపోతున్నది. పెట్టుబడిదారుల వాటా పెరిగిపోతోంది. కార్మికుల వాటా గనుక పెరిగితే అప్పుడు మార్కెట్‌లో సరుకులకు, సేవలకు డిమాండ్ పెరుగుతుంది. అప్పుడు ఏర్పడే వైవిధ్యపూరితమైన డిమాండ్‌ను అందుకోడానికి కొత్త పెట్టుబడులు, కొత్త పరిశోధనలు అవసరమవుతాయి. అది ఆర్థికవృద్ధికి అదనపు ఊపు తెస్తుంది.


గత మూడు దశాబ్దాల కాలంలో సంపన్న దేశాలలోని సాంకేతిక పరిజ్ఞానం మీద, వెనుకబడ్డ దేశాలలోని సహజ వనరుల మీద, చౌకగా లభించే కార్మికశక్తి మీద ఆధారపడి నయా ఉదారవాద వ్యవస్థ ప్రధానంగా నడిచింది. దీనివలన ఎటువంటి నాణ్యత గాని, ప్రమాణాలు గాని లేని ఉద్యోగాలు ప్రపంచవ్యాప్తంగా పెరిగాయి. ఈ అసంఘటిత కార్మికుల అస్థిర పరిస్థితులను బాగా ఉపయోగించుకుని పెట్టుబడిదారులు లాభాలు బాగా ఆర్జించగలిగారు. అంతర్జాతీయంగా సాగుతున్న మార్కెట్ పోటీలో నిలదొక్కుకోడానికి వెనుకబడిన దేశాలు తమ లేబర్ మార్కెట్‌లను కనిష్ట స్థాయికి తీసుకుపోతున్నాయి. అతి తక్కువ వేతనాలతో హీనమైన సర్వీసుకండిషన్లతో కూడిన ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, తదితర పద్ధతులలో ఉండే ఉద్యోగాలు ఎక్కువయ్యాయి. కార్మికుల శ్రమను పిండు కోవడం పెరిగింది. దీని వలన తక్షణమే పెట్టుబడిదారులకు లాభాలు పెరుగుతాయి. కాని వెనుకబడిన దేశాల నడుమ నెలకొన్న పోటీ వాతావరణం వలన ఆ పెట్టుబడిదారులు తమ లాభాల మార్జిన్‌లను తగ్గించుకోక తప్పని పరిస్థితి వస్తోంది. ఎంత హీనస్థాయికి కార్మికుల వేతనాలు కుదించబడు తున్నాయో, అంత ఎక్కువగా బహుళజాతి సంస్థలు ఆ కార్మికులు ఉత్పత్తి చేసిన అదనపు విలువను కొల్లగొడుతున్నాయి. .

కాని అదే క్రమంలో ఉత్పాదకతలో సంక్షోభం కూడ మెల్లమెల్లగా మొదలవుతుంది. తక్కువ వేతనాలకే పని చేసే కార్మికుల ఉత్పాదకత కూడా తక్కువగానే ఉంటుంది. వారి ఉత్పాదకత పెరగాలంటే వారికి అందించే చదువులో నాణ్యత పెరగాలి. కొత్త టెక్నాలజీని ఉపయోగించగల శిక్షణను వారికి ఇచ్చి వారి నైపుణ్యాన్ని పెంచాలి. ఇది దీర్ఘకాలిక స్వభావం కలిగినటువంటిది. ఇప్పుడు మార్కెట్‌లో ఏరోజు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తెలియనటు వంటి అనిశ్చిత స్థితి ఉంది. అటువంటప్పుడు దీర్ఘకాలిక స్వభావం గల అంశాలలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ సిద్ధం కావడం లేదు. పైగా నయా ఉదారవాదం విద్యను ప్రయివేటీకరించాలని పట్టుబడు తుంది. దాని ఫలితంగా అత్యధిక యువజనులు నాణ్యతగల విద్యకు, శిక్షణకు దూరమవుతున్నారు. అందువలన సామర్థ్యం కలిగిన శ్రామికులకు కొరత ఏర్పడుతోంది. అయితే అటువంటి శ్రామికులను తయారు చేయడానికి కావలసిన పెట్టుబడులు పెట్టడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడంలేదు. చిన్న తరహా పెట్టుబడిదారులకు, సంస్థలకు అంత స్థోమత ఉండదు. ఈ కారణాల వలన తక్కువ పెట్టుబడితో, తక్కువ వేతనాలతో, తక్కువ ఉత్పాదకతతో కూడిన పారిశ్రామిక రంగం పెరుగుతోంది. ఇంకోపక్క కొద్దిపాటి బహుళజాతి సంస్థలు మాత్రం అత్యంత ఆధునిక టెక్నాలజీతో, అధిక ఉత్పాదకతతో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అధిక ఉత్పాదకత - అధిక వేతనాలు - అధిక డిమాండ్ వలయం కొనసాగడం సాధ్యం కావడంలేదు. దానివలన కొత్త పరిశోధనలు మందగి స్తున్నాయి. ఇదంతా చూసినప్పుడు పెట్టుబడిదారీ విధానం తాను వేసిన ఉచ్చులో తానే చిక్కుకు పోయిందని స్పష్టమవుతోంది.

- సరళానువాదం: సంజయ్ రాయ్

'కోతల' బడ్జెట్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రచార ఆర్భాట, ఎన్నికల బడ్జెట్ తప్ప మరొకటి కాదు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆర్థికమంత్రి ఈ ఆర్థిక సంవత్స రంలో ప్రభుత్వ మూలధన వ్యయాలను రూ.10లక్షల కోట్లుగా నిర్ణయించామని చెప్పారు. కానీ మూలధన వ్యయాల జాబితాని పరిశీలిస్తే అవి సంపన్నవర్గాల ప్రయోజనాల కోసమే ఉద్దేశించినవని అర్థమవుతున్నది. నేడు దేశంలో ప్రజల తలసరి ఆదాయం రూ.1,97,468 అయ్యిందని, ఇదేదో గొప్ప ఘనకార్యంగా ఆర్థికమంత్రి చెప్పుకొచ్చారు. మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో 84శాతం నేడు అప్పులు ఉండడం గమనార్హం. 2004-14 మధ్య కాలంలో తలసరి ఆదాయంలో వృద్ధి 13.1శాతం కాగా, 2014-23 మధ్య ఇది 9.1 శాతంగా ఉంది. ప్రపంచ వ్యాప్తం గా చూసుకున్నప్పుడు మన దేశం 144వ స్థానంలో ఉండటం ఆలోచించాల్సిన అంశం. జీవన ప్రమాణాలలో (హెచ్‌డిఐ) చూస్తే 131వ స్థానంలో(191దేశాలలో), హంగర్ ఇండెక్స్‌లలో 101స్థానం (107దేశాలలో) ఉంది. ఇదంతా ఎవరికీ తెలియదన్నట్టుగా వ్యవహరించడం సరికాదు.కరోనా, నిరుద్యోగం కారణంగా ప్రజల ఇబ్బందులు పెరిగినా ప్రభుత్వం ఆహార సబ్సిడీల మొత్తాలను పెంచకపోగా భారీగా తగ్గించింది. ఆహారసబ్సిడీ పథకంలో ఏకంగా రూ.90వేల కోట్లకు కేంద్రం కోత పెట్టింది. నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేసే చర్య ఒక్కటంటే ఒక్కటీ కూడా బడ్జెట్‌లో ప్రస్తా వనకు నోచుకోలేదు. నిరు ద్యోగం తీవ్రంగా ప్రబలుతున్న వేళ ఉద్యోగ, ఉపాధి కల్పన అంశాలనైనా కేంద్రం పట్టించుకుంటుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. బడ్జెట్‌లో ఆ ఊసే లేదు. ఎరువులపై సబ్సిడీని గత బడ్జెట్‌తో పోలిస్తే రూ.50 వేల కోట్ల మేర తాజా బడ్జెట్‌లో కేంద్రం తగ్గించింది. ఫలితంగా వ్యవసాయం ఇంకా భారంగా మారనుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఐసీడీఎస్, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ విద్యామిషన్, జాతీయ జీవనోపాధి మిషన్‌కు ప్రభుత్వం కేటాయింపులు పెంచలేదు. అసంఘటిత కార్మికుల సంక్షేమానికి నిధులు లేవు. సంక్షేమ పథకాలు అందరికీ అమలు చేయాలన్న అంశాన్ని కూడా పట్టించుకోలేదు. ఈపీఎస్ పెన్షనర్లకు అసలు కేటాయింపులు చేయలేదు.




పి. సతీష్
9441797900

ఫైనాన్షియల్ రంగంలో మరిన్ని సంస్కరణలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, బ్యాంకింగ్ కంపెనీల చట్టం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టాలకు సవరణలు తెస్తామని చెప్పడం అనేది భవిష్యత్తు లో బ్యాంకింగ్ రంగ ప్రవేటీకరణకు మార్గం సుగమం చేయడమే. నగరాలు, పట్టణాల మౌలిక సౌకర్యాల అభివృద్ధికి నిధులు కేటాయించని ప్రభుత్వం మరిన్ని సంస్కరణ తీసుకొచ్చేటువంటి ఉద్దేశంలో ఉంది. ఇకపోతే సామాన్య, మధ్య తరగతి ప్రజానీకానికి ఎప్పటిలాగే బడ్జెట్‌లో మొండిచేయి చూపించారు. కోవిడ్ మూలంగా కోట్లాది మంది ఉపాధి కోల్పోయినా, వారికి ఎటువంటి ఊరట బడ్జెట్‌లో లభించలేదు. ఆదాయపు పన్ను రేట్లలో ఎలాంటి మార్పు చేయకుండా మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచారు.కొత్త పన్ను విధానంలో స్లాబ్స్ మార్చారు. రూ.7లక్షల ఆదాయం దాకా పన్ను లేదనే ప్రకటన కంటి తుడుపు చర్యే అని బడ్జెట్ పత్రాలు లోతుగా పరిశీలిస్తే అర్థమవుతుంది.

సంపన్నులకు రాయితీలు..

దేశంలోని వంద మంది సంపన్నుల దగ్గర రూ.54.12లక్షల కోట్లు, అందులో ఎగువున ఉన్న పది మంది శతకోటీశ్వరుల దగ్గర రూ.27.52 లక్షల కోట్లు పోగుబడ్డాయి. శతకోటీశ్వరులపై ఒకే ఒక్క



మారు మూడు శాతం పన్ను వేస్తే ఐదు సంవత్సరాలపాటు హెల్త్ మిషన్‌ను నిరాఘాటంగా నిర్వహించ వచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధుల కొరత ఉండదు. 2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20శాతం పన్ను వేస్తే రూ.1.79లక్షల కోట్లు వస్తుంది. దీంతో దేశంలోని ప్రాథమిక పాఠశాల టీచర్లలో 50లక్షల మందికి సంవత్సరానికి సరిపడే వేతనాలు ఇవ్వ వచ్చని అదానీ, అంబానీలపై ఒకటి, రెండు శాతం పన్ను వేసినా దేశంలో చాలా సమస్యలను పరిష్కరించ వచ్చునని రకారకాల మార్గాలను ఆక్స్‌ఫామ్ నివేదిక సూచించింది. కానీ ప్రభుత్వం ఆవేమీ పట్టించుకోలేదు. కుబేరులపై అదనపు పన్ను వేయ లేదు. పైగా పైపెచ్చు కార్పొరేట్‌లపై సర్ ఛార్జీను 39శాతం నుండి 27శాతంకు తగ్గించారు.

ప్రభుత్వ రంగసంస్థలు పుట్టిందే చావడానికన్నట్టు, ప్రస్తుత ప్రభుత్వం వాటి పీకనుమిలే చర్యలు తీసు కుంటోంది. 2014-19 కాలంలోనే రూ.2లక్షల కోట్లకు పైగా పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని చేపట్టారు. క్రితం ఏడాది బడ్జెట్‌లో జాతీయ హైవే అథారిటీ, రైల్వే, చమురు, సహజవాయు సంస్థల ఆస్తులను అమ్మేస్తామని ప్రకటించారు. అణు ఇంధనం, అంతరిక్షం, రక్షణ, రవాణా, టెలికమ్యూనికేషన్లు, విద్యుత్, పెట్రోలియం, బొగ్గు, ఖనిజ వనరులు, బ్యాంకింగ్, మైనింగ్, ఆర్థిక సర్వీసుల్లో ప్రభుత్వం నామమాత్రంగా కొనసాగనుంది. ఈ ఏడాది కూడా రూ. 60,000కోట్ల ప్రభుత్వ పెట్టుబడులు ఉపసంహరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

రాష్ట్రాలకూ కోతలే...

సామాన్య మధ్య తరగతిపై ధరా భారం కొనసాగుతున్నా, ద్రవ్యోల్బణం నివారణకు ఎలాంటి నివారణా చర్యలు లేవు. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగే పరిస్థితి ఉన్నా, దాని నుంచి సామాన్యులకు ఊరట నిచ్చే ఎలాంటి చర్యను బడ్జెట్‌లో ప్రతిపాదించలేదు. ధరల స్థిరీకరణ నిధి ప్రస్తావనే లేదు. అసంఘటిత రంగ కార్మికుల రక్షణకు, కోట్లాది మంది నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు నోటి మాటలు తప్ప కేటాయింపులు లేవు. రాష్ట్రాలకు చేసే కేటాయింపుల్లోనూ కోతలు పెట్టి సమాఖ్య స్ఫూర్తిపై దాడిని కొనసాగించింది. 14వ ఆర్థిక కమిషన్ రాష్ట్రాలకు 42శాతం నిధులు మంజూరు చేయాలని నిర్దేశిస్తే, 2021-22లో 33.2శాతం నిధులు పంపిణీ చేశారు. ఈ బడ్జెట్‌లో కేవలం 30.4శాతం మాత్రమే రాష్ట్రాల వాటాగా ప్రకటించారు. ఒక పక్క నెలకు రూ.1,60,000కోట్లు జీఎస్‌టి వసూళ్ళు పెరిగాయని ఆర్భాటంగా ప్రకటిస్తూ, రాష్ట్రాలకు మాత్రం చట్టబద్ధంగా రావలసిన నిధులను కేటాయించడం లేదు. విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తేనే, అదనంగా అప్పులు చేసుకోవడానికి అనుమతిస్తామని ఇప్పటికే పార్లమెంట్ సాక్షిగా ప్రకటించేశారు

ఏతా, వాతా బడ్జెట్ ఆసాంతం డిజిటలైజేషన్, గ్రీన్ ట్రాన్సిషన్, కార్పొరైటైజేషన్, ప్రధాన మంత్రి పేరుతో పథకాల ఉచ్చారణ తప్ప వేరేవి లేవు. దేశం ముందున్న నిరుద్యోగం, ఉపాధి లేమి, అదుపులేని ధరా భారం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణత వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించే దృక్కోణం ప్రభుత్వ విధానాల్లో లోపించింది. కనుక, విస్తృత పోరాటాల ద్వారానే, విశృంఖలంగా ముందుకుపోతున్న ఈ ప్రభుత్వానికి కళ్లెం వేయాలి.

దేశంలోని వంద మంది సంపన్నుల దగ్గర రూ.54.12లక్షల కోట్లు, అందులో ఎగువున ఉన్న పది మంది శతకోటీశ్వరుల దగ్గర రూ.27.52 లక్షల కోట్లు పోగుబడ్డాయి. శతకోటీశ్వరులపై ఒకే ఒక్క మారు మూడు శాతం పన్ను వేస్తే ఐదు సంవత్సరాలపాటు హెల్త్ మిషన్‌ను నిరాఘాటంగా నిర్వహించ వచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధుల కొరత ఉండదు. 2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20శాతం పన్ను వేస్తే రూ.1.79లక్షల కోట్లు వస్తుంది.

పిల్లలతో ఇలా మాట్లాడండి

తమ పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగాలని ప్రతి తల్లిదండ్రులూ కోరుకుంటారు. అయితే దీనికోసం పిల్లలకు సరైన మార్గదర్శకత్వం చాలా అవసరం. వారు ఏ విషయాల పట్ల కలవర పడుతున్నారో తెలుసుకోవాలి. అది తెలుసుకోవడం అంత సులభం కాదు. అప్పడే తల్లిదండ్రులు ఛాలెంజింగా తీసుకోవాలి. పిల్లల మనసులోని భయాలను రాబట్టడానికి, వారితో సంభాషించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. అవేంటో ఈరోజు తెలుసుకుందాం...





"నేడు పిల్లల బాల్యానికి సంబంధించిన నిర్వచనం రూపాంతరం చెందుతోంది. ఇకపై పిల్లలను అమాయకులుగా పరిగణించలేరని ప్రపంచవ్యాప్తంగా ఉన్న మనస్తత్వవేత్తలు అంటున్నారు. అందరి ఏకాభిప్రాయం ఏమిటంటే పిల్లలు చాలా విషయాల పట్ల ఆసక్తిగా ఉంటారు. ముఖ్యంగా పెద్దలు వారి వద్ద దాచి ఉంచడానికి ప్రయత్నించే విషయా గురించి తెలుసుకోవాలనుకుంటారు. అందుకే పిల్లలు వాటికోసం ఇంటర్నెంట్, స్నేహితులపై ఆధారపడే పరిస్థితి రాకముందే తల్లిదండ్రులు వారితో మాట్లాడాలి" అని మెర్లిన్‌వాండ్ పిల్లల పుస్తకాల రచయిత్రి నేహా జైన్ సలహా ఇస్తున్నారు. అయితే చెప్పే విషయాలను వారిని భయపెట్టకుండా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని ఆమె అంటున్నారు.

సౌకర్యమైన స్థలం

టీనేజ్‌లోకి వస్తున్న పిల్లలతో ఆందోళన కలిగించే సంభాషణల గురించి మాట్లాడేటపుడు తగినంత సమయం కేటాయించుకోవాలి. వారికి బాగా పరిచయం ఉండి, ఇష్టపడే ప్రదేశంగా అది ఉండాలి. పిల్లలు నిద్రపోయే ముందు మాట్లాడకూడదు. ఒంటరిగా నిద్రపోయే పిల్లల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రశాంతమైన సమయం, స్థలం కేటాయించుకోవాలి.

సమాచారంతో సిద్ధంగా ఉండండి

తల్లిదండ్రులు తమకు తెలియని విషయాలను పిల్లలకు చెప్పకుండా వదిలేస్తారు. ఇది సరైనది కాదు. మీరు మాట్లాడే విషయాన్ని బట్టి వారికి ఎలాంటి సందేహాలు వస్తాయో గుర్తించి తగిన సమాచారంతో మాట్లాడడం మొదలుపెట్టాలి. ఓ పరిశోధన ప్రకారం 10 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు జంతువులతో బలమైన సంబంధాన్ని కలిగి ఉంటారు. వాటికి మానవ లక్షణాలను ఆపాదిస్తారు. అందువల్ల ఈ వయసు వారితో మాట్లాడేటపుడు జంతువుల బొమ్మలను ఉపయోగించడం మంచిది. యుక్తవయసులో ఉన్నవారు, యుక్తవయసు వారితో పసిపిల్లల మాదిరిగా మాట్లాడవద్దు. వయసుకి తగిన సమాచారాన్ని వారికి తప్పక ఇవ్వాలి.

నేరుగా చెప్పొద్దు

పిల్లలకు వాళ్ళు చేస్తున్న పొరపాట్ల గురించి చెప్పడానికి తల్లిదండ్రులు ఎప్పుడూ ఆత్రుత ఉంటుంది. అయితే పిల్లలు మీ మాటలు స్వీకరించ డానికి, గ్రహించడానికి మానసికంగా, మేధోపరంగా సిద్ధంగా ఉండాలని గుర్తుంచుకోండి. పిల్లలకి ఇప్పటికే తెలిసిన విషయాలు ఏమిటో గుర్తించండి. చెప్పే ముందు వారి అనుమతి అడగండి. చెప్పాల్సిన విషయాన్ని నేరుగా కాకుండా క్రమంగా సంభాషణలో చేర్చండి. ఇది మీ బిడ్డ పరిస్థితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. వాళ్ళు అడిగే ప్రతి ప్రశ్నకు మీరు సమాధానం చెబుతారని, వారికి ఇష్టమైనపుడు సంభాషణను ముగించవచ్చని పిల్లలకు భరోసా ఇవ్వండి.

అంశాన్ని పరిచయం చేయండి

మాట్లాడే అంశంపై పిల్లల ప్రాథమిక జ్ఞానం, సంభాషణను కొనసాగించడంలో వారి నేర్పు ప్రదర్శించిన తర్వాత మీరు విషయాన్ని పరిచయం చేయవచ్చు. ముందు పిల్లలకు ఉన్న అపోహలను తొలగించండి. బెదిరింపు లేని రీతిలో సంభాషణను ప్రారంభించండి. చిన్న పిల్లలతో, వారికి ఇష్టమైన కార్టూన్ పాత్రలు, మృదువైన బొమ్మలు మూడవ వ్యక్తి కథను రూపొందించడానికి ఉపయోగించబడతాయి. పెద్ద పిల్లలతో అయితే ప్రత్యక్ష విధానం సరిపోతుంది.

ప్రశ్నలకు సమాధానం

వారికి వచ్చే ప్రశ్నలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉండటం చాలా కీలకం. మీ భావనలను గ్రహించలేకపోతే పిల్లలను ఎగతాళి చేయొద్దు. వారి కోసం మీరు ఉన్నారని వారికి తెలియజేయండి. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం మీకు చాలా సంతోషమని వారికి అనిపించాలి. ఫలానా విషయం గురించి పిల్లలు ఎందుకు తెలుసుకోవాలో వారికి ముందే వివరించడం మంచిదని కొందరు నిపుణులు అంటున్నారు. కొన్ని సందర్భాల్లో, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన చర్యలపై వారికి కనీస అవగాహన కల్పించాలి. అదే సమయంలో వారిని రక్షించేందుకు మీరు అండగా ఉంటారని, వారు ఒంటరిగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం లేదని కూడా పిల్లలకు భరోసా ఇవ్వండి.

భావోద్వేగాలను ధృవీకరించండి

పిల్లలకు బాధాకరమైన వార్తలను తెలియజేయాల్సిన సందర్భాల్లో వారు దాని గురించి పూర్తిగా అనుభవాన్ని పొందకుండా జాగ్రత్త వహించాలి. ఇక్కడ పిల్లలు సెంటర్ స్టేజ్‌లో ఉన్నారని అర్థం చేసుకోండి. విచారంగా భావించడం సరైంది కాదని, దుఃఖానికి సమయ పరిమితి లేదని పిల్లలకు తెలియజేయండి. మరో మాటలో చెప్పాలంటే పిల్లల భావోద్వేగాలను ధృవీకరించండి. కష్టమైన అంశాల గురించి మీ పిల్లలతో మాట్లాడటం చాలా కష్టంగా ఉంటుంది. కానీ మీ ఉద్దేశాన్ని వదులుకోవద్దు. ఏ సమయంలోనైనా విషయాలు మీ చేతుల్లోకి వెళ్లినట్టు, పిల్లలు మానసికంగా ఇబ్బంది పడుతున్నట్టు మీకు అనిపిస్తే నిపుణుల సహాయం తీసుకోండి.

తక్కువగా మాట్లాడకండి

కొన్ని విషయాల గురించి తల్లిదండ్రులు పిల్లలతో ఆచితూచి మాట్లాడుతుంటారు. ముఖ్యంగా పెద్ద పిల్లల వద్ద. ఇది మంచి పద్ధతి కాదంటున్నారు నిపుణులు. మీరు చెప్పాలనుకుంటున్న సమాచారం అర్థం చేసుకోగల సామర్థ్యం మీ బిడ్డకు ఉందని గుర్తించండి. వారి స్థాయికి దిగి, వారి అభిప్రాయాన్ని స్వీకరించి వారి అభిప్రాయాన్ని వినిపించమని ప్రోత్సహించడానికి ప్రయత్నించండి. అయితే వారితో మాట్లాడకుండా మాత్రం ఉండండి.

పనులు పంచుకోండి

ఇంటి పనులంటూ ఉదయం లేచిన దగ్గర్నుంచీ సతమతమైపోతాం. ఆఫీసుకెళ్లే సమయానికి అందరికీ అన్నీ సమకూర్చాలంటే ఎంత హడావుడి. కొంత ముందస్తు సన్నద్ధత చేసుకోండిలా..



- ఉదయాన్నే చేయాల్సిన వంట, ఇంటి పనుల గురించి ముందు రోజే ఓ ప్రణాళిక సిద్ధం చేసుకుంటే సరి. రోజూ చేయాల్సిన వాటిని, తరచూ మర్చిపోయే వాటిని ఓ పుస్తకంలో రాసి పెట్టుకుంటే మరీ మంచిది. సమయానికి చేయాల్సిన పనులు మర్చిపోకుండా ఉంటాం. రోజూ చేసే పనులతో విసుగు అనిపించినప్పుడు నచ్చిన పాటలు పెట్టుకొని పనిని ఆస్వాదిస్తూ చేయండి. దాంతో పనీ అయిపోతుంది, రోజంతా ఉల్లాసంగా కూడా ఉంటుంది.
- ఉదయాన్నే హడావుడిగా కూరగాయలు తరగటం వల్ల ఎన్ని సార్లు చేతులు కట్ చేసుకుంటాం? పనీ ఆలస్యమవుతుంది. అలాకాకుండా కూరగాయల్ని ముందు రోజు రాత్రే తరిగి మూత బిగుతుగా ఉన్న డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో పెట్టండి. సెలవు రోజుల్లో వారానికి సరిపడా టిఫిన్‌కి పిండి రుబ్బి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే మిగిలిన రోజుల్లో కంగారు ఉండదు. రోజూ వేసే ఇడ్లీ, దోశ బోర్ అనిపించినా రాగి లేదా గోధుమపిండిలో కాస్త పెరుగు, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, క్యారెట్ తరుగు వేసి దోశలు వేస్తే పనీ తేలిక అవుతుంది, పిల్లలూ ఇష్టంగా తింటారు. రాగి పిండితో ఇడ్లీ వేయడం తేలిక, ఆరోగ్యానికి కూడా మంచిది. ఆఫీసుకి వెళ్లేముందు హ్యాండ్‌బ్యాగు సర్దుతూ కూర్చుంటే సమయం వృథా అవుతుంది. ముందు రోజు రాత్రే కావల్సినవన్నీ బ్యాగులో సరుకోవడం, ఉదయానికి కావల్సిన దుస్తులూ పక్కన పెట్టుకోవడం చేస్తే కంగారుండదు.
- అన్ని పనులూ మన నెత్తిన వేసుకోవటం వల్లే హడావుడి, శారీరక శ్రమ కూడా. ఇంట్లో మిగిలిన వారు చేయగలిగిన పనులు.. ఉతికిన దుస్తులు ఆరబెట్టడం, మడత పెట్టడం, మొక్కలకి నీళ్లు పోయటం లాంటి చిన్న చిన్న పనులు కుటుంబ సభ్యులకు చెప్పండి. పని సులువవుతుంది. పిల్లలకైతే ఇంటిని అందంగా తీర్చిదిద్దేందుకు కొన్ని సలహాలు ఇచ్చి దగ్గరుండి వారితో చేయించే ప్రయత్నం చేసి చూడండి. ఉదాహరణకు ఫ్లవర్‌వాజుల్లో పూలు మార్చడం లాంటివి. వారి లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్స్ వారితోనే సర్దించండి ఉత్సాహంగా చేస్తారు. అదనంగా కుటుంబంతో అనుబంధం కూడా పెరుగుతుంది.

ఆరోగ్యానికి ప్రమాదం

మారుతున్న పరిస్థితుల వల్ల ప్రతి ఒక్కరూ ప్యాకెజ్డ్ ఫుడ్‌పై ఆధారపడాల్సి వస్తుంది. ప్రయాణ సమయంలో లేదా స్నాక్స్ తినడానికి కచ్చితంగా ప్యాకెజ్డ్ ఫుడ్ తినాల్సిన పరిస్థితి వచ్చింది. అలాగే అల్ట్రా పాసెస్ చేసిన ఆహారాలు అంటే ఫీజీ డ్రింక్స్, ప్యాకెజ్ చేసిన బ్రెడ్, అలాగే తినడానికి సిద్ధంగా ఉండే భోజనం, అల్పాహారం, తృణధాన్యాలు వంటివి తరచూ తీసుకుంటే క్యాన్సర్ బారిన పడే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా మహిళలు అండాశయ, రొమ్ము క్యాన్సర్ల బారిన పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పలు నివేదికల ప్రకారం తీసుకునే ఫుడ్‌లో 10 శాతం అల్ట్రా ప్యాకెజ్డ్ ఫుడ్ వాడకం పెరిగితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం రెండు శాతం పెరుగుతుందని పేర్కొంటున్నారు. అదే అండాశయ క్యాన్సర్‌లో అయితే 19 శాతం పెరుగుతుందని వివరిస్తున్నారు. ఇంకా ప్యాకెజ్డ్ ఫుడ్ వల్ల వచ్చే ఇతర ఆరోగ్య సమస్యలేంటో చూద్దాం.



- అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్‌లో 10 శాతం వినియోగం పెరిగితే క్యాన్సర్ మరణాల్లో 6 శాతం పెరిగితే రొమ్ము క్యాన్సర్ 16 శాతం పెరుగుదల ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే అండాశయ క్యాన్సర్ కూడా పెరుగుదల 30 శాతం వరకూ ఉంటుందని పేర్కొంటున్నారు. ప్యాకెజ్డ్ ఫుడ్ కేవలం క్యాన్సర్ మాత్రమే కాక ఇతర ఆరోగ్య సమస్యలు కూడా పెంచే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. యూకేలో ఇటీవల చేసిన పరిశోధనల్లో పెద్దల్లో, పిల్లల్లో ప్యాకెజ్డ్ ఫుడ్ వినియోగం కారణంగా భవిష్యత్‌లో వారి ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందని తేలింది. అలాగే పెద్దల్లో టైప్ -2 డయాబెటిస్ పెరిగే అవకాశం ఉందని వెల్లడైంది. పిల్లల్లో అయితే బాల్యం నుంచి యవ్వనం వరకూ అధిక బరువు సమస్యతో బాధపడతారని తేలింది.
- సాధారణంగా యూకేలో రోజు వారి ఆహారంలో సగానికి పైగా ప్యాకెజ్డ్ ఫుడ్ పైనే ఆధారపడతారు. ప్యాకెజ్డ్ ఫుడ్ ఫ్రెష్‌గా ఉండడానికి వివిధ రసాయనాలు కలుపుతారు. దీంతో ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. డబ్ల్యూహెచ్‌ఓ, ఐక్యరాజ్య సమితి, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ అధికారులు ప్రజలు తీసుకునే ఆహారంలో ప్యాకెజ్డ్ ఫుడ్‌ను పరిమితంగా వాడాలని సూచించారని నివేదికలో పేర్కొన్నారు.

సినీ పరిశ్రమ ఉన్నంతకాలం గుర్తుండిపోతారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కళాతపస్వి, ప్రముఖ సినీ దర్శకులు కె.విశ్వనాథ్ మరణం పట్ల రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం కేసీఆర్ సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తన ప్రతిభాపాటవాలతో చిత్రరంగంపై గొప్ప ముద్ర వేసిన దర్శకుడిని సినీ పరిశ్రమ కోల్పోయిందని తమిళిసై విచారం వ్యక్తం చేశారు. భారతీయ సినిమాకు, ప్రత్యేకించి తెలుగు సినిమాకు విశ్వనాథ్ అందించిన సేవలు సినీ పరిశ్రమ ఉన్నంత కాలం గుర్తిండిపోతాయని నివాళు లర్పించారు.అతి సామాన్యమైన కథలను ఎంచుకుని తన అద్భుతమైన ప్రతిభతో.. వెండి తెర దృశ్య కావ్యాలుగా మలిచిన అరుదైన దర్శకుడు కె.విశ్వనాథ్ అని సీఎం కొనియాడారు. గతంలో ఆయన్ను పరామర్శించిన సమయంలో సినిమాలు, సంగీతం, సాహిత్యంపై తమ మధ్య జరిగిన చర్చను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. భారతీయ సామాజిక, సంస్కృతి, సంప్రదాయ విలువలకు విశ్వనాథ్ తన సినిమాలో పెద్ద పీట వేశారని తెలిపారు. సంగీత, సాహిత్యాలను ప్రధాన ఇతివృత్తాలుగా, మానవ సంబంధాల నడుమ నిత్యం తలెత్తే వైరుధ్యాలను అత్యంత సృజనాత్మకంగా సున్నితంగా దృశ్యమానం చేసిన గొప్ప భారతీయ దర్శకుడు కె విశ్వనాథ్ అని కేసీఆర్ పేర్కొన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులు టి.హరీశ్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అరవింద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మెన్ కోలేటి దామోదర్ తదితరులు కళాతపస్వి మరణం పట్ల సంతాపం తెలిపారు.

విశ్వనాథ్ మరణం పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సంతాపాన్ని ప్రకటించింది. శంకరాభరణం, స్వాతిముత్యం, సాగరసంగమం తదితర గొప్ప చిత్రాలతో పాటు సామాజిక సమస్యలను ఎత్తిచూపే సప్తపది, శుభలేఖ, స్వయంకృషి లాంటి అనేక ఆణిముత్యాల్లాంటి సినిమాలను ప్రజలకందించిన ఆయన ప్రేక్షకుల్లో విశేష గౌరవాన్ని పొందారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు. సినీ రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకున్న విశ్వనాథ్ తెలుగు, తమిళ భాషల్లో సినిమాలను రూపొందించారని పేర్కొన్నారు. ఆయన మరణం బాధాకరమనీ, సినీ, సాహిత్య, కళారంగాలకు తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఆయన మరణం పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంతాపాన్ని తెలిపారు. సాహిత్యం, లలిత కళలు, సంగీతం, నాట్యం తదితర అంశాల ద్వారా సినీరంగాన్ని విశ్వనాథ్ కొత్త పుంతలు తొక్కించారని పేర్కొన్నారు. అనేక మంది దిగ్గజ దర్శకులకు ధీటుగా పాత, కొత్త తరం దర్శకులకు వారధిగా ఆయన పని చేశారని నివాళులర్పించారు.

పడిపోయిన బీటెక్ ప్రవేశాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంజినీరింగ్ ప్రవేశాలు 20 వేలు పెరుగుదలను నమోదు చేశాయి. అయితే, మొత్తానికి గత ఐదేండ్లలో ఇంజినీరింగ్ అడ్మిషన్లు కనిష్టంగా నమోదయ్యాయి. అధిక ఫీజులు, కాలేజీలలో ప్లేస్‌మెంట్‌లు తక్కువ ఉండటం.. వంటి రెండు ప్రధాన కారణాలు ఇంజినీరింగ్ విద్యలో ప్రవేశాలు తగ్గిపోవడానికి గల కారణాలుగా కొందరు ప్రొఫెసర్లు, విద్యా నిపుణులు తెలిపారు.

గవర్నర్ ప్రసంగం ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించి ఇచ్చిన విషయం తెలిసిందే. రాజకీయంగా కేంద్రంపై తీవ్ర విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ, ఆ వేడిని గవర్నర్ ప్రసంగంలో చూపించలేదు. కనీసం కేంద్రం నుంచి వివిధ పద్దుల కింద రాష్ట్రానికి రావల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన హామీలను కూడా గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేదు. అంతకుముందు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు, శాసనసభా వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వీ నర్సింహాచార్యులు ప్రోటోకాల్ ప్రకారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు సాదరంగా స్వాగతం పలుకుతూ, సభలోకి తోడ్కొని వచ్చారు. ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించాలని ప్రభుత్వం భావించడం, ముసాయిదా బడ్జెట్‌కు గవర్నర్ తమిళిసై ఆమోదం తెలుపకపోవడం, దీనిపై ప్రభుత్వం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయడం, కోర్టు ఆదేశాలతో రాజీ కుదిరి, చివరకు గవర్నర్‌కు ప్రసంగ పాఠాన్ని శాసనసభా వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి అందించడం వంటి వరుస సంఘటనలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గవర్నర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగపాఠాన్ని చదువుతారా? కేంద్రంపై విమర్శలు ఉంటే ఎలా స్పందిస్తారు? లేక సొంత ప్రసంగ పాఠం చదువుతారా? అనే అంశాలపై పలు సందేహాలు వ్యక్తమయ్యాయి. శుక్రవారం అసెంబ్లీకి హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా దీనిపై చర్చించుకున్నారు. గవర్నర్ ప్రభుత్వం ఇచ్చిన 20 పేజీల ప్రసంగం పాఠాన్ని చదువుతున్నంత సేపూ ప్రజా ప్రతినిధులంతా దానిలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా గమనిస్తూ కనిపించారు. మీడియా గ్యాలరీలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ పాఠంలోని ఏ ఒక్క అంశాన్నీ వదలకుండా గవర్నర్ పూర్తిగా చదవడంతో ఈ ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా కేంద్రంపై విమర్శలు లేకుండా ప్రసంగ పాఠంలో జాగ్రత్తలు తీసుకుంది. పూర్తిగా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను మాత్రమే ప్రసంగంలో పొందుపర్చారు. బడ్జెట్‌కు సంబంధించిన ఎలాంటి అంశాలు ఈ ప్రసంగంలో లేకపోవడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తున్నదనీ, కేంద్ర ప్రభుత్వ శాఖల నుంచి పలు అవార్డులు లభించాయనీ ఆమె తన ప్రసంగంలో పేర్కొనడం విశేషం. సభకు అధికార టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీ సభ్యులు హాజరయ్యారు. శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డితో పాటు ఇతర ఎమ్మెల్సీలు కూడా గవర్నర్ ప్రసంగాన్ని ఆలకించారు. 20 పేజీల ప్రసంగ పాఠాన్ని 21 నిముషాల్లో చదివిన ఆమె 'పుట్టుక నీది..చావు నీది..బతుకంతా దేశానిది' అనే కాళోజీ నారాయణ రావు కవితతో ప్రారంభించి, 'కరువంటూ కాటకమంటూ కనిపించని కాలాలెపుడో...పసిపాపల నిదురకనులలో ముసిరిన భవితవ్యం ఎంతో...' అనే దాశరథి కృష్ణమాచార్య కవితతో ముగించారు. అనంతరం సభా సంప్రదాయాల ప్రకారం ముఖ్యమంత్రి, స్పీకర్, చైర్మెన్, కార్యదర్శి గవర్నర్‌ను గౌరవంగా సాగనంపారు.

పత్తి రైతుకు ప్రయివేటే దిక్కా..?

(మొదటిపేజీ తరువాయి)

పత్తి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోళ్లలో ప్రయివేటు వ్యాపారులదే పైచేయి కావడం.. వారి ఇష్టం వచ్చినట్టు ధరలో కోత విధించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ తరుణంలో సీసీఐ వాణిజ్య పరంగా కొనుగోళ్లు చేపట్టాలని రైతులు, వివిధ రైతుల సంఘాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తడంతో దిగొచ్చిన సదరు సంస్థ 2022-23 ఏడాదిలో వాణిజ్య కొనుగోళ్లలో దిగింది. కానీ ప్రయివేటు వ్యాపారుల కంటే తక్కువ ధర నిర్ణయించడంతో రైతులెవరూ ఈ సంస్థకు పత్తిని విక్రయించలేదు. దీంతో ఈ వార్షిక ఏడాదిలో సీసీఐ కనీసం కిలో పత్తి కూడా కొనుగోలు చేయలేదు. రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రైతుచట్టాలను రద్దు చేసినప్పటికీ చట్టాల్లో పేర్కొన్న విధానాలనే పరోక్షంగా అమలు చేస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పోటీపడి కొనుగోలు చేసిన సీసీఐ

ఆదిలాబాద్ పేరు చెప్పగానే ముందుగా పత్తి మార్కెట్ గుర్తుకొస్తుంది. ఆసియాలోనే నాణ్యమైన పత్తి ఇక్కడ లభిస్తుందనే పేరు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కూడా ఈ సంస్థ ప్రయివేటు వ్యాపారులతో పోటీపడి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసింది. ఆదిలాబాద్ జిల్లాలో 2014-15 ఏడాదిలో సీసీఐ 54,76,789 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా ప్రయివేటు వ్యాపారులు 17,10,57 పత్తిని కొనుగోలు చేశారు. 2015-16ఏడాదిలో సీసీఐ 8,06,297 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేయగా.. ప్రయివేటు వ్యాపారులు సీసీఐ కంటే అదనంగా 29,11,045 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేశారు. 2016-17లో మాత్రం కొనుగోలు చేయలేదు. అనంతరం 2017-18ఏడాదిలో 34,629వేల క్వింటాళ్లు, 2018-19లో 3,35,510లక్షల క్వింటాళ్లు, 2019-20ఏడాదిలో 26,33,327లక్షల క్వింటాళ్లు, 2020-21లో 22,15,726లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసింది. 2022-23 ఏడాదిలో వాణిజ్య కొనుగోళ్లలో దిగినప్పటికీ ప్రయివేటు వ్యాపారుల కంటే తక్కువ ధర నిర్ణయించి కొనుగోళ్లకు దూరంగా ఉంది.

జూట్ కార్పొరేషన్‌లో విలీనం చేసే యోచన..!

కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో ఈ సంస్థ కొనసాగడం అనుమానంగా మారుతోంది. ఈ సంస్థను జూట్ కార్పొరేషన్(జాతీయ జనపనార సంస్థ)లో విలీనం చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఏటా కేంద్రం పంటలకు మద్దతు ధరలు నిర్ణయిస్తుంది. ఈ ఏడాది పత్తికి క్వింటాల్‌కు రూ.6380గా నిర్ణయించగా.. ప్రయివేటు వ్యాపారులు రూ.7500 వరకు చెల్లించి కొనుగోలు చేశారు. వీరు కొనుగోలు చేయకపోతే సీసీఐ కొనుగోలు చేస్తుంది కనుక ప్రయివేటు వ్యాపారులు మద్దతు ధర కంటే అధికంగా చెల్లించి కొనుగోలు చేశారు. కానీ ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ అనేది రంగంలో లేకపోతే భవిష్యత్తులో వ్యాపారులు నిర్ణయించినదే ధరగా మారే అవకాశాలుంటాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంస్థ లేకపోతే కనీసం మద్దతు ధర కూడా వచ్చే అవకాశం ఉండదని కలవరపడుతున్నారు.

సీసీఐకి నిధులు కేటాయించకపోవడం శోచనీయం



ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)కు కేంద్రం బడ్జెట్‌లో కేవలం రూ.లక్ష కేటాయించడం శోచనీయం. ఈ సంస్థను పూర్తిగా ఎత్తివేసే కుట్ర చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇదే జరిగితే రైతులు రానున్న రోజుల్లో తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. పత్తి పంట కొనుగోళ్లకు ప్రభుత్వ భరోసా లేకుండాపోతుంది. భవిష్యత్తులో మద్దతు ధర కూడా రాలేని పరిస్థితి ఏర్పడేందుకు ఆస్కారం ఉంటుంది.

బండి దత్తాత్రి-
తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

6న రాష్ట్ర బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఆవరణలో శాసనసభా వ్యవహారాల సలహా సంఘం (బీఏసీ) స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైంది. డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్ భాస్కర్, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం ఉభయ సభలు గవర్నర్‌కు ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. కాగా ఆది, మంగళవారం అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని బీఏసీ నిర్ణయించింది. 8న బడ్జెట్ పద్దులపై చర్చ ప్రారంభవుతుంది. బడ్జెట్ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలనేదానిపై స్పష్టత రాలేదు. అందుకే 8న మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు. చర్చించాల్సిన అంశాలు ఎక్కువగా ఉన్నందున బడ్జెట్ సమావేశాలు ఎక్కువ రోజులు నిర్వహించాలని భట్టి విక్రమార్క కోరారు. కనీసం 25 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలన్నారు. బడ్జెట్‌పైనా, పద్దులపైనా చర్చ, ద్రవ్యవినిమయ బిల్లు అనంతరం అవసరం అనుకుంటే మిగిలిన అంశాలపై చర్చిద్దామని మంత్రులు ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ శాసనసభ్యులకు సరిగా ప్రొటోకాల్ ఇవ్వడం లేదని భట్టి విక్రమార్క ప్రస్తావించారు.

పాలసీదారుల సొమ్ము భద్రం

(మొదటిపేజీ తరువాయి)

ఇండియా ఎల్ఐసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐఎల్ఇఎఫ్) సంఘాలు శుక్రవారం సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి. ఆ వివరాలు.. "హిండెన్‌బర్గ్ రిపోర్ట్ ఆరోపణలపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలి. ఈ సమస్య వల్ల అదానీ గ్రూపు కంపెనీల్లోని పెట్టుబడులు పెట్టిన సంస్థలపై, కష్టపడి సంపాదించుకున్న లక్షలాది మంది భారతీయుల పొదుపుపై ప్రభావం పడింది. పార్లమెంట్ పరిశీలన, నియంత్రణ పర్యవేక్షణకు లోబడి ఎల్ఐసి ఎప్పుడూ పాలసీదారుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడి నిర్ణయాలు చేస్తుంది. పెట్టుబడుల నిర్ణయాలపై బోర్డు క్షుణ్ణంగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఎల్ఐసీ పెట్టుబడుల్లో 80 శాతం కూడా ప్రభుత్వ సెక్యూరిటీలు లేదా బాండ్ల లాంటి వాటిల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా పాలసీదారుల సొమ్ము చాలా సురక్షితంగానే ఉంటుంది. మిగిలినా 20 శాతం వరకు మాత్రమే ఈక్విటీల్లో పెట్టుబడులుగా పెడుతుంది. అదానీ కంపెనీల్లో నష్టాలు కేవలం కాల్పనికం.

అదానీ గ్రూపు కంపెనీల్లో ఎల్ఐసీ రూ.36,474.78 కోట్ల పెట్టుబడులు పెట్టగా.. ప్రస్తుతం వీటి విలువ రూ.56,142 కోట్లుగా ఉందని జనవరి 30న ఎల్ఐసి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో రూ.20,000 కోట్ల పైన లాభాల్లోనే ఉన్నట్టు. ప్రతీ ఏడాది ఎల్ఐసి వద్ద రూ.4.5 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్ల మిగులు నిధులు ఉంటాయి. ఇందులో కొంత సొమ్మును బ్లూచిప్ కంపెనీల్లో పెట్టుబడులుగా పెట్టి.. పాలసీదారులకు రిటర్న్‌లు ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. అదానీ, టాటా, రిలయన్స్, ఎల్ఐసీ తదితర కంపెనీల స్టాక్స్‌ల్లో పెట్టుబడులు ఉన్నాయి. ఆరు దశాబ్దాల రికార్డ్ కలిగిన ఎల్ఐసీలో పాలసీదారుల సొమ్ముకు ఎలాంటి ఢోకా లేదు. వారి డిపాజిట్లపై మంచి రిటర్న్లు ఇవ్వడమే సంస్థ లక్ష్యం." అని ఎల్ఐసి ఉద్యోగ సంఘాలు పేర్కొన్నాయి. అత్యంత ఉత్తమమైన ప్రభుత్వ రంగ విత్త సంస్థ ఎల్ఐసి కార్యాలయాల ముందు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 6న తలపెట్టిన ఆందోళనల పిలుపును ఆ పార్టీ వెనక్కి తీసుకోవాలని ఆయా సంఘాల ప్రతినిధులు ఎస్ రాజ్ కుమార్, వివేక్ సింగ్, శ్రీకాంత్ మిశ్రా, రాజేష్ కుమార్ సంయుక్తంగా కోరారు.

బ్యాంకింగ్ రంగానికి ఇబ్బందేమీ లేదు : మంత్రి సీతారామన్

అదానీ గ్రూపు స్టాక్స్ పతనం నేపథ్యంలో ఆ కంపెనీలకు అప్పులిచ్చిన బ్యాంక్‌లు, ఎల్ఐసి సొమ్మునకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నలపై గురువారం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. అదానీ కంపెనీల్లో చాలా తక్కువ పెట్టుబడులే పెట్టినట్టు ఎస్‌బిఐ, ఎల్ఐసిలు పేర్కొన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆయా సంస్థల పెట్టుబడులు కంపెనీల్లో అనుమతించిన పరిధిలోనే ఉన్నాయన్నారు. దేశ బ్యాంకింగ్ వ్యవస్థ చాలా పటిష్ఠంగా ఉందన్నారు. అదానీ షేర్ల పతనం బ్యాంకింగ్ రంగంపై ప్రభావం చూపబోదన్నారు.

రాష్ట్రాభివృద్ధి దేశానికి ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

68.17 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2 కోట్ల 2 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగినట్టు వివరించారు. రాష్ట్ర జీడీపీలో 18.2 శాతం వ్యవసాయరంగం నుంచే సమకూరుతున్నదని చెప్పారు.

అద్భుతమైన ప్రగతికి సూచికగా...

విద్యుత్‌రంగంలో వ్యవస్థాపక సామర్థ్యం 7,778 మెగావాట్ల నుంచి 18,453 మెగావాట్లకు పెరిగిందనీ, తలసరి విద్యుత్ వినియోగం 1,356 యూనిట్ల నుంచి 2021-22 నాటికి 2,126 యూనిట్లకు పెరిగి, అద్భుతమైన ప్రగతికి సూచికగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎస్టీల జనాభా దామాషా 10 శాతానికి పెరిగిందనీ, ఆదివాసీ, గిరిజనుల రిజర్వేషన్లను 10 శాతానికి పెంచామనీ తెలిపారు. అలాగే 2,471 గిరిజన తండాలు, గూడేలకు గ్రామ పంచాయతీ హోదా కల్పించామనీ, ఫలితంగా 3,146 మంది గిరిజన బిడ్డలు సర్పంచులుగా స్థానిక పాలనలో భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నారని అన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లి ఖర్చుల కోసం రూ.1లక్ష 116 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామనీ, ఇప్పటి వరకు 12 లక్షల 469 మంది ఆడపిల్లల కుటుంబాలు లబ్ది పొందాయని వివరించారు.

95 శాతం స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా...

వివిధ ప్రభుత్వ శాఖల్లోని 80,039 ఉద్యోగాలను ఒకేసారి భర్తీ చేస్తున్నామనీ, 95 శాతం స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా లోకల్ కేడర్ వ్యవస్థను రూపొందించుకున్నట్టు తెలిపారు. 2014 జూన్ నుంచి 2022 ఫిబ్రవరి వరకు 1,41,735 ప్రత్యక్షనియామకాల భర్తీ ప్రక్రియ పూర్తి అయ్యిందనీ, మొత్తంగా 2,21,774 ఉద్యోగ నియామకాలు చేపట్టి రాష్ట్రం రికార్డు సృష్టిస్తున్నదని వివరించారు. మిషన్ భగీరథ, దళితబంధు, ఆసరా పింఛన్లు, మత్స్యకారులు, నేత, గీత కార్మికులు, మహిళా సంక్షేమం, మైనారిటీల సంక్షేమం, విద్యా, వైద్యరంగాల అభివృద్ధి, పల్లె, పట్టణ ప్రగతి, హరితహారం, యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణం, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు, శాంతి భద్రతల పరిరక్షణ సహా పలు అంశాలను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

ఘట్ కేసర్, కీసర పోలీస్‌స్టేషన్లను సందర్శించిన సీపీ

నవతెలంగాణ-ఘట్‌కేసర్



ఘట్‌కేసర్, కీసర పోలీస్‌స్టేషన్లను రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ శుక్రవారం సందర్శించారు. అనంతరం ఆయా స్టేషన్ల సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఫిర్యాదు కోసం వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా మెలగాలని, వారికి తగిన సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మల్కాజిగిరి డీసీపీ జానకి ధరావత్, కుషాయిగూడ ఏసీపీ వై.వెంకట్ రెడ్డి, మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, ఘట్కేసర్ ఎస్‌హెచ్‌వో అశోక్‌రెడ్డితోపాటు కీసర సీఐలు, డీఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించి కార్పొరేటర్

నవతెలంగాణ -ఎల్బీనగర్



చైతన్య పురి డివిజన్‌లోని స్వప్న హాస్పిటల్ ఎదురుగా ఉన్న హనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నర్సింహ్మగుప్తా శుక్రవారం పరిశీలించారు. కాలనీ నాయకులతో కలిసి కార్పొరేటర్ రోడ్ నిర్మాణంలో కలిగే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రంగా నర్సింహ్మ గుప్తా, ఏఈ పార్వతి, వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, సీవరేజ్ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చేదాక పోరాటం ఆగదు

ఇండ్ల సాధన పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సుంకరి వీరయ్య

నవతెలంగాణ-హయత్ నగర్

నగరంలో పేదలకు లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆ హామీని నేటికీ అమలు చేయకపోవడం సరికాదని ఇండ్ల సాధన పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సుంకరి వీరయ్య వెల్లడించారు. ప్రజా విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వంపై పోరాటం చేయటానికి వెనుకాడమని ఆయన అన్నారు. శుక్రవారం హయత్‌నగర్‌లో ఉన్న తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ, ఐద్వా, కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ పరిధిలో ప్రస్తుతం నిర్మించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్లు లేని పేదలకు ఎల్లప్పుడూ ఎర్ర జెండా అండగా, తోడుగా ఉంటుందని చెప్పారు. తదనంతరం అక్కడికి వచ్చిన బాధితుల నుండి దరఖాస్తులు స్వీకరించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి నర్సింహ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, సీఐటీయూ హయత్‌నగర్ సర్కిల్ నాయకులు కృష్ణ, ఐద్వా జిల్లా నాయకురాలు సంధ్య, ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు గోపి, ఐద్వా నాయకురాలు రాణి, కవిత, శ్రీను, భాస్కర్, వసంత, పద్మ, అశోక్, దయనంద్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని వారికి కేటాయించాలి

సరూర్ నగర్ : ఇండ్లు ,ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గంధం మనోహర్, వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సరూర్‌నగర్ మండల పరిధిలోని ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సరూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని నాలుగు మూలల నుండి వివిధ జిల్లాలకు చెందిన కార్మిక వర్గం బతుకుతెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి కడుభారంగా జీవనం సాగిస్తున్నారన్నారు. వాళ్ల జీవనం భారంగా మారిందని అన్నారు. రియల్ ఎస్టేట్ వారు భూములు ఆక్రమించుకొని స్వేచ్ఛగా విక్రమిస్తుంటే పట్టించుకోవడంలేదన్నారు. ఈ సమస్యలపై నెల 9న ఇందిరాపార్క్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లె పాక వీరయ్య, ఎల్బీనగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, మత్స్యకార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకన్న, మత్స్య కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు కట్ట శ్రీనివాస్, గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.గోపి నాయక్, మల్లేష్, మేకల కృష్ణ, దుర్గారావు, కడారి రాములు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం ధర్నా



అబ్దుల్లాపూర్ మెట్ : అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాగిడి వెంకట్ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది పేదలు ఇళ్లు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వాలని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ్మా, మండల కార్యదర్శి నర్సింహ్మా, నాయకులు శ్రీశైలం, సర్వయ్య, మల్లయ్య, సర్వయ్య, జంగయ్య, శివ, మైసయ్య, అనిత, వసంత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలంతోపాటు రూ.5లక్షలు ఇవ్వాలి

ఘట్కేసర్ : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా పేదలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఇంటిస్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు చింతల యాదయ్య ఎన్.సబిత డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు చింతల యాదయ్య, ఎన్.సబిత మాట్లాడుతూ మండలంలో వాస్తవ లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపికచేసి ఇండ్ల స్థలం లేనివారికి 120 గజాల ఇంటి స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని వారు కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గతంలో పలుమార్లు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ అర్హులకు ఇండ్లు దక్కలేదన్నారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. మండలంలో వివిధ గ్రామాల నిరుపేదలు నిత్యం తమ కుటుంబాల పోషణ నిమిత్తం హైదరాబాద్‌కు పనులకోసం పోయి వస్తుంటారు. సొంతిల్లు లేక అద్దె గదుల్లో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమస్యలపై ప్రభుత్వం దృష్టిపెట్టి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో ఐద్వా మండల అధ్యక్షురాలు, జి.నాగమణి, కార్యదర్శి సిహెచ్.అరుణ, ఉపాధ్యక్షురాలు కె.అలివేలు, ఎస్‌పీఆర్‌డీ మండల కార్యదర్శి చంద్రమోహన్, బిహార్ సునీత, కె.అనసూర్య, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ మండల అధ్యక్షులు సిహెచ్.శ్రీకాంత్ గౌడ్, రత్నమ్మ, చంద్రమౌళి, స్వప్న, ఫర్హానా, బాలమణి, జమీల, తదితరులు పాల్గొన్నారు.





ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉప కమిషనర్‌కు వినతి

ఉప్పల్ : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఇండ్లు లేక అద్దె కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్న పేద బడుగు బలహీన వర్గాలకు డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉప కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు వినోద, వెంకన్న, భీష్మాచారి మాట్లాడుతూ పొట్ట కూటి కోసం నగరానికి వచ్చి ఇబ్బందులు పడుతూ అద్దె కట్టలేక అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్న అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఐక్యవేదిక మహాధర్న

తుర్కయాంజల్: ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఉన్న ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయం ముందు శుక్రవారం తుర్కయంజాల్ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలందరూ పెద్ద ఎత్తున ధర్నా చేసి సూపరింటెండెంట్ అమరజ్యోతికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల పోరాట వేదిక రంగారెడ్డి జిల్లా నాయకులు, మంచాల మండల మాజీ జెడ్పిటీసీ పగడాల యాదయ్య, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కిషన్ మాట్లాడుతూ అదేవిధంగా తుర్కయంజాల్ మున్సిపల్ ప్రాంతంలోని అనేక మంది స్థానిక నిరుపేదలు కూడా ఇల్లు ఇండ్ల స్థలం లేక అత్యంత దీనమైన పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఇటువంటివారిని అందర్నీ ప్రభుత్వం గుర్తించి అర్జీ పెట్టుకున్న వారందరికీ పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రజా సంఘాల పోరాటా వేదిక ఆధ్వర్యంలో వందలాదిమంది నిరుపేదలు దరఖాస్తులు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఈ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత, స్థానిక నాయకులు టి.నర్సింహ్మా, ఐ.భాస్కర్, కె.వెంకట కృష్ణ, బి.శంకరయ్య, కొండిగారి శంకర్, ఐ.కృష్ణ ,మలాద్రి,రత్నమ్మశారదా, యాదగిరి, శివ ప్రసాద్ గౌడ్, అజయ్ గౌడ్, ఆంజనేయులు, శ్రీను నాయక్ ,ఉమా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.









టీచర్ల బదిలీ ప్రక్రియ ఆపాలని వినతి

నవ తెలంగాణ-సంతోష్ నగర్



పదో తరగతి పరీక్షలు ఉన్నందున ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఆపాలని సైదాబాద్ మండల విద్యాధికారి రాధాకృష్ణను బాలల హక్కుల పరిరక్షణ వేదిక, తల్లుల సంఘం సభ్యులు శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ నిర్వహి స్తున్న ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ నిర్వహించడం వల్ల పాఠశాలలో పిల్లలకు తరగతులలో బోధనలు జరగడం లేదు. కోవిడ్ కారణంగా గత రెండేండ్లుగా విద్యలో వెనుకబడ్డారని, ఈ విద్యా సంవతసరం కొనసాగుతున్న సమయంలో ఈ బదిలీల ప్రక్రియ వల్ల పాఠశాలలో బోధనకు అంతరాయం కలుగుతుందన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఈ బదిలీలు నిలిపేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ అసోసియేషన్ స్టేట్ తల్లుల సంఘం సెక్రెటరీ కె.సాయి లక్ష్మి, ఎం.యశోద, ఏ.ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి'

నవ తెలంగాణ-సంతోష్ నగర్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఓల్డ్ మలకపేట కార్పొరేటర్ ఎండీ సైఫుద్దీన్ షఫీ అన్నారు. శుక్రవారం మలకపేట నియోజక వర్గ పరిధిలోని సాలార్ ఇ మిల్లత్ కమ్యూనిటీ హాల్‌ను, డివిజన్ పరిధి లోని అధికారులు, సీని యర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్లు, సాధికరిత విభాగం ఏడీఈ రాజ్ గోపాల్, ఇన్‌చార్జ్ పవన్, కృత్రిమ అవయవాల తయారీదారు సోమనాథ్, కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దివ్యాంగుల వివిధ ఉపకరణాల



పంపిణీ కార్యక్రమానికి బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్‌ను వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎంఐఎం నాయకులు, యాక్టివ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు'

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అనేక మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని బోడు ప్పల్ మున్సిపల్ కార్పొరే షన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని డిప్యూటి మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర



ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో కంటి సమస్యపై దృష్టి సాధించేందుకు గాను కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారన్నారు. మొదటి విడత విజయవంతంగా నిర్వహించిన ఈ పథకం రెండవ విడతలో సత్ఫలితాలిస్తుందన్నారు. వంద రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమం కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్‌గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి పన్ను తగ్గించే వరకు పోరాటం ఆగదు

చల్లా నర్సింహ్మారెడ్డి • కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-బడంగ్ పేట్



రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు తగ్గించే వరకు పోరాటం ఆగదని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సిహ్మారెడ్డి విమర్శించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబావి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కువ జనాభా పేద మధ్య తరగతికి చెందినవారే ఉన్నారని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పెద్ద మొత్తంలో ప్లాట్ల రిజిస్ట్రేషన్ వాల్యూ పెంచి, వాటిపైన ఇంటి ట్యాక్సీలు ఎక్కువ మొత్తం పెంచడంతో సంపాదనంతా ప్రభుత్వానికే చెల్లించాల్సి వస్తుందని మండిపడ్డారు. అందుకోసం పాత విధానమే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. గతంలో కార్పొరేషన్ ముందు ధర్నా చేసిన ఫలితంగానే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీర్‌పేట్ కార్పొరేషన్‌లో తాత్కాలికంగా పన్నులు చెల్లించడం ఆపివేయాలని కమిషనర్‌ను ఆదేశించారని తెలిపారు. ఇక్కడ కూడా పాత పన్నుల విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేటర్లు రాళ్లగుడం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, మనోహర్, బాలునాయక్, జైహింద్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, మీర్‌పేట్ కార్పొరేటర్ సిద్దాలా శ్రీశైలం, నాయకులు బి.గవర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పందులు వెంకటేష్ గౌడ్, బడంగ్ పేట్ మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, గట్టు బాలకృష్ణ, కీసరి యాదిరెడ్డి, సురేందర్ రెడ్డి, సుభాష్‌రెడ్డి, గెల్ల రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.



అభాగ్యులకు ఆయుష్మాన్ చారిటీ సేవలు భేష్

డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్



ఏ ఆధారం లేని అభాగ్యులకు అన్ని రకాలుగా ఆసరాగా ఉంటున్న ఆయుష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీ సేవలు అభినందనీయమని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 35వ డివిజన్ కార్పొరేటర్ జిల్లా సౌందర్య విజయ్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీ సహకారంతో ప్రశాంతి నగర్ పరిధిలోని వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆధారం లేకుండా ఉన్న పేద, బడుగు బలహీ న వర్గాల ప్రజలకు రూ.1500, నిత్యావసర సరుకులు అందజేయడం మంచి కార్యక్రమం అని తెలిపారు. దాదాపు 200 మందికి ప్రతినెల ఇవ్వడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ జిల్లా సౌందర్య విజయ్ పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడాన్ని అభినందించారు. అనంతరం వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు రూ.1500 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నందు, ఇంద్రావత్ రవి నాయక్, గజ్జల రాంచందర్, కోఆప్షన్ సభ్యులు రజాక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీప్ లాల్ చౌహాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అశోక్, ఆయుష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీ సభ్యులు శ్రీదేవి, ప్రమీల, శ్రీలత వివిధ కాలనీలవాసులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతుల్లో

భాషా పండితులకు అవకాశమివ్వాలి





నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో చేపట్టబోతున్న ఉపాధ్యాయ పదోన్నతులలో భాషా పండితులకు స్థానం కల్పించకపోవడం చాలా అన్యాయమని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఇశ్రాయేలు, కార్యదర్శి మహమ్మద్ అయూబ్ నిరసన వ్యక్తం చేశారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గ్రేడ్ 2 భాషా పండితుల పోస్టులను ఉన్నతీకరించకుండా ప్రభుత్వం తమను చిన్నచూపు చూస్తుందన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహాసభలలో పండితుల పోస్టులను ఉన్నతీకరిస్తామని హామీ ఇచ్చి జీవో కూడా విడుదల చేసినప్పటికీ నేటికీ భాషా పండితుల పోస్టులు ఉన్నతీకరణకు నోచుకోలేదన్నారు. అందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర పండిత ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి ఐక్య వేదిక పిలుపునందుకొని హైదరాబాద్ జిల్లాలోని భాషా పండితులందరూ 9,10 తరగతులకు బోధించడం బహిష్కరించారని తెలియజేశారు. దాదాపు రెండున్నర దశాబ్దాల నుండి పదోన్నతుల కోసం ఆశతో ఎదురుచూస్తున్న భాషా పండితులకు పదోన్నతులు ఇచ్చి ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శంకుస్థాపన రాయికి బీజేపీ నాయకుల క్షీరాభిషేకం

నవతెలంగాణ-హయత్ నగర్



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు- మన బడి' కార్యక్రమం కేవలం ఫొటోలకే పరిమితమైందని ప్రభుత్వ పాఠశాల పనితీరు మెరుగవ్వడంలో వెనకపడిపోయిందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం హయత్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను స్థానిక కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డితో కలిసి సందర్శించి రూ.70 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నాలుగేండ్ల క్రితం శంకుస్థాపన చేసిన రాయికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ తరగతి గదులు లేక పిల్లలు చెట్ల కిందనే విద్యను అభ్యసించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కేవలం మాటలతో ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. పేద విద్యార్థుల కోసం ప్రకటించిన కేజీ టు పీజీ ఉచిత విద్య కేవలం మ్యానిఫెస్టోలకే పరిమితమైందన్నారు. కనీస వసతులు లేక విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఒక్కసారి కూడా వచ్చి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి పాఠశాల భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డీఈవో ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. వారి వెంట రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలు నాగవాణి, బండారి భాస్కర్, నాంపల్లి రామేశ్వర్, గంగని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ నర్సింగరావుకు నివాళులు



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ గ్రామ వ్యవస్థాపకులు, మాజీ సర్పంచ్ స్వర్గీయ కారింగుల నర్సింగరావుగౌడ్ 24వ వర్ధంతి సందర్భంగా బాలాజీ నగర్‌లోని నర్సింగరావు విగ్రహానికి స్థానిక కార్పొరేటర్లు బీఆర్ఎస్ నాయకులతో కలసి డిప్యూటీ మేయర్‌రెడ్డిశెట్టి శ్రీనివాస్‌గుప్తా నివాళులు అర్పించారు. కార్పొరేటర్లు జమాల్పూర్ నవీన్ కుమార్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బాబు, బీఆర్ఎస్ నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన డివిజన్ అధ్యక్షులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ హనుమాన్ టెంపుల్ వెనక గల్లిలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి రోడ్డు సమస్యను తొలగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడపా శేషు, అడపా శేఖర్, పద్మజా రెడ్డి,



భద్రయ్య, ఏడుకొండలు, రాజు, కాశి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు ఆర్థిక సాయం



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయంతో మెరుగైన వైద్యం చేయించుకొని ఎంతో మంది పునర్జన్మను పొందారని రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద అమీర్‌పేట డివిజన్ బల్కంపేటకు చెందిన నరేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 2.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు పత్రాన్ని (ఎల్‌ఓసీ)ని నరేష్ కుటుంబ సభ్యులకు మంత్రి శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారితో కలిసి అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఒక భవన నిర్మాణదారుడి వద్ద పనిచేస్తున్న నరేష్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం మాజీ కార్పొరేటర్ శేషుకుమారి సహకారంతో మంత్రి శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ పరిస్థితిని విన్నవించారు. మంత్రి చొరవతో 2.50 లక్షల రూపాయలు మంజూరు కాగా నేడు నరేష్ తల్లి లక్ష్మమ్మ, భార్య రేఖకు అందజేశారు. తమకు ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేసిన మంత్రి శ్రీనివాస్ యాదవ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు
- రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్. చౌహాన్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ అన్నారు. శుక్రవారం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ పరిసర ప్రాంతాలను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సాధారణ భక్తులకు ఈసారి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతోపాటు అంబులెన్సును కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలియజేశారు. భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. షీ టీం బృందాలు కూడా మహిళా భక్తుల రక్షణ కోసం విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. భక్తులు పోలీసు వారికి సహకరించాలని, సంతోషంగా దేవుడి దర్శనం చేసుకోవాలని ఆకాంక్షించారు. మల్కాజ్‌గిరి డీసిపి డి.జానకి ఐ.పి.ఎస్, కీసర ఇన్స్‌పెక్టర్, ఇతర అధికారులు మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ తటకం రమేష్ శర్మ డీసీపీ జానకి ధరవత్, ఏసీపీ రష్మీ పెరమాల్, సీఐ రఘువీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కీసర పోలీసు స్టేషన్లను కమిషనర్ సందర్శించారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటోన్మెంట్ ఐదవ వార్డ్‌లోని కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డా.వెంకట్‌తో కలిసి తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.విశాల్, ఎస్‌పీహెచ్‌ఓ డా.రాజకుమారి, డా.శ్రీలక్ష్మీ, బస్తీ ప్రెసిడెంట్ కొంపల్లి దాసు, నర్సింగ్, అనిల్, శివ, రవి, సుధాకర్, మహంకాళి షర్వీన్ ఇంకా ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంతర్థం అనేది ఉండకుండా ఉండేందుకు గాను అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను కూడా ఈ కార్యక్రమం ద్వారా చేపడుతున్నారని వివరించారు అలాగే కంటోన్మెంట్లోని సంజీవయ్య అవి సెక్షన్‌లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే కంటిన్యూ భర్తీ దౌఖానాలు ఏర్పడ్డాయని, అంతక ముందు ఎలాంటి కనివిని ఎరగలేదని చెప్పారు.

పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

మల్కాజిగిరి-నవతెలంగాణ

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు లేదా ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారంనాడు మునిసిపల్ కార్యాలయం ముందు వేలాది మంది ప్రజలతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సీఐటీయూ మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముస్తాల కృపాసాగర్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి నర్సింగ్ రావ్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఆల్రెడీ నిర్మించిన ఇండ్లు లబ్దిదారులకు కేటాయించకపోవటం వల్ల తలుపులు, కిటికీలు దొంగతనం జరుగుతున్నాయని, గోడలు పగిలిపోతూ పెచ్చులూడుతున్నాయి. ఇప్పటి వరకు కేటాయించకపోవటం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ, జాప్యం జరిగితే ఊరుకునేది లేదు అని ప్రజా సంఘాల ఐక్య వేదిక హెచ్చరిక చేసింది. ఫిబ్రవరి 9వ తేదీ న ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమంలో అందరూ తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు రాజ్యలక్ష్మీ ఐద్వానాయకులు నాయకులు షాహిన్, బీసీడబ్ల్యు నాయకులు యాదగిరి, సరోజ, అనసూయ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజుకి వినతిపత్రం సమర్పించింది. కమిషనర్ సానుకూలంగా స్పందించిపై అధికారులకు రాసి పంపిస్తాను అని చెప్పారు.

కాప్రా : తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాప్రా మున్సిపల్ ఆఫీసు వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా పట్నం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు హాజరై మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో నిరుపేదలైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉచితంగా కేటాయిస్తామని వాగ్దానం చేశారని, ఇప్పటికీ 9 సంవత్సరాలు అవుతున్నా ఏ ఒక్కరికీ ఇల్లు కేటాయించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు ,నాయకులు పి.వెంకట పి.గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ ఎన్.శ్రీనివాస్, డబుల్ బెడ్‌రూమ్ దరఖాస్తుదారులు, నాయకులు ఎస్.నాగిరెడ్డి,శ్రీనివాసరెడ్డి సఫియా, నూర్జహాన్, సుహాసిని, రమ, మమత, కవిత, లక్ష్మి తదితరులు హాజరైనారు.

ప్రజా సంఘాల పోరాట వేదిక

కుత్బుల్లాపూర్ : అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు ఎండి.సలీం, పి.అంజయ్య, ఆర్.స్వాతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే పేదలందరికీ ఇండ్లు, ఇళ్లస్థలాలు, డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, లేని ఎడల ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలతో కలిసి ఆక్రమిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రేణుకకి ఇవ్వడం జరిగింది. ఈ







కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు ఎస్.కె బురాన్, ముక్తార్, శ్రీనివాస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని, ఇండ్ల స్థలాలు ఉన్న పేదలకు రూ.5లక్షలు ఇండ్లు కట్టుకోవడానికి కేటాయించాలని జీవో నెంబర్ 58, 59 కొరకు అప్లై చేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని సీఐటియు కూకట్‌పల్లి మండల కార్యదర్శి కె.కృష్ణా నాయక్, పట్నం కార్యదర్శి ఎం.శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజాసంఘాల పోరాట కమిటీ పిలుపులో భాగంగా బాలానగర్ మండలం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా తక్షణమే వారికి త్వరగా సర్వేలను పూర్తి చేసి ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎన్ బాలపీరు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు జే.శివకుమార్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, ఆవాజ్ కూకట్‌పల్లి కమిటీ కార్యదర్శి ఫయాజ్, సీఐటీయు మండల నాయకులు ధర్మారావు, నరసింహ, ప్రమీలమ్మ, గంగాదేవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని ప్రజా సంఘాల పోరాట కమిటీ సభ్యులు కూకట్‌పల్లి మండల కేంద్రం వద్ద ధర్నా చేశారు. అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం తక్షణమే వారికి త్వరగా సర్వేలను పూర్తి చేసి ఇళ్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్నం కార్యదర్శి ఎం శంకర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్ బాల పేరు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు జే శివకుమార్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రంగారెడ్డి ఆవాజ్, కూకట్ పల్లి కమిటీ కార్యదర్శి ఫయాజ్, సీఐటీయూ మండల నాయకులు ధర్మారావు, నరసింహ, ప్రమీలమ్మ, గంగాదేవి, రాములు తదితరులు పాల్గొన్నారు.





ఆదివాసీ విద్యార్థి యలగల సందీప్‌కు ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ-ఓయూ



ఓయూ సైన్స్ కళాశాల, భౌతిక శాస్త్రం విభాగంలో "కొత్త అయస్కాంత పదార్థం తయారు చేయడం, వాటి లక్షణాలని పరిశీలించుట" అనే అంశం పరిశోధన గ్రంథాన్ని విభాగం ఆచార్యులు డా.వి.నాథనియల్ పర్యవేక్షణలో (గైడ్), పూర్తి చేశారు. దీనితో ఆయనకు ఓయూ డాక్టరేట్ ప్రధానం చేసినట్టు ఓయూ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందీప్ భద్రాద్రి జిల్లా, రామనుజపురంలో పేద కుటుంబంలో జన్మించారు. ఇలా అంచెలు అంచెలుగా ఎదిగి ఓయూ పీహెచ్డీ పూర్తి చేయడం పట్ల భౌతిక శాస్త్రం అధ్యాపకులు, విద్యార్థులు, ఆదివాసీ సంఘాలు, గ్రామస్తులు అభినందించారు.

కల్లు గీతకు గుండు సున్నా చూపిన సర్కార్

నవతెలంగాణ-ముషీరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్‌లో కల్లు గీతకు గుండు సున్నానే చూపించిందని తెలంగాణ గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్నగౌడ్ అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 9 బడ్జెట్‌లలో ఒక్కపైసా కూడా కేటాయించలేదన్నారు. 40 లక్షల మంది గౌడ జనాభాలో కల్లు గీత వృత్తిపైన ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా పది లక్షల మంది జీవిస్తున్నారనీ, వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి గౌడల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళిక ద్వారా అత్యధిక నిధులు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు.

అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లివ్వాలి

- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య
- హిమాయత్‌నగర్, ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరాహార దీక్ష
- వినతిపత్రాలు అందజేత

నవతెలంగాణ-ముషీరాబాద్

అర్హులైన ప్రజలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ప్రతి కుటుంబానికీ రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పూర్తి అయిన ఇండ్లు నెర్రెలు వాస్తున్నా, వాటి గోళ్ళాలు ఊడిపోతున్నా అర్హులైన పేదలకు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఇల్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూంల సాధనకు ఈ నెల 9వ తేదీన ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర నాయకులు ఎం. దశరథ్, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ ఐత విజయ్ కుమార్, ఐద్వా నగర కార్యదర్శి ఎ.పద్మ, మత్స్యకార సంఘం నగర కార్యదర్శి శ్రీరాములు, సీఐటీయూ సహాయ కార్యదర్శి పి.విమల, సీఐటీయూ నాయకులు పుల్లారావు ఆవాజ్, నాయకులు పాషా, తదితరులు పాల్గొన్నారు.

ధూల్‌పేట్ : పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించి ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఆర్. వెంకటేష్, ఐద్వా సౌత్ జిల్లా కార్యదర్శి శశికళ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలనీ, కొత్తగా ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించాలన్నారు.



సొంత జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ఆసిఫ్‌నగర్ మండల పరిధిలోని వివిధ బస్తీల్లో 8 ఏండ్లుగా వేలాది మంది పేదలు డబల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఉన్నారన్నారి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులైన వారికి వెంటనే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇంకా చాలా మంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాని వారు ఉన్నారనీ, వారికి కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. సొంత జాగా ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షల ఆర్థిక



సహాయం అందజేయాలనీ, నగరంలోని ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మాణం చేసుకున్న వారికి జీవో 58 ప్రకారం వారు నివసిస్తున్న స్థలాలను రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లలో వికలాంగులకు 5శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. దీక్ష అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సౌత్ జిల్లా కార్యదర్శి కల్యాణ్, సీఐటీయూ నాంపల్లి జోన్ నాయకులు బ్రోజి శంకర్, ఎన్పీఆర్డీ నాయకులు కుమార్, సత్యనారాయణ,



రాజు మహిళా సంఘం నాయకులు రజియా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట : అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూం ఇండ్లు వెంటనే ఇవ్వాలని అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తుందన్నారు. 9 ఏండ్లుగా అమలు కానీ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 9 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం కేవలం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే పరిశీలిస్తామని అనడం అన్యాయం అన్నారు. నగరంలో నిర్మించి రెడీగా ఉన్న లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లను ఉగాదిలోపు లబ్దిదారులను గుర్తించి వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం అమలు చేస్తున్న ఆవాస్ యోజన పథకం కింద పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉన్నా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. అనంతరం తహసీల్దార్ లలితకు వినతిపత్రం అందజేశారు. ఇండ్ల సమస్యను త్వరలో పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులను గుర్తించి లక్షల మందితో ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్, అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు, జోన్ నాయకులు డీఎల్ మోహన్, ధనరాజ్ సుబ్బారావు, రైస్, సహదేవ్, భూషణం, వినోద, వీర్య, శ్రీనివాస్, గోపి, రాములు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు ఇంత అన్యాయమా..?

- రూ.45 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు రూ.2 వేల కోట్లేనా..?
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట



కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం కాచిగూడలో అభినందన్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో కలిసి మాట్లాడారు. రూ.45 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే కేటాయించి అన్యాయం చేశారన్నారు. గతంలో ప్రధాని, కేంద్రమంత్రులను బీసీ సంఘాల నాయకులు కలిసి బీసీలకు రూ.2లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరగా పెంచుతామని హామీని ఇచ్చినట్టు తెలిపారు. రూ.2వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే, 75 కోట్ల మంది బీసీలకు ఎంత వస్తుందని ప్రశ్నించారు. 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి రూ.2వేల కోట్లు పంచితే ప్రతి రాష్ట్రానికీ రూ.50 కోట్లు కూడా రావన్నారు. దీన్ని బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి అవలంభిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల కింద కేంద్ర విద్యా సంస్థల్లో అడ్మిషన్లు పొందిన ప్రత్యేకంగా ఐఐటీ, ఐఐఎం చదివే విద్యార్థుల ఫీజులు పెద్దమొత్తంలో రూ.లక్షా 40 వేల నుంచి రూ.ఒక లక్షా 80 ఉందనీ, రిజర్వేషన్ల కింద సీటు పొందిన బీసీ విద్యార్థులు ఇంత పెద్ద మొత్తంలో ఫీజులు ఎలా కడతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ సంక్షేమానికి ప్రతి రాష్ట్రం రూ.5 వేల నుంచి రూ.30 వేల కోట్ల వరకు బడ్జెట్ కేటాయిస్తూ ఉంటే కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికీ రూ.35 కోట్లు కేటాయించడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ పథకాల మంజూరుకు 80 శాతం గ్రాంటు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే బీసీ పథకాల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి గ్రాంటు లేదా ఎలాంటి ఇతర సహాయం ఇవ్వడం లేదన్నారు. కుల వృత్తుల ఆధునీకరణకు బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయడం లేదన్నారు. జాతీయ బీసీ కార్పొరేషన్ కేంద్ర రుణాలు ఇవ్వడం ఆపేశారని చెప్పారు. జాతీయ బీసీ కార్పొరేషన్ కింద బీసీలకు కుల వృత్తుల స్థానంలో ప్రత్యామ్నాయ ఉపాధి కింద స్వయం ఉపాది పథకాలకు రూ.లక్ష, రూ.2 లక్షల రుణాలు ఇవ్వడానికి మందుకు రాని కేంద్రం బడా కంపెనీలకు, పారిశ్రామిక వేత్తలకు రూ.12 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసినట్టు గుర్తు చేశారు. కేంద్రానికి పేదలకు రుణాలు ఇవ్వడానికి చేతులు రావడం లేదన్నారు. రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు కుమ్మక్కై రూ.వేల కోట్ల రుణాలు తీసుకుని బ్యాంకులకు ఎగవేస్తూ ప్రభుత్వాలు, ప్రజలను నిండా ముంచుతున్నారన్నారు. బ్యాంకులలో జరిగే పూర్తి మోసాలు ఇంకా చాలా భయటకు రావడం లేదన్నారు. రాజకీయ నాయకులు పారిశ్రామికవేత్తల అవతారమెత్తి బ్యాంకుల నుంచి రూ.వేల కోట్ల రుణాలు తీసుకుని తిరిగి చెల్లించకుండా మాఫీ చేసుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తుంటే పార్లమెంటులో 96 మంది బీసీ సభ్యులు, 36 రాజకీయ పార్టీలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. ప్రధానమంత్రి బీసీ వర్గానికి చెందిన వారే ఉన్నారు.. కానీ బీసీల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించడం లేదన్నారు. పేదవారైన బీసీలు అభివృద్ధి చెందాలంటే బడ్జెట్ కేటాయించకుండా, స్కీములు పెట్టకుండా ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. "ప్రధానమంత్రి బీసీ మోడీ" బొమ్మ చూపి బీసీ ఓట్లు వేయించుకుని బీజేపీ బీసీలకు మొండిచేయి చూపుతున్నారన్నారు. బీజేపీ, కేంద్రం తన బీసీల వ్యతిరేక వైఖరి మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం. బీసీలకు రివైజ్డ్ బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు కేటాయించాలనీ, లేకపోతే తిరుగుబాటు తప్పదన్నారు.

సిటీ కాలేజీలో గ్రూప్ 2 ఉచిత శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన అభ్యర్థుల్లో ఎంపిక చేసిన 100 మందికి సిటీ కళాశాల సెంటర్‌లో ఉచితంగా శిక్షణ కల్పిస్తున్నామని డైరెక్టర్ అలోక్ కుమార్ అన్నారు. సిటీ కళాశాలలో గ్రూప్ - 2 శిక్షణ ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సిటీ కళాశాలలో గ్రూప్ 1 ప్రిలిమ్స్, కానిస్టేబుల్, ఎస్సై ఉచిత శిక్షణ అందిస్తున్న బీసీ స్టడీ సర్కిల్ గ్రూప్ - 2 శిక్షణ కూడా ప్రారంభించిందన్నారు. ఈ సెంటర్ నుంచి గ్రూప్ 1 మెయిన్స్ కి ఎంపికైన అభ్యర్థులు ఉస్మానియాలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థుల క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులకి తమ కళాశాల అధ్యాపకుల సేవలు, గ్రంథాలయ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి.బాలభాస్కర్ తెలిపారు. స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ బాలకృష్ణ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిటీ కాలేజీ కెరీర్ గైడెన్స్ విభాగం కన్వీనర్ డాక్టర్.పద్మ అనూరాధ, డాక్టర్ యాదయ్య, డాక్టర్.జె.నీరజ, డాక్టర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

మూసీ పరివాహక ప్రాంతాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి : కార్పొరేటర్

నవతెలంగాణ-అంబర్‌పేట



మూసీ పరివాహక ప్రాంతాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని గోల్నాక కార్పొరేటర్ దుసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని న్యూ తులసిరామ్ నగర్ బఫర్ జోన్‌లో చెత్త పేరుకుపోవడంతో ఇండ్లల్లోకి పాములు వస్తున్నాయని బస్తీవాసులు కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం స్పందించిన కార్పొరేటర్ బఫర్ జోన్ లోని మూడు ఎకరాల్లో కార్పొరేటర్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంతంలో కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా దురాక్రమలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో మంత్రులు కేటీఆర్, హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లామనీ, మూసీ పరివాహక ప్రాంతాన్ని సుందరీకరణ చేసి ఫంక్షన్ హాల్, వాకింగ్ ట్రాక్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు త్వరలో గోల్నాక డివిజన్‌లో పర్యటించి సుందరీకరణ పనులతో పాటు ఫంక్షన్ హాల్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్టు తెలిపారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



- రూ.కనీస వేతనం రూ.24 వేలివ్వాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర సమితి డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పురపాలక సంఘాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, వారికి కనీస వేతనాల చట్టం అనుసరిస్తూ కనీస వేతనం రూ.24 వేలుగా చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.బాల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నేటికి జీఓ 4 ప్రకారం కార్మికులకు అనేక మున్సిపాల్టీలలో 11వ పీఆర్సీ విడుదలై సుమారు రెండేండ్లు గడుస్తున్నా ఏరియర్స్ చెల్లించలేదనీ, మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ఏరియర్స్ చెల్లించని మున్సిపాల్టీలపై చర్యలు తీసుకుని మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, పురపాలక సంఘాలు కార్పొరేషన్లలో చాలీచాలని వేతనాలు పొందుతున్న మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలనీ, స్థానిక సంస్థల నుంచి కార్మికులకు జీతాలు చెల్లించే విధానం రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వి.యస్.బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు సమస్యల పరిష్కారం కోసం కార్మిక కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనీ, వెంటనే వారికి ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు అందించాలనీ, పీఎఫ్ చెల్లింపులు సక్రమంగా జరిపించాలనీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో, పురపాలక సంఘాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలనీ, ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కరించాలనీ, లేకపోతే రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. నిరవధిక ఆందోళనలకు సైతం సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.ప్రేమ్ పావని, ఎం.నరసింహ, కార్మిక సంఘం అధ్యక్షులు యేసు రత్నం, ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వెంకటయ్య, కె.రవిచంద్ర, కె.జయచంద్ర, పి.నర్సింగరావు, కోశాధికారి బొడ్డుపల్లి కిషన్, రాష్ట్ర సమితి సభ్యులు మార్టిన్, వి.జయపాల్ రెడ్డి, సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.యన్.శేఖర్, చర్లపల్లి రాములు, నాయకులు లక్ష్మమ్మ, సుశీల, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, భూమేష్, సతీష్, టి.ఆనంద్, సాయిలు, నర్సమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వరుసగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత ప్రభుత్వాలు రూపొందించిన మాస్టర్ ప్లాన్ 2031 నివేదికను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముషీరాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి కోరారు. ఆజామాబాద్ ఇండస్ట్రీయల్ ఏరియాలో గురువారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం ఘటనా స్థలాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2031 మాస్టర్ ప్లాన్ ప్రకారం నగరంలో జనావాసాల మధ్యనున్న పరిశ్రమలను 2004లో శివారు ప్రాంతాలకు తరలించినట్టు తెలిపారు. లీజు పేరుతో విలువైన ప్రభుత్వ స్థలాలను సొంతం చేసుకోవడానికి కొందరు యత్నిస్తున్నట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఫైర్ శాఖలలో నిబంధనలు అమలు కావడం లేదన్నారు. ముఖ్యంగా మున్సిపల్ శాఖ నిద్ర పోతోందన్నారు. విశాలమైన స్థలాలున్న హైదరాబాద్‌లో 42 అంతస్తుల భవనాలు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రాణిగంజ్, ఆజామాబాద్, నూతన సచివాలయంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని రాజకీయ పార్టీలు, ఎన్జీవో, పర్యావరణ వేత్తలు, సైంటిస్టులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌తో ఫోన్‌లో మాట్లాడి నివాస ప్రాంతాల్లోని పరిశ్రమలను తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కన్నా డానియేల్, రామకృష్ణ, ఎస్సీ సెల్ చైర్మన్ రాజు, జగన్, లింగం గుప్తా, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.





ఓయూ స్టూడెంట్స్ ఎజెండా అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఓయూ

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఓయూ స్టూడెంట్స్ ఎజెండా అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఓయూ కమిటీ అధ్వర్యంలో శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఎన్‌సీసీ గేటు వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. వందలాది విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకుని, తమ డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీఎస‌యూ ఓయూ నాయకులు ఎస్.నాగేశ్వర రావు, ఎన్.సుమంత్, కె.స్వాతి మాట్లాడుతూ నేటి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాడిన ఓయూ విద్యార్థుల అభివధి నిధులు కేటాయించాలని కోరారు. ఓయూలో పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు విద్యా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని నూతన విద్యా ప్రోత్సాహక పదకాలైన ఉచిత మెస్ వసతి, ఫెలోషిప్ వసతి, ఆరోగ్య భద్రత వంటి వసతులు ప్రారంభించాలన్నారు. 8 ఏండ్లపాటు తెలంగాణ పాలనలో ఓయూలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూ స్టూడెంట్స్ ఎజెండాలోని ప్రధాన అంశాలను విద్యార్థులు ఉపయుక్తంగా ఉంటాయనీ, వీటిని పరిష్కరించడం ద్వారా నాణ్యమైన మానవ వనరులు అభివృద్ధి సాధ్యమన్నారు. తక్షణమే ఓయూ స్టూడెంట్స్ ఎజెండా అమలుకు రాష్ట్ర అసెంబ్లీలో చర్చ చేసి, నిధులు కేటాయించాలనీ, లేనియెడల రాబోయే రోజుల్లో విద్యార్థుల ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఓయూ నాయకులు వెంకటేష్, భువన, ప్రశాంత్, నరేష్, సాయి, శివారెడ్డి, వినీల్, సంపత్, స్నేహ, మనోహర్, నివేదిత, స్వర్ణలత, అశోక్, శ్రీవాణి, భవాని, శశాంక్, చందు, మారుతి, నరేష్, చంద్రప్రకాష్, వనిత, పరమేష్, సుమన్, మణికంఠ, ఆర్తి, నవీన్,ఫిరోజ్ పాల్గొన్నారు.

కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌పై అవగాహన

నవతెలంగాణ-ఓయూ



యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రొ. సరస్వతమ్మ నేతృత్వంలో సీనియర్ అధ్యాపకులు సీఎఎస్‌పై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. సీఎఎస్‌కు అర్హతలు, దరఖాస్తు చేసుకునే విధానం, పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొ.వి.అప్పారావు, ప్రొ.సి.గణేష్, ప్రొ.కరుణసాగర్, ప్రొ.చంద్రశేఖర్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి.మల్లేశం, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, డా.సీహెచ్ శ్రీనివాస్, పరేష్ ప్రసాద్ (ది అర్ అకాడమిక్), ఇతర అధ్యాపకులు హాజరయ్యారు.

ఎంపీ కృష్ణయ్యతో కేంద్ర మంత్రి రాందాస్ అథావలే భేటీ



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర సామాజికశాఖ మంత్రి రాందాస్ అథావలే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను శుక్రవారం రాత్రి విద్యానగర్ లోని బీసీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఆర్.కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం అంటేనే చారిత్రాత్మక పోరాటాలకు నిలయంగా అభివర్ణించారు. ఆర్.కృష్ణయ్య ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. కృష్ణయ్యను రాజ్యసభ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియమించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించారని తెలిపారు. ఆర్.కృష్ణయ్య అభ్యర్థన మేరకు బీసీలకు అదనపు బడ్జెట్ కేటాయించడానికి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. భవిష్యత్తులో ఆర్.కృష్ణయ్య చేసే ప్రతి ఉద్యమానికీ తన పూర్తి మద్దతు ఉంటుందని హామీనిచ్చారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రమంత్రి రాందాస్ అథావలే ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో కూడా అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. బీసీలకు అదనపు బడ్జెట్ కేటాయించడానికి తన వంతుగా కృషి చేస్తానని హామీనివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్, బార్క కృష్ణ, భూపేష్ సాగర్, అనంతయ్య, వేముల రామకృష్ణ, భాస్కర్ ప్రజాపతి, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంద నవీన్, పొడపంగి నాగరాజు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని కోరారు. విశ్వవిద్యాలయాలకు సరిపడా నిధులు కేటాయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థి మెస్ చార్జీలను పెంచాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు మందుల సైదులు, కార్యవర్గ సభ్యులు ధరణి పాల్గొన్నారు.

ఓరియంటేషన్ కార్యక్రమం

నవతెలంగాణ-ఓయూ

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సైఫాబాద్, ఉస్మానియా యూనివర్సిటీలో శుక్రవారం ప్రిన్సిపాల్ ప్రొ.జె.లక్ష్మణ్ నాయక్ అధ్వర్యంలో అధ్యాపకులందరికీ "నాగరికతకు రక్షకులుగా ఉపాధ్యాయులు" అనే అంశంపై ఫ్యాకల్టీ ఓరియంటేషన్ ప్రోగ్రాం, యూజీ, పీజీ విద్యార్థులకు "యూత్ ఇన్ నేషన్ బిల్డింగ్" పై నిర్వహించారు. ఈ ఉపన్యాస కార్యక్రమంలో కల్నల్ డాక్టర్ వీఆర్కే ప్రసాద్ (రిటైర్డ్,) ఛాన్స్‌లర్, ఐసీఎఫ్ఎఐ విశ్వవిద్యాలయం, నాగాలాండ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. సైఫాబాద్ కళాశాలలో తొలిసారిగా ప్రిన్సిపాల్ అధ్యాపకుల ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.



వైద్య సిబ్బందికి సీఎస్ అభినందనలు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సచివాలయంలో పది రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక కంటి వెలుగు శిబిరంలో మొత్తం 1,240 మందికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు, వైద్య సిబ్బందిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం అభినందించారు. హైదరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో 19 మంది వైద్య బృందం జనవరి 23 నుంచి శిబిరం నిర్వహించారు. మొత్తం 1,240 మంది అధికారులు, ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించినట్టు డాక్టర్లు ఎం.మనోజ్ రెడ్డి, పద్మజ తెలిపారు. వీరిలో 550 మందికి రీడింగ్ గ్లాసెస్, 404 మందికి కండ్లద్దాల కోసం రెఫర్ చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దీప్తి ప్రియాంక, మాధురి, గాయత్రి, శైలజ, దాసిరెడ్డి, అలేఖ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



సమ్మక్క సారక్కను దర్శించుకున్న కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ లో అత్యంత పేరెన్నికగన్న సమ్మక్క సారక్క అమ్మవార్లని శుక్రవారం నేరేడ్మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్త పల్లి మీనా ఉపేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా మా సీఎం కేసీఆర్ పైనా, బీఆర్ఎస్ పార్టీ మీద ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా అమ్మవారి దయతో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వం లో నేరేడ్ మెట్ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఆల్విన్ కాలనీ తులసి నగర్‌కు చెందిన శారదమ్మ (74) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా రూపాయలు 5 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, రమేష్, దాశరద్, సతీష్ తదితరులు ఉన్నారు.



ప్రజలకు మౌలిక వసతుల కల్పించేలా కృషి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ, కేపీహెచ్‌బి :

ప్రజలకు మౌలిక వసతుల కల్పించేలా కృషి చేస్తానని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్బి డివిజన్ పరిధిలో ఇటీవల శంకుస్థాపన చేసిన పార్కు పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి సెంటర్ పార్క్ వద్ద జరుగుతున్న పనులను , రమ్య గ్రౌండ్ వద్ద అభివృద్ధి పనులు జరుగుతున్న మూడు పార్కులను, 9వ ఫేజ్ లోని ఇండోర్ షటిల్ కోర్ట్, మలేషియన్ టౌన్షిప్ వద్ద డి మార్ట్ వెనకాల ఉన్న పార్క్ పనులను, క్రికెట్ మైదానం కొరకు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం భువన విజయం గ్రౌండ్ లోని ఇండోర్ షటిల్ కోర్ట్ వద్ద అక్కడ క్రీడల్లో పాల్గొన్న ప్రజలను సౌకర్యాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు, టాయిలెట్స్ అలాగే ప్రహరీ గోడలు ఎత్తు పెంచాల్సిందిగా ఆదేశించారు. యువతకు క్రికెట్ ఆడుకునేటట్లు తగిన ఏర్పాట్లు చేసి త్వరగా వారికి అందించాలన్నారు. పక్కనున్న ఖాళీ స్థలాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. పార్కుల్లో మౌలిక వసతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో కూడా ఇబ్బంది కలగకుండా విద్యుత్ స్తంభాల నియమించి మంచినీరుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డి ఈ ఆనంద్, ఏఈ సాయి ప్రసాద్ పాల్గొన్నారు.



డ్రయినేజీ నిర్మాణ పనుల పరిశీలన

కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ అవంతి నగర్‌లో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు ఏరకంగా నిర్మిస్తున్నారని పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ మహేందర్ కోడిచెర్ల, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని, పనులు ఆలస్యమైతే ఉపేక్షించేది లేదని, నాణ్యత లోపం కలగకుండా పనులు చేయాలని లేనిపక్షంలో కాంట్రాక్టర్ పై ,అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, కాలనీ వాసులు అప్రమత్తమై మీ ఇంటి నుండి డ్రైనేజీ లైన్ వెళుతున్నప్పుడు మీకు అనుగుణంగా డ్రైనేజీ లైన్ నిర్మించుకోవాలని, పనులలో నాణ్యతపై మీకు సందేహం ఉంటే మాకు తెలుపాలని, లేదా నిర్మాణా స్థలంలో సంబంధిత అధికారులకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్ కాలనీ అధ్యక్షులు రాఘవేంద్ర , ఎర్ర స్వామి , రమేష్ నాయర్ శోభా రాజన్ . నర్సింహా, అనిల్ , శ్రీకాంత్ , యోగేష్ , వెంకట్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కళాతపస్వి దర్శకులు కె.విశ్వనాథ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో కళాతపస్వి దర్శకులు కె.విశ్వనాథ్ సంతాప సభ నిర్వహించారు. పట్నం సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి డిజి.నరసింహారావు, ప్రపంచ శాంతి సంఘం నాయకులు పి ఎస్ ఎన్ మూర్తి కే విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంతాప సభకు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. పట్నం సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి డిజి.నరసింహారావు మాట్లాడుతూ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అనేక ఉత్తమ సినిమాలకు దర్శకత్వం వహించి తెలుగు సినిమారంగానికి ఎనలేని సేవ చేసిన కె.విశ్వనాథ్ ఎంతో మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఎన్నో అభ్యుదయ చిత్రాలను దర్శకత్వం వహించి అందరిని మెప్పించడం జరిగింది అని చెప్పారు. వారి లేని లోటు తెలుగు పరిశ్రమకే కాక ప్రజాస్వామ్యవాదులందరికీ ఎంతో తీరనిలోటని అన్నారు.ప్రపంచ శాంతి సంఘం నగర నాయకులు పి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ వితంతు వివాహాలు ప్రోత్సహించుతూ కులాలకతీతంగాను ప్రజాస్వామ్య పద్ధతుల్లో సాంస్కృతిక విలువలను రక్షించుతూ అనేక చిత్రాలను తీసి నూతన వరబడిన సృష్టించారని చెప్పారు. కమలహాసన్, చిరంజీవులకు వారి నటన విశ్వతికి ఎంతో వన్నెతెచ్చారని అనేకమంది దర్శకులకు, నటులకు, సాంకేతిక వర్గాలకు గురువుగా నిలిచారని చెప్పారు. అంతేకాకుండా నటనలోనూ నూతన పోకడలు చూపించారని చెప్పారు. అంతేకాకుండా తాను రచయితగా కూడా వెలుగొందారని అన్నారు. చిత్ర సీమ ఉన్నంతవరకు వారి పేర్లు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని చెప్పారు. అనంతరం స్ఫూర్తి గ్రూప్ సభ్యులు సురేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగుతనాన్ని ప్రపంచానికి అత్యున్నతంగా చూపించారని వారి ఎల్లప్పుడూ తెలుగువారి గుండెల్లో ఉంటారని అన్నారు. సభ అనంతరం సభికులందరూ చిత్రపటానికి పుష్పగుచ్ఛాల నుంచి నివాళి అర్పించారు. సంతాప సభలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ, ప్రముఖ రచయిత పిబి చారి , ట్రేడ్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్ , ఉనికృష్ణన్, ఎన్.శ్రీనివాస్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



ప్రగతి పథంలోకి మారుస్తా

జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణాలోనే జవహరనగర్ కార్పొరేషన్‌ను ప్రగతిపథంతో పాటు మోడల్ సిటీ మారుస్తానని మేయర్ మేకల కావ్య అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ శాంతి నగర్, ఆనందర్‌నగర్ కాలనీ లో మేయర్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ కార్పొరేషన్ అంతటా భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు పూర్తికావొచ్చాయని, సమస్యలు లేని జవహర్ నగర్ గా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్ రూపురేఖలు మారిపోయాయని, జవహర్ నగర్‌ను మరింత అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, మహిళ నాయకురాలు స్వప్న, మైనార్టీ నాయకులు మతిన్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



Form No.2 Summons for Settlement of Issues (Order V Rules 3 & 5)

IN THE COURT OF THE JUNIOR CIVIL JUGDE,CHEVELLA AT RANGAREDDY DISTRTICT

O.S. No. 207 OF 2021

BETWEEN

Mohd. Mansoor Ali Khan ..PLAINTIFF

AND

Dr. Vijay Dixit AND 15 OTHERS ...DEFENDANTS

To

D-1
Mr. Dr. Vijay Dikshit S/o Shri Shrish Chandra Dikshit, aged about 43 years, Occ. Doctor, R/o Plot No.391, Road No.22, Jubilee Hills, Hyderabad-500033 TS..

D-8
Mr. Shri Elitam Pandu S/o Shri E. Lacchaiah, aged about 68 years, Occ. Agriculturist, R/o Mirzaguda, Janwada Village, Shankarpally Mandal, RR District TS.

D-9
Shri Elitam Srisailam S/o Shri E. Pandu, aged about 43 years, Occ. Agriculture, R/o Mirzaguda, Janwada Village, Shankarpally Mandal, RR District.

Whereas the above named plaintiffs filed suit for Declaration and mandatory injunctions against the defendants. The said suit is coming for your appearance and it is posted on 01/03/2023 at 10:30 Hrs.You are hereby ordered to appear in this court in Person or duly appointed advocate on the date and time stated above. Failing which, the suit will be heard and determined set ex-parte.

(BY ORDER OF THE COURT)
COUNSEL FOR PLAINTIFF

R.A. ACHUTHANAND, Advocate
B.Com (Hons) MBA. LL.B.
H.No.1-1-651/7/1, Gandhi Nagar, HYDERABAD - 500 080
Phone No.040-27613027, 27608260

ఘనంగా అనిల్ కిశోర్ గౌడ్ జన్మదిన వేడుక

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ వెంకటాపురం డివిజన్ అధ్యక్షుడు అనిల్ కిశోర్ గౌడ్ తన జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. సుభాష్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్, నాయకులు కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి పూలబొకే, శాలువలతో ఘనంగా సత్కరించి, ఆయన చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తాన న్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమల చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వాడవాడలా విస్తృతంగా ప్రచారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి అధికార ప్రతినిధి జీ ఎన్ వీ సతీష్ కుమార్, సర్కిల్ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, మీడియా చైర్మన్ గుండా నిరంజన్ ,వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు తులసీ సురేష్ ,నాయకులు గోపి కృష్ణ, బాలకృష్ణ పాల్గొన్నారు



ఘనంగా నక్క ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మేడ్చల్ జిల్లా లోని బీఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున్న తరలివచ్చి కేక్ కట్ చేయించి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ నాపై అభిమనంతో పెద్ద ఎత్తున్న తరలివచ్చిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజల ఆశీస్సులు ఎల్లపుడు ఇలాగే ఉండాలన్నారు. కీసర మండలం నుండి చీర్యాల, నాగారం, దమ్మాయిగూడా, రాంపల్లి నుండి నక్క ప్రభాకర్ గౌడ్ అభిమానులు పెద్ద ఎత్తున్న తరలివచ్చి గజ మలతో సత్కరించారు.కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు శివలింగల శ్రీనివాస్ గౌడ్ ,రామరం నర్సింహ్మ గౌడ్, డి.ప్రసాద్ గౌడ్, పి.శ్రీనివాస్, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అమోయ్ కుమార్

కలెక్టర్‌కు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా అమోయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం శామీర్‌పేట్‌లోని జిల్లా కలెక్టరేట్ ఆఫీసుకు చేరుకొని కలెక్టరేట్ ఛాంబర్లో బాధ్యతలను స్వీకరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఇప్పటి వరకు విధులు నిర్వహించిన హరీశ్ రంగారెడ్డి కలెక్టర్‌గా బదిలీ కాగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అమోయ్‌కుమార్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులుజారీ చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌కు చేరుకున్న అమోయ్ కుమార్‌కు జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాలు అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్లో అమోయ్ కుమార్ సంతకం చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్‌గా వచ్చిన అమోయ్ కుమార్‌ను ఆయా శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.



LOST OF DOCUMENT

That the general public is here by informed that my client **Guduru Vijay Kumar S/O G. Srinivas** Resident of Plot No.12, Subhodhaya Colony Near KPHB, Hyderabad.Has lost the Original sale deed situated at village Gagularamarum, Sri Ram Nagar Colony,**Survey No-39, 40, Plot No.7 ad measuring 700. Sq.Yards** executed by Shaik Masthan document No. **6883/1986 on 28-01-2023 at 2 PM** while traveling from rajampet to Kukatpally he got down from the Bus in the Kukatpally bus stop, He lost his document which is sale deed. There fore it is here by informed to the general public, if any person finds the said sale deed, kindly hand over it to the police Kukatpally or directly to my client in the above given address for which my client remain grateful to such person.

B. Kantha Hephzibah, Advocate.
H.No-4-41-95/1/A, Papireddy Nagar, Jagathgirigutta, Kukatpally, Hyderabad. Mobile: 7386255484

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL COURT AT:LB NAGAR

O.S.NO.469 OF 2022

BETWEEN:

Dasari Yamuna ...Plaintiff

AND

N.Ranga Reddy & 29 others ...defendants

To

D2. Rajannagari Malla Reddy , S/o Narayana Reddy, R/o H.No. 7- 48/3,opp: Allahabad bank, daulathabad village post, hathnura mandal, medak district

D3. Rajannagari Muthyam reddy ,s/o Mallareddy, Age: 63 yrs, R/o H.No. 7-48/3,opp: Allahabad bank, daulathabad village post, hathnura mandal, medak district.

D14. Darugupalli Narasimha (65) s/o Mallaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District.

D15. DarugupalliGandaiah (70) s/o Mallaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally(M) Ranga Reddy Distrct

D16. DarugupalliBalaram (63) Chennayya, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District

D17. Darugupalli Sadhanandam (60) s/o Chennaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District

D18. Galandi Limbaji (60) s/o Dulbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D19. Ramappa (35) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D20. Mahadev (33) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D21. Subhash (30) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D22. Madhubai (45) w/o Chatoba, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D23. Tukaram (19) s/o Late Chatoba, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D24. TukkuBai (50) w/o Burmaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D25. Madappa (28) s/o Late Burmaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D26. Siddappa (26) s/o Burmaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D27. Nagoba (21) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District,

D29. Darugapallilaxmaiah, s/o Chennaiah, occ: agriculturist, R/o H.No.2-165, Gowlidoddi, serilingampally (M) Ranga Reddy district

The plaintiff filed a suit against defendants herein. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 6.02.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel, failing which the matter would be adjudicated in accordance with law.

Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
V. POORNIMA, Advocate
H.No. 16-.1-16/V/17, 2nd Floor, East Prashanth Nagar, Musarambagh, Hyd. Mob: 9618056745.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL COURT AT:LB NAGAR

O.S.NO.468 OF 2022

BETWEEN:

Muvvala Sudha ... Plaintiff

AND

N.Ranga Reddy & 29 other ...defendants

To

D2. Rajannagari MallaReddy , S/o Narayana Reddy, R/o H.No. 7- 48/3, opp: Allahabad bank, daulathabad village post, hathnura mandal, medak district.

D3. RajannagariMuthyamreddy ,s/o Mallareddy, Age: 63 yrs, R/o H.No. 7-48/3,opp: Allahabad bank, daulathabad village post, hathnura mandal, medak district.

D14. Darugupalli Narasimha (65) s/o Mallaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District.

D15. Darugupalli Gandaiah (70) s/o Mallaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District.

D16. Darugupalli Balaram (63) Chennayya, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District.

D17. Darugupalli Sadhanandam (60) s/o Chennaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingam pally (M) Ranga Reddy District.

D18. Galandi Limbaji (60) s/o Dulbaji, Occupation: Agriculturalist, R/o Vatti nagulapalli, GandipetMandal, Ranga Reddy District.

D19. Ramappa (35) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D20. Mahadev (33) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D21. Subhash (30) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, GandipetMandal, Ranga Reddy District.

D22. Madhubai (45) w/o Chatoba, Occupation: Agriculturalist, R/o Vatti nagulapalli, GandipetMandal, Ranga Reddy District.

D23. Tukaram (19) s/o Late Chatoba, Occupation: Agriculturalist, R/o Vatti nagulapalli, GandipetMandal, Ranga Reddy District.

D24. TukkuBai (50) w/o Burmaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, GandipetMandal, Ranga Reddy District.

D25. Madappa (28) s/o Late Burmaji, Occupation: Agriculturalist, R/o Vatti nagulapalli, GandipetMandal, Ranga Reddy District.

D26. Siddappa (26) s/o Burmaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D27. Nagoba (21) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D29. Darugapalli Laxmaiah, s/o Chennaiah, occ: agriculturist, R/o H.No. 2-165, Gowlidoddi, serilingampally(M) Ranga Reddy district

The plaintiff filed a suit against defendants herein. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 6.02.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel, failing which the matter would be adjudicated in accordance with law.

Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
V. POORNIMA, Advocate
H.No. 16-1-16/V/17, 2nd Floor, East Prashanth Nagar, Musarambagh, Hyd. Mob: 9618056745.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL COURT AT:LB NAGAR

O.S.NO.467 OF 2022

BETWEEN:

Muvvala Madhavi ...Plaintiff

AND

N.Ranga Reddy & 29 others ...defendants

To

D2. RajannagariMallaReddy , S/o Narayana Reddy, R/o H.No. 7-48/3,opp: Allahabad bank, daulathabad village post, hathnura mandal, medak district.

D3. Rajannagari Muthyam reddy ,s/o Mallareddy, Age: 63 yrs, R/o H.No. 7-48/3,opp: Allahabad bank, daulathabad village post, hathnura mandal, medak district.

D14. Darugupalli Narasimha (65) s/o Mallaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District

D15. Darugupalli Gandaiah (70) s/o Mallaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District.

D16. Darugupalli Balaram (63) Chennayya, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District.

D17. DarugupalliSadhanandam (60) s/o Chennaiah, Occupation : Business, R/o H No 2-165, Gowlidoddi, Serilingampally (M) Ranga Reddy District.

D18. GalandiLimbaji (60) s/o Dulbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D19. Ramappa (35) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D20. Mahadev (33) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D21. Subhash (30) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D22. Madhubai (45) w/o Chatoba, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D23. Tukaram (19) s/o Late Chatoba, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D24. TukkuBai (50) w/o Burmaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D25. Madappa (28) s/o Late Burmaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D26. Siddappa (26) s/o Burmaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D27. Nagoba (21) s/o Limbaji, Occupation: Agriculturalist, R/o Vattinagulapalli, Gandipet Mandal, Ranga Reddy District.

D29 Darugapalli Laxmaiah, s/o Chennaiah, occ: agriculturist, R/o H No 2-165,Gowlidoddi, serilingampally(M) Ranga Reddy district.

The plaintiff filed a suit against defendants herein. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 6.02.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel, failing which the matter would be adjudicated in accordance with law.

Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
V. POORNIMA, Advocate
H.No. 16-1-16/V/17, 2nd Floor, East Prashanth Nagar, Musarambagh, Hyd. Mob: 9618056745.

పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు

కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని దామోదర సంజీవయ్య కాలనీలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములుతో కలసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మంజూరైన డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబంధించిన వివిధ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే కాకుండా డివిజన్ లో పర్యటించి పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించి ఓ నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, ఎం. సుధాకర్ రెడ్డి, మహమ్మద్ సోఫీ, గౌతం తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD

I.A No. 357 of 2021 IN O.S.NO. 748 OF 2021

Between:

Syed Abid and others ....Plaintiffs

AND

J. Maheshwar and Others ....Defendants

J. Nagabhushanm , S/o. J. Narsimloo, Aged about; 60 years, Occ; Govt Servant, R/o. H.No. 19-1-589, Maharajgunj, Hyderabad,T. S.

J. Anjaiah, S/o. J. Narsimloo, Aged about; 63 years, Occ; Govt Servant R/o. H.No. 19-1-589, Maharajgunj, Hyderabad,T.S.

....Respondents 3 and 4

NOTICE

Please take notice that, the above said plaintiffs have filed OS No. 748 of 2021 on the file of HON'BLE XVIII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT : HYDERABAD. That the above suit is posted on 13-02-2023. Therefore, the defendants No. 3 and 4 in main suit and respondents No. 3 arnd 4 in IA No.357/2021 may require to appear before the Hon'ble Court on 13-02-2023 at 10.30 A.M eitherin person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HONBLE COURT //
M/s.Suresh Shiv Sagar, Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh X Roads,Hyderabad.)

Notice to Show Cause (General Form)

IN THE COURT OF THE JUNIOR CIVIL JUGDE,CHEVELLA AT RANGAREDDY DISTRTICT

IA NO.498 OF 2021 IN O.S. No. 207 OF 2021

BETWEEN

Mohd. Mansoor Ali Khan ...PETITIONER/PLAINTIFF

AND

Dr. Vijay Dixit AND 15 OTHERS ...RESPONDENTS/DEFENDANTS

To

D-1
Mr. Dr. Vijay Dikshit S/o Shri Shrish Chandra Dikshit, aged about 43 years, Occ. Doctor, R/o Plot No.391, Road No.22, Jubilee Hills, Hyderabad-500033 TS..

D-8
Mr. Shri Elitam Pandu S/o Shri E. Lacchaiah, aged about 68 years, Occ. Agriculturist, R/o Mirzaguda, Janwada Village, Shankarpally Mandal, RR District TS.

D-9
Shri Elitam Srisailam S/o Shri E. Pandu, aged about 43 years, Occ. Agriculture, R/o Mirzaguda, Janwada Village, Shankarpally Mandal, RR District.TS.

Whereas the above named Petitioner filed the petition for Injunction under Order 39 Rule 1 and 2 R/W Sec 151 of cpc against the Respondents. The said Petition is coming for your notice and appearance and it is posted on 01/03/2023 at 10:30 Hrs.You are hereby ordered to appear in this court in Person or duly appointed advocate on the date and time stated above.Take Notice that in default of your appearance on the day above mentioned the application will be heard and decided in your absence.

(BY ORDER OF THE COURT)
COUNSEL FOR PETITIONER/PLAINTIFF

R.A. ACHUTHANAND, Advocate
B.Com (Hons) MBA. LL.B.
H.No.1-1-651/7/1, Gandhi Nagar, HYDERABAD - 500 080
Phone No.040-27613027, 27608260

కార్లు వచ్చేశాయ్

• హైదరాబాద్‌లో ఈ రేసింగ్ కార్లు
• ఫిబ్రవరి 11న ఫార్ములా-ఈ రేసు

శరవేగంగా సాగుతున్న ఏర్పాట్లు

హైదరాబాద్ నగరం అంతర్జాతీయ రేసింగ్ చిత్రపటంలో నిలిచేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఎఫ్ఐఏ ఏబీబీ ఫార్ములా ఈ రేసుకు హైదరాబాద్ ముస్తాబవుతోంది. ఫిబ్రవరి 11న మెగా రేసు నేపథ్యంలో 11 జట్ల ఎలక్రిక్ రేసింగ్ కార్లు హైదరాబాద్‌కు చేరుకున్నాయి. ఆధునాతన జనరేషన్ 3 ఎలక్రిక్ రేసింగ్ కార్లు శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాయి. రేసింగ్ కార్ల కోసం గ్రీన్‌కో అత్యాధునిక గ్యారేజ్‌లు సిద్ధం చేసింది. రేసింగ్ కార్లు నగరానికి చేరుకోవటంతో హైదరాబాద్ ఫార్ములా ఈ ప్రీ సందడికి కౌంట్‌డౌన్ మొదలైంది.

నవతెలంగాణ-హైదరాబాద్





రానున్న ఎఫ్‌ఐఏ అధ్యక్షుడు!

ఎఫ్ఐఏ ఏబీబీ ఫార్ములా ఈ రేసులో అరంగేట్రం చేయనున్న హైదరాబాద్ ఈ ప్రీకి అంతర్జాతీయ ఆటోమొబైల్ సమాఖ్య అధ్యక్షుడు హాజరుకానున్నారు. డిసెంబర్ 2021లో ఎఫ్ఐఏ అధ్యక్షుడిగా మహ్మద్ బిన్ సులేయం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ ఈవెంట్‌లోనే థర్డ్ జనరేషన్ ఎలక్రిక్ రేస్ కారు ఆవిష్కరణ కానుండటంతో మహ్మద్ బిన్ సులేయం ఫిబ్రవరి 11 రేసుకు రానున్నట్టు తెలుస్తుంది. నిర్వాహకులు ఇదివరకే ఎఫ్ఐఏ అధ్యక్షుడికి ఆహ్వానం పంపించారు. అంతర్జాతీయ, దేశీయ మోటార్‌స్పోర్ట్స్ ఉన్నతాధికారులతో కలిసి మహ్మద్ బిన్ సులేయం హైదరాబాద్ ఈవెంట్‌కు హాజరు కానున్నట్టు సమాచారం.

ఇక్కడ ఇదే ప్రథమం

అంతర్జాతీయ రేసింగ్ మ్యాప్‌లో హైదరాబాద్ చోటు సాధించటం ఓ మైలురాయి. ఇప్పటివరకు ఎఫ్ఐఏ భారత్‌లో జరుగలేదు. ఫార్ములా ఈ రేసు ఇప్పటివరకు 8 సీజన్లు ముగించుకుంది. తొమ్మిదో సీజన్‌కు హైదరాబాద్ గ్రాండ్‌ప్రీ చోటు దక్కించుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గ్రీన్‌కో సంయుక్తంగా ఫార్ములా ఈ రేసును నిర్వహిస్తున్నాయి. ఫార్ములా ఈ చరిత్రలోనే తొలిసారి హైదరాబాద్ నగరంలో ఈ రేసు జరుగనుంది. తాజా రేసుతో పాటు వచ్చే నాలుగేండ్ల పాటు హైదరాబాద్ ఈ రేసు జరుగనుంది. ఆదరణ లభిస్తే హైదరాబాద్ ఫార్ములా ఈ రేసు శాశ్వత వేదికగా నిలిపోయే అవకాశాలు సైతం ఉన్నాయి. ఎఫ్ఐఏ ఏబీబీ ఫార్ములా ఈ రేసు హైదరాబాద్‌లో జరుగనుండటం తెలంగాణకు, భారత దేశానికి గర్వకారణం. భారత మోటార్‌స్పోర్ట్స్‌లో ఇదో మరుపురాని మైలురాయిగా నిలిచిపోనుంది.

11 జట్లు, 22 మంది డ్రైవర్లు

హైదరాబాద్ మోటార్‌స్పోర్ట్స్ ప్రియులకు ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్) రూపంలో రేసు మజాను రుచి చూశారు. ఇప్పుడు ఎఫ్ఐఏ ఏబీబీ ఫార్ములా ఈ అంతకుమించి ఉండబోతుంది. అంతర్జాతీయ ఈ రేసింగ్ దిగ్గజ జట్లు ఇందులో పోటీపడుతున్నాయి. 11 జట్ల నుంచి ఇద్దరు చొప్పున డ్రైవర్లు ట్రాక్‌పై స్పీడ్ చూపించనున్నారు. స్వదేశీ రేసింగ్ దిగ్గజం 'మహీంద్ర రేసింగ్' సొంతగడ్డపై తొలిసారి బరిలోకి దిగుతుంది. జాగ్వార్, మసరెటి, నియో, మెక్‌లారెన్, నిసాన్, పోర్చ్ఛే వంటి దిగ్గజ రేసింగ్ కార్లను హైదరాబాద్ ఈ రేసులో చూడవచ్చు.

జనరేషన్ 3 ఈ కారు ఆవిష్కరణ

హైదరాబాద్ ఫార్ములా ఈ రేసుకు మరో ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ రేసు సందర్భంగా ఫార్ములా ఈ థర్డ్ జనరేషన్ ఎలక్రిక్ కారును ఆవిష్కరించనున్నారు. గంటకు 322 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే ఈ కారు.. ఈ విభాగంలో అత్యంత తేలికైన, అత్యంత వేగవంతమైన, అత్యంత శక్తివంతమైన, అత్యుత్తమ ఎలక్రిక్ కారు.

టికెట్ లేకపోయినా.. చూడొచ్చు!

హైదరాబాద్ ఫార్ములా ఈ రేసు టికెట్లు దాదాపుగా అమ్ముడయ్యాయి. రూ.1000 నుంచి రూ.1,25,000 వరకు టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచారు. టికెట్ కొనుగోలు చేయని వారి కోసం నిర్వాహకులు బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ప్రధాన రేసు ఈవెంట్ జరుగనుంది. అయితే, ఫిబ్రవరి 10న సాయంత్రం 4.25 గంటలకు ప్రాక్టీస్ సెషన్ ఆరంభం అవుతుంది. ఫిబ్రవరి 11న ఉదయం 8.05 గంటలకు రెండో ప్రాక్టీస్ సెషన్ ఉంటుంది. ఈ రెండు ప్రాక్టీస్ సెషన్లకు టికెట్ లేకపోయినా అనుమతించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు ప్రకటన చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం ప్రాక్టీస్ సెషన్ 8.55 నిమిషాలకు ముగుస్తుంది. ప్రాక్టీస్ సెషన్ వరకు టికెట్ లేకపోయినా స్టాండ్స్‌లోకి వెళ్లి ఈ రేసు మజాను ఆస్వాదించవచ్చు.

రోజంతా కిక్కే కిక్కు!

ఫార్ములా ఈ రేసు ఈవెంట్ అనగానే పూర్తిగా రేసు మాత్రమే ఉండదు. అంతకుమించి ఉండబోతుంది. ప్రధాన ఈవెంట్‌కు సమాంతరంగా రోజంతా ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఫార్ములా ఈ రేసులో ఫ్యాన్ విలేజ్ ప్రత్యేకం. ఇక్కడ లైవ్ మ్యూజిక్, గేమింగ్ ఏరియా, ఆటోగ్రాఫ్ సెషన్, కిడ్స్ ఏరియా, రోమింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు అంతర్జాతీయ, స్థానిక వంటకాలు, దేశ విదేశీ మద్యం అందుబాటులో ఉంచనున్నారు. ఫ్యాన్ ఫెస్టివల్‌ను ఎఫ్ఐఏ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ఇందుకోసం లుంబిని పార్కు పక్కన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

శరవేగంగా ఏర్పాట్లు

అంతర్జాతీయ ఈవెంట్‌కు హైదరాబాద్ శరవేగంగా ముస్తాబవుతోంది. గతంలో ఇండియన్ రేసింగ్ లీగ్‌కు ఏర్పాట్లు చేసినా.. ఎఫ్ఐఏ ప్రమాణాలకు అనుగుణంగా నూతన నిర్మాణాలు చేపట్టారు. 11 జట్ల కార్లు ఉంచేందుకు గ్యారేజ్‌లు శాశ్వత నిర్మాణాలు. వీటిని గ్రీన్‌కో సంస్థ తయారు చేసింది. మిగతా నిర్మాణాలు తాత్కాలికం. ప్రపంచ శ్రేణి రేసింగ్ ఈవెంట్ అనుభూతి ఇవ్వటం కోసం ఎక్కడా రాజీపడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవెంట్‌కు మరో ఆరు రోజుల సమయమే ఉండటంతో నిర్వాహకులు సమయంతో పోటీపడుతూ ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు.

సాధన మొదలైంది



నాగ్‌పూర్ : ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం టీమ్ ఇండియా కసరత్తులు మొదలుపెట్టింది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో చోటు కోసం ఎదురుచూస్తున్న టీమ్ ఇండియా రానున్న నాలుగు టెస్టుల సిరీస్‌లో మూడింట విజయాలు సాధించాల్సి ఉంది. అప్పుడే ఇతర సమీకరణాలతో నిమిత్తం లేకుండా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోగలదు. ఫిబ్రవరి 9న నాగ్‌పూర్‌లో తొలి టెస్టు కోసం ఆస్ట్రేలియా క్రికెటర్లు బెంగళూర్ ప్రాక్టీస్ చేస్తుండగా.. రోహిత్‌సేన నాగ్‌పూర్‌కు చేరుకుని ప్రాక్టీస్‌లోకి దిగింది. శుక్రవారం ప్రాక్టీస్ సెషన్లో విరాట్ కోహ్లి, చతేశ్వర్ పుజారా, కెఎల్ రాహుల్ బ్యాటింగ్ సాధన చేశారు. స్పిన్ బౌలింగ్‌లో ఇబ్బందులు పడుతున్న విరాట్ కోహ్లి, చతేశ్వర్ పుజారా నెట్స్‌లో టర్నింగ్ బంతులపై ధ్యాస పెట్టారు. బౌలర్లు సైతం ఫుల్ స్వింగ్‌తో సాధన చేశారు. రవీంద్ర జడేజా పునరాగమనం కోసం కసరత్తు చేస్తుండగా.. శ్రేయస్ అయ్యర్‌కు గాయంతో సూర్యకుమార్ యాదవ్ టెస్టు అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్నాడు. వైట్‌బాల్ సిరీస్‌లతో బిజీగా గడిపిన భారత్.. స్వదేశీ సీజన్‌లో తొలిసారి టెస్టు క్రికెట్ సవాల్ ఎదుర్కొనేందుకు సిద్ధమవుతుంది.

సాయిప్రణీత్ ఓటమి

థాయ్‌లాండ్ మాస్టర్స్ టోర్నీ



బ్యాంకాక్ : థాయ్‌లాండ్ మాస్టర్స్ టోర్నీలో భారత పోరాటం ముగిసింది. డబ్ల్యూబీఎఫ్ 300 టోర్నీకి భారత స్టార్ షట్లర్లు దూరంగా ఉన్నారు. పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్న బి. సాయిప్రణీత్ టైటిల్‌పై ఆశలు రేపినా.. చివరకు నిరాశే మిగిల్చాడు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో చైనా షట్లర్ చేతిలో మూడు గేముల మ్యాచ్‌లో పరాజయం చెందాడు. ఆరో సీడ్ లి షి ఫెంగ్ 21-17, 21-23, 21-18తో సాయిప్రణీత్‌పై పైచేయి సాధించాడు. తొలి గేమ్ కోల్పోయిన సాయిప్రణీత్.. టైబ్రేకర్‌లో రెండో గేమ్‌ను గెల్చుకున్నాడు. మ్యాచ్‌ను నిర్ణయాత్మక గేమ్‌కు తీసుకెళ్లాడు. కీలక గేమ్‌లో చివరి వరకు పోరాడిన సాయిప్రణీత్ చైనా షట్లర్‌కు సెమీఫైనల్ బెర్త్ కోల్పోయాడు. సాయిప్రణీత్ ఓటమితో థాయ్‌లాండ్ మాస్టర్స్‌లో భారత పోరాటానికి తెరపడింది.

హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ షురూ



హైదరాబాద్: 12వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ఆరంభమైంది. నాలుగు రోజుల పాటు జరుగనున్న మెగా ఈవెంట్‌లో దేశవ్యాప్తంగా 337 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. వివిధ ఏజ్ విభాగాల్లో నిర్వహించే ఈ టోర్నీలో తొలిసారి మహిళల సింగిల్స్ ఓపెన్ విభాగాన్ని ప్రవేశపెట్టారు. అంతర్జాతీయ సీడెడ్ ఆటగాళ్లు సైతం పోటీపుడుతున్న ఈ టోర్నమెంట్‌ను శుక్రవారం ఎల్బీ స్టేడియంలో హైదరాబాద్ నార్త్‌జోన్ ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఆరంభ కార్యక్రమంలో హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎల్. శ్రీనివాస్, కో ఆర్డినేటర్ హరికష్ణరెడ్డి, ఎఫ్ఎంసీ అధ్యక్షుడు వెంకట ప్రసాద రెడ్డి, హెచ్‌సీఏ మాజీ కార్యదర్శి శేషు నారాయణ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో పోటీపడుతున్న 337 మందికి హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ (హెచ్‌ఓటీఏ) ఉచిత భోజన, వసతి సదుపాయం ఏర్పాటు చేసింది.

సెమీస్‌లో బెంగాల్, కర్ణాటక, మధ్యప్రదేశ్

రంజీ ట్రోఫీ 2023



ముంబయి : డిఫెండింగ్ చాంపియన్ మధ్యప్రదేశ్ రంజీ ట్రోఫీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఆంధ్రప్రదేశ్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిన మధ్యప్రదేశ్ సెమీస్ బెర్త్ దక్కించుకుంది. 245 పరుగుల లక్ష్యాన్ని ఐదు వికెట్లు కోల్పోయి నాల్గో రోజులోనే మధ్యప్రదేశ్ ఛేదించింది. ఉత్తరాఖాండ్‌పై కర్ణాటక ఇన్నింగ్స్ 281 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఉత్తరాఖాండ్ వరుసగా 116, 209 పరుగులకు కుప్పకూలగా.. కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌లోనే 606 పరుగుల భారీ స్కోరు సాధించింది. జార్ఖండ్‌పై బెంగాల్ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. జార్ఖండ్ వరుసగా 173, 221 పరుగులు చేయగా బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 328 పరుగులు చేసింది. 67 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఓ వికెట్ కోల్పోయి ఛేదించింది. మరో క్వార్టర్‌ఫైనల్లో సౌరాష్ట్ర, పంజాబ్ గట్టిగా పోటీపడుతున్నాయి. 252 పరుగుల ఛేదనలో పంజాబ్ ప్రస్తుతం 52/2తో కొనసాగుతుంది. నేడు పంజాబ్‌కు 200 పరుగులు అవసరం కాగా, సౌరాష్ట్ర 8 వికెట్ల కోసం వేచిచూస్తుంది.

నవచిత్రం

క్రియేటీవ్ కామ్రేడ్.. కె.విశ్వనాథ్

ఆయన మరణం కూడా ముగింపు కాదు

దిగ్దర్శకుడు కె.విశ్వనాథ్ మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

జీవిత పరమార్థాన్ని, కళ సజీవమైనదని పూర్తిగా అర్థం చేసుకున్న గొప్ప వ్యక్తి కళాతపస్వి కె.విశ్వనాథ్‌గారు. ఆయన చేసిన కళాసేవ ఎప్పటికీ అజరామరం. ఆయన తదనంతరం కూడా అది బతికే ఉంటుంది

\- కమల్ హాసన్

ఇది అత్యంత విషాదకరమైన రోజు. పండితులని పామరులని కూడా ఒకేలా మురిపించే ఆయన చిత్రాల శైలి విశిష్టమైంది. ఆయనలా సున్నితమైన ఆర్ట్ ఫిలిమ్స్‌ని కూడా బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా మలిచిన దర్శకుడు బహుశా ఇంకొకరు లేరు. తెలుగు జాతి ఖ్యాతిని తన సినిమాల ద్వారా ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహా దర్శకుడు ఆయన.

\- చిరంజీవి



మన తెలుగు దనాన్ని అణువణువున ప్రతిబింబించేల ఆయన తీసిన అత్యద్భుత చిత్రాలు తెలుగు సినిమాకే గర్వ కారణము..తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసి తెలుగు చలనచిత్ర పరిశ్రమకే వన్నెతెచ్చి ప్రతి తెలుగు వాడు గర్వించేలా చేసిన దిగ్గజ దర్శకుడు.

\- బాలకృష్ణ

నాకు సినిమాలంటే తెలియని సమయంలో.. పాశ్చాత్య పాటలను ఇష్టపడే నాకు మన శాస్త్రీయ సంగీతంపై మక్కువ పెరిగేలా చేశారు. యాక్షన్ సినిమాలంటే ఇష్టపడే నా దృక్పథాన్ని శంకరాభరణం మార్చేసింది

\- పవన్ కల్యాణ్

సంస్కృతి, సినిమాలను అద్భుతంగా కలగలిపిన జీనియస్ కె. విశ్వనాథ్ గారు. సినిమా ఉన్నంత కాలం ఆయన ప్రభావం ఉంటుంది.

\- మహేష్‌బాబు

ప్రపంచంలో ఎవ్వరైనా మీ తెలుగు సినిమా గొప్పదనం ఏంటి అని అడిగితే.. మాకు కె.విశ్వనాథ్ గారు ఉన్నారని రొమ్ము విరిచి గర్వంగా చెప్పుకుంటాం. తెలుగు చిత్ర పరిశ్రమ మిమ్మల్ని ఎప్పటి మర్చిపోలేదు. సినిమా గ్రామర్‌లో మీరు నేర్పిన పాత్రలకు ఆజన్మాంతం రుణపడి ఉంటాం సర్

\- ఎస్ఎస్ రాజమౌళి

విశ్వనాథ్ గారు ప్రతి సినిమా చివరిలో కళ కొనసాగుతూనే ఉంటుందంటారు. అలాగే ఆయన మరణం కూడా ముగింపు కాదు. ఆయన తాలుకు కళా వారసత్వానికి కొనసాగింపని అనుకుంటున్నాను.

\- త్రివిక్రమ్

**సంస్కృతి, సంప్రదాయం..
సభ్యత, సంస్కారం..
సంగీతం, సాహిత్యం, నాట్యం..
సమాజం.. సమస్యలు..
ఇవే..
కళాతపస్వి కె. విశ్వనాథ్
సినిమా కథల
ఇతివృత్తాలకు మూలాలు.
స్టార్లు, కాంబినేషన్లు,
ఫక్తు ఫార్మాలా కథలతో
మూసధోరణిలో కొట్టుకుపోతున్న
తెలుగు సినిమా గమనాన్ని మార్చిన
ఆయన ఆయుధాలు కూడా ఇవే.
ఖాకీ డ్రస్‌తో కళారంగంలో
విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన
క్రియేటివ్ కామ్రేడ్ కె.విశ్వనాథ్
సినీ జీవిత ప్రయాణంలో కొన్ని
విశేషాలు..**

■ కె.విశ్వనాథ్ అసలు పేరు కాశీనాథుని విశ్వనాథ్. వెండితెరపై విలువల్ని చాటిన విశ్వనాథ్ 1930 ఫిబ్రవరి 19న గుంటూరు జిల్లా రేపల్లె సమీపంలోని పెద్దపులివర్రులో జన్మించారు. ఆయన తండ్రి కాశీనాథుని సుబ్రహ్మణ్యం, తల్లి సరస్వతమ్మ.

■ గుంటూరు హిందూ కాలేజీలో ఇంటర్ చదివిన ఆయన అదే ఊరిలోని ఆంధ్రక్రైస్తవ కళాశాలలో బీఎస్సీ పట్టా పుచ్చుకున్నారు. ఆయన తండ్రి సుబ్రహ్మణ్యం విజయవాహినీ సంస్థలో పని చేసేవారు. దాంతో డిగ్రీ పూర్తి కాగానే విజయవాహిని స్టూడియోలో సౌండ్‌రికార్డిస్ట్‌గా చేరారు. 'పాతాళభైరవి'కి అసిస్టెంట్ రికార్డిస్ట్‌గా పనిచేశారు.

■ ఆదుర్తి సుబ్బారావు వద్ద అసోసియేట్‌గా చేరారు. కొన్ని చిత్రాలకు కథారచనలో పాలు పంచుకున్నారు. అలా అన్నపూర్ణ సంస్థలో రాణిస్తున్న రోజుల్లోనే ఆ సంస్థ అధినేత అక్కినేనికి విశ్వనాథ్ పనితనం ఆకర్షించింది. 'ఆత్మగౌరవం' చిత్రంతో కె.విశ్వనాథ్‌ను దర్శకునిగా దుక్కిపాటి మధుసూదనరావు పరిచయం చేశారు.తొలి చిత్రంలోనే తనదైన బాణీని ప్రదర్శించారు విశ్వనాథ్.

■ నాటి మేటినటులు ఎన్టీఆర్, ఏఎన్నార్‌తో చిత్రాలు రూపొందించారు. అప్పటి వర్ధమాన హీరోలు కృష్ణ, శోభన్‌బాబుతోనూ మురిపించే సినిమాలు అందించారు. తన శైలి కథల ఎంపికతో శోభన్ బాబు, చంద్రమోహన్, కమల్‌హాసన్ వంటివారికి స్టార్‌డమ్ తీసుకొచ్చారు.

■ ఆయన దర్శకత్వం వహించిన శంకరాభరణం, సాగర సంగమం, శృతిలయలు, సిరివెన్నెల, స్వర్ణకమలం, స్వాతికిరణం వంటి చిత్రాలు కలెక్షన్ల వర్షంతో పాటు సమాజానికి ఎన్నో ప్రశ్నల్ని సంధించారు. కళలేగాక సామాజిక సమస్యలపై కూడా విశ్వనాథ్ ఎన్నో సినిమాలు రూపొందించారు. స్వాతిముత్యం, స్వయంకృషి, శుభోదయం, శుభలేఖ, ఆపద్బాంధవుడు, శుభ సంకల్పం ఈ కోవలోనివే.

■ ఇక కళాతపస్వి స్టార్‌ల ఇమేజ్‌తో సంబంధం లేకుండా సినిమాలు తీశారు. ఏఎన్ఆర్ సూత్రధారులు, కమల్‌హాసన్ సాగరసంగమం-స్వాతిముత్యం, చిరంజీవి స్వయం కృషి, బాలకృష్ణ జనని జన్మభూమి, వెంకటేశ్ స్వర్ణ కమలం, రాజశేఖర్ శృతిలయలు వంటి సినిమాలతో స్టార్ హీరోలతో ప్రయోగాలు చేసి కూడా హిట్లు కొట్టొచ్చు అని నిరూపించారు.

■ 50కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించి తెలుగు సినిమాకు గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చారు. తెలుగులోనే కాకుండా హిందీలో పదికి పైగా చిత్రాలను తెరకెక్కించారు. కమల్‌హాసన్, బాలసుబ్రమణ్యం చొరవతో నటుడిగా మారి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి మెప్పించారు.

■ శుభసంకల్పం, నరసింహానాయుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఠాగూర్, అతడు, ఆంధ్రుడు, మిస్టర్ పర్‌ఫెక్ట్, కలిసుందాం రా..' వంటి దాదాపు 20కిపైగా సినిమాల్లో నటించారు. తమిళ, కన్నడ భాషల్లో నటుడిగా కీలక పాత్రలు పోషించి మెప్పించారు. తెలుగులో ఆయన నటించిన చివరి చిత్రం 'హైపర్'.

■ కళా తపస్విగా సినిమా రంగానికి చేసిన కృషికి 1992లో రఘుపతి వెంకయ్య అవార్డును, అదే ఏడాది పద్మశ్రీ అవార్డును కూడా అందుకున్నారు. 2016లో దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని అలాగే పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ దక్కించుకున్నారు.

■ జాతీయ ఉత్తమ చిత్రాలుగా 'శంకరాభరణం', 'సప్తపది', 'సాగరసంగమం', 'స్వాతిముత్యం', 'శృతిలయలు', 'స్వరాభిషేకం' నిలిచాయి. వీటిల్లో సప్తపది నర్గీస్ దత్ జాతీయ సమైక్యతా చిత్రంగా అవార్డు అందుకోవడం విశేషం.
అలాగే 'శంకరాభరణం', 'సప్తపది', 'శుభలేఖ', 'స్వాతిముత్యం', 'శృతిలయలు' వంటి తదితర చిత్రాలకు ఉత్తమ రచయితగా, స్క్రీన్‌ప్లే రైటర్‌గా నంది అవార్డులను అందుకున్నారు. ఇక నటుడిగా 'శుభసంకల్పం', 'కలిసుందాంరా' చిత్రాలకు కూడా నంది పురస్కారాలను పొందారు.

■ సినిమా సెట్‌లో కార్మికుడిలా కళాతపస్వి ఖాకీ దుస్తులు ధరించడానికి కారణం డైరెక్టర్ అనే హోదాతో విర్రవీగకుండా అందరూ ఒక్కటే అని చాటారు. ఆయన మరణం చివరి క్షణాల వరకూ కూడా కళామతల్లి సేవలోనే గడిపారు. మరణానికి కొన్ని క్షణాల ముందు పాట రాస్తూ.. ఇక రాయలేక దానిని కుమారుడి చేతికందించి కుప్పకూలిపోయారు.

■ తెలుగు సినిమాను శిఖరంపై నిలబెట్టిన 'శంకరాభరణం' విడుదలైన ఫిబ్రవరి 2నే కళాతపస్వి కన్నుమూయడం యాధృచ్ఛికమే కాదు.. క్రియేటీవ్ క్రామేడ్‌గా కె.విశ్వనాథ్ తెలుగు చిత్ర పరిశ్రమలో స్వర్ణయుగాన్ని క్రియేట్ చేశారనేది కూడా వాస్తవం.



● విశ్వనాథ్ సినిమాల్లోని సంగీతం, సాహిత్యం ఇప్పటి తరానికి కూడా శ్రావ్యంగా వీనుల విందు చేస్తోంది. కాలాన్ని, మారుతున్న అభిరుచుల్ని తట్టుకొని శంకరాభరణం ఇప్పటికీ ఒక గొప్ప సినిమాగా ప్రజాదరణ పొందింది. శంకరాభరణం, సాగర సంగమం సినిమాల మధ్య విశ్వనాథ్ కొన్ని సాంఘిక సమస్యల మీద, కుల కట్టుబాట్ల మీద సప్తపది, కట్న దురాచారం మీద శుభలేఖలతో పాటు ఆత్మ ప్రబోధంతో తనను తాను తెలుసుకునే సామాన్యుడి కథతో శుభోదయం సినిమాలు తీసారు. అలాగే ఒక కళాకారుడి ఆత్మ సంఘర్షణను, అంతరంగాన్ని ఆవిష్కరిస్తూ సాగర సంగమం, స్వాతి ముత్యం, శృతిలయలు, స్వర్ణ కమలం చిత్రాలను తెరకెక్కించారు. సాంఘిక సమస్యల మీద తీసిన స్వయం కృషి, సూత్రధారులు తదితర సినిమాలు ఆయన దర్శకత్వ ప్రతిభకు అద్దం పట్టాయి. ముఖ్యంగా అణగారిన వర్గాలు, వారిని శాసించే వారిలోని పశుప్రవృత్తిని 'సూత్రధారులు' చర్చించింది. ఇక ఆయన సినిమాల్లో మహిళల పాత్రకు పెద్ద పీటవేశారు. ముఖ్యంగా స్త్రీ శక్తిని చాటే రీతిలో ఆయన రూపొందించిన పాత్రలు వెండితెరపై విశ్వరూపం చూపాయి.



కళాతపస్వి కె.విశ్వనాథ్ భౌతిక కాయానికి ఘన నివాళి అర్పిస్తున్న రాజమౌళి, చిరంజీవి, త్రివిక్రమ్, పవన్‌కళ్యాణ్, వెంకటేష్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కబ్జా చేయించిండు..

- కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం.. వరంగల్ తూర్పు నుంచే పోటీ
- 9న 'తూర్పు'లో పాదయాత్ర : మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'హన్మకొండ జిల్లా పరిధి గోపాల్‌పూర్‌లోని తన భూమిని ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ కబ్జా చేయించాడని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకులు కొండా మురళీధర్‌రావు ఆరోపించారు. శుక్రవారం హన్మకొండ జిల్లా రాంనగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండే కొండా సురేఖ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. తన కుమార్తె సుస్మితా పటేల్ ఈసారి ఎన్నికల్లో పోటీ చేయదని తెలిపారు. 'కొండా' దంపతులు రెండు, మూడు టికెట్లు అడుగుతున్నారని వస్తున్న ప్రచారం అబద్ధమన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. మాకు పదవులు కొత్తేమీ కాదని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు పదవులను అనుభవించామన్నారు. కొండా మురళికి తగిన పార్టీ కాంగ్రెస్సేనని తెలిపారు. హన్మకొండలోని గోపాల్‌పూర్‌లో తనకు ఎకరం 12 గుంటల భూమి ఉంటే అందులో కేవలం 32 గుంటల భూమి మాత్రమే ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు అలా కబ్జా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కబ్జాలో స్థానిక ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ హస్తముందన్నారు. తమ హయాంలో భూ కబ్జాలు జరగలేదని, ఇప్పుడు వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల్లో భూ కబ్జాలు చూస్తే బాధేస్తుందని చెప్పారు. మాజీ ఏఎస్పీ స్వర్గీయ భాస్కర్‌రావు తన వద్దకు హైదరాబాద్ భూమి సమస్యపై వస్తే ఆ సమస్యను పరిష్కరించానని, ఇదే భూమి విషయంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, ఆయన తమ్ముని వద్దకు వెళితే అగ్రిమెంట్ చేయించుకునేవాళ్లని తెలిపారు. కోవిడ్ పేరు చెప్పి రేషన్ డీలర్ల వద్ద డబ్బులు వసూలు చేసిన ఘనత బీఆర్ఎస్ వాళ్లదన్నారు. దయాకర్‌రావు గత ఎన్నికల్లో తనకు ఇవే చివరి ఎన్నికలంటూ మాయమాటలు చెప్పి సెలైన్ బాటిల్ ఎక్కించుకున్నాడన్నారు. ఎర్రబెల్లి ప్రదీప్‌రావుకు గన్‌మెన్స్‌ను వెనక్కి తీసుకుంటే మాట్లాడని దయాకర్‌రావుకు ఇప్పుడు మాట్లాడే అర్హత లేదన్నారు. వరంగల్ పోలీసు కమిషనర్‌తో పేదలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తలపెట్టిన పాదయాత్ర వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈనెల 9వ తేదీన ప్రారంభం కానుందని, పాదయాత్రలో పాల్గొంటామని, విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ డీసీసీ అధ్యక్షుడిని ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించగా, తమను అడిగి ప్రకటిస్తారని వివరణనిచ్చారు.

మహావీర్ పరిశ్రమను మూసేయాలని ధర్నా

- ప్రాణాలతోచెలగాటమాడుతోందనిగుండేడుగ్రామస్తుల ఆవేదన
- లేదంటే మాకెక్కడన్నా ఇండ్లు ఇవ్వండని ఆగ్రహం



నవ తెలంగాణ- బాలానగర్

పది సంవత్సరాల నుంచి తీవ్రమైన వాయు కాలుష్యం వదులుతున్న మహావీర్ పరిశ్రమను మూసివేయాలని గుండేడు గ్రామస్తులు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేశారు. అంతకుముందు పరిశ్రమ గేటు వద్ద నుంచి ర్యాలీగా వచ్చారు. తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం బాలానగర్ పోలీస్ స్టేషన్ ముందు కూడా ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. మహావీర్ పరిశ్రమ నుంచి వచ్చే వాయు కాలుష్యం పంట పొలాలు, పూల తోటలు, నేలపైన తీవ్రమైన దుమ్ము ధూళి పేరుకుపోతోందన్నారు. దీంతో పంటలకు నష్టం జరుగుతోందన్నారు. పరిశ్రమను మూసేయాలని పలుమార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వచ్చి మొక్కుబడిగా తనిఖీలు చేసి వెళ్లారని ఆరోపించారు. తీవ్రమైన కాలుష్యం వల్ల వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. పరిశ్రమ గేటు ముందు ధర్నా చేసినా కనీసం పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూములు.. ఇండ్లు కొంటారా.. మరో చోట మాకు ఇండ్లు కట్టించి ఇవ్వండి లేదంటే పరిశ్రమను మూసేయండి అని డిమాండ్ చేశారు. సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

నాందేడ్‌లో సభకు భారీ ఏర్పాట్లు

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల ఐదున మహారాష్ట్రలోని నాందేడ్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభకు సీయం కేసీఆర్ పాల్గొననున్ననేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యేలు జోగు రామన్న, విఠల్‌రెడ్డి, టీఎస్ఐఐసీ చైర్మెన్ బాలమల్లు తదితరులతో కలిసి శుక్రవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభ వేదిక, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై ఆరా తీశారు. నాందేడ్ జిల్లాతో పాటు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలు, తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు సభకు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తర్వాత పొరుగు రాష్ట్రంలో తొలి సభను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లను పటిష్టంగా చేస్తున్నామని చెప్పారు. ఈ సభలో పలువురు జాతీయ పార్టీల నాయకులు పాల్గొంటారని వెల్లడించారు.

అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లనివ్వరా..

- మొన్న సెక్రటేరియట్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఏ.పాల్ ధ్వజం

నవతెలంగాణ-సిటీబ్యూరో

కనీసం అమరవీరుల స్థూపం వద్దకు కూడా వెళ్లనివ్వరా?.. మొన్న సెక్రటేరియట్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు.. ఇదేం గూండాయిజం అంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఏ.పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో కెఏ.పాల్ నాంపల్లిలోని అమరవీరుల స్థూపం వద్దకు వచ్చారు. దాంతో అప్రమత్తమైన పోలీసులు పాల్‌ను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజున ప్రారంభించడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం తన వ్యక్తిగత ప్రచారం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఫిబ్రవరి 17న సచివాలయ ప్రారంభం నిలిపేయాలని తాను హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసినట్టు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జన్మించిన ఏప్రిల్ 14న కాకుండా ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా సెక్రటేరియట్‌ను ప్రారంభించడం సరికాదన్నారు. దేవుడు కూడా వద్దనుకున్నాడు అందుకే సచివాలయం కాలిపోయిందన్నారు. వాస్తు బాగాలేదని సచివాలయాన్ని కూలగొట్టడం ఏంటని ప్రశ్నించారు. దేవుడు కూడా కేసీఆర్‌కు వ్యతిరేకంగా నిలబడ్డారన్నారు. అవినీతి ఎంతోకాలం చెల్లదని, కేసీఆర్ ఇప్పటికైనా పశ్చాత్తాపడాలన్నారు. కేసీఆర్ ఈసారి గెలవలేదని.. ఇక ప్రధాని ఏం అవుతాడని ప్రశ్నించారు. అంబేద్కర్ జయంతి రోజే సచివాలయాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

కరెంట్.. ఐదారుగంటలే



కోతలపై బోధన్ రైతుల ఆగ్రహం..రాస్తారోకో

నవతెలంగాణ-బోధన్

పొలాల వద్ద కరెంట్ ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెలియడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 వరకు త్రీ ఫేస్ కరెంట్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని సాలూర సబ్‌స్టేషన్ ఎదుట అంతరాష్ట్ర రహదారిపై రైతులు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. రోజుకు ఐదారు గంటలే కరెంట్ వస్తుందని, అది కూడా ఎప్పుడిస్తరో తెలియడం లేదని వాపోయారు.

కరెంట్ కోసం పొద్దున్నుంచి రాత్రి వరకు పొలం వద్దనే పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతులపై మోపిన ఏసీడీ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్క డికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అనంతరం డివిజనల్ విద్యుత్ శాఖాధి కారులను కలిసి వినతిపత్రం అందించారు.

సానుకూలంగా స్పందించిన అధికారులు.. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ రైతు అధ్యక్షులు హెూంసా, సొసైటీ చైర్మెన్ మందన్న రవి, సాలూర క్యాంప్ సర్పంచ్ శ్రీనివాసరావు, రైతు నాయకులు ఇల్తెపు రమేష్, చీల శంకర్, మురిగే శంకర్, అర్జున్ పటేల్, హన్మంత్ రావు, గోనేవార్ లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డు కార్యదర్శిగా మిట్టల్‌ను కొనసాగించాలి

రాష్ట్ర ప్రభుత్వానికి టిప్స్, టిగ్లా, ఇంటర్ విద్యాఫోరం, : టీఎస్‌జీసీసీఎల్‌ఏ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యదర్శిగా, ఇంటర్ విద్యా కమిషనర్‌గా నవీన్ మిట్టల్‌ను పూర్తి అదనపు బాధ్యతలతో కొనసాగించాలని తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి (టిప్స్), తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిగ్లా), తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఇంటర్ విద్యాఫోరం, తెలంగాణ ప్రభుత్వ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీఎస్‌జీసీసీఎల్‌ఏ-475) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో శుక్రవారం విజ్ఞప్తి కార్యక్రమాన్ని నిర్వహించాయి. కాలేజీ ప్రిన్సిపాళ్లకు అధ్యాపకులు, కాంట్రాక్టు అధ్యాపకులు, గెస్ట్ లెక్చరర్లు వినతిపత్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, కార్యదర్శి వాకాటి కరుణకు ఆన్‌లైన్ ద్వారా వినతిపత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా టిగ్లా అధ్యక్షులు మైలారం జంగయ్య, టిప్స్ రాష్ట్ర కన్వీనర్ మాచర్ల



రామకృష్ణగౌడ్, ఇంటర్ విద్యాఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆస్నాల శ్రీనివాస్, టీఎస్‌జీసీసీఎల్‌ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ అతితక్కువ కాలంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి, ఇంటర్ విద్యా కమిషనర్‌గా పనిచేసిన నవీన్ మిట్టల్ పారదర్శకంగా పలు సంస్కరణలు చేపట్టారని చెప్పారు. ఈ-ఆఫీస్, బయోమెట్రిక్, ఇంటర్ బోర్డు పాలకమండలి నిర్ణయంతో జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం చేపట్టేందుకు ప్రక్రియ ప్రారంభించారని గుర్తు చేశారు. ఇంటర్ విద్య బలోపేతం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలు ముగిసే వరకు ఆయన్ను కొనసాగించాలని కోరారు.

రైల్వే బడ్జెట్‌లో.. తెలుగు రాష్ట్రాలకు రూ.12,800 కోట్లు

- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.12,800 కోట్లు కేటాయించినట్టు ఆ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఢిల్లీ నుంచి ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. తెలంగాణకు రూ.4,418 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.8,406 కోట్లు కేటాయించినట్టు వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 నుంచి 2014 వరకు కేవలం రూ.886 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. త్వరలో వందే మెట్రోలు కూడా రాబోతున్నాయని తెలిపారు. 60-70 కి.మీ ఉన్న రెండు పట్టణాల మధ్య వందే మెట్రో నడుపుతామనీ, వందే భారత్ రైలుకు భిన్నంగా ఇది ఉంటుందన్నారు. ప్రయోగాత్మకంగా పరిశీలించిన తర్వాతే వందే మెట్రోను ప్రవేశపెడతామని స్పష్టం చేశారు. రైల్వే ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వాల



సహకరించాలని కోరారు. హై స్పీడ్ రైళ్లపై అధ్యయనం చేస్తున్నట్టు చెప్పారు. కాజీపేటలో వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం టెండర్లు పిలిచామనీ, త్వరలో శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు.

కోచ్ ఫ్యాక్టరీలు ఇప్పటికే దేశంలో చాలా ఉన్నాయన్న అశ్విని వైష్ణవ్.. విభజన చట్టంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఫీజుబులిటిని పరిశీలించాల్సి ఉందన్నారు. తెలంగాణలో ఎంఎంటీఎస్‌కు రూ.600 కోట్లు కేటాయించామన్నారు. కేంద్రం చేయాల్సింది చేస్తుందని.. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని వందే భారత్ రైళ్లు రాబోతున్నాయని వెల్లడించారు.

గతేడాది కన్నా 45 శాతం పెంపు : దక్షిణమధ్య రైల్వే జీఎం

గత బడ్జెట్ కంటే ఈసారి రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి 45 శాతం బడ్జెట్ పెంచినట్టు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ వెల్లడించారు. రూ.600 కోట్లు డబ్లింగ్, త్రిబ్లింగ్ పనులకోసం కేటాయించారని వివరించారు. రూ.450 కోట్లు కాజీపేట- బల్లార్షా మార్గంలో థర్డ్ లైన్ పనులకోసం, అకోల- డోన్ మార్గంలో డబ్లింగ్ కోసం రూ.60 కోట్లు, కాజీపేట- విజయవాడ థర్డ్ లైన్ పనుల కోసం రూ.377 కోట్లు, బైపాస్ లైన్ల కోసం రూ.383.12 కోట్లు, చర్లపల్లి టెర్మినల్ పనుల కోసం రూ.82 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఎంఎంటీఎస్ రెండోదశ పనుల కోసం రూ.600 కోట్లు, రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం రూ.125 కోట్లు వెచ్చించినట్టు పేర్కొన్నారు.

ఆడబిడ్డ ఉసురు ఊరికే పోదు : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

బడ్జెట్ ప్రసంగంలో గవర్నర్‌తో అబద్దాలు చదివించారనీ, ఆడబిడ్డ ఉసురు ఊరికే పోదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ ఆ ప్రసంగం చదవకపోయి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్తు ఎక్కడ వస్తుందో చూపించాలని డిమాండ్ చేశారు. అసలు కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో సంబంధిత డిపార్ట్‌మెంటుకు కూడా తెలియదన్నారు. దేశంలో పంటల బీమా పథకం అమలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ అనీ, పంట నష్టపోయిన రైతులను ఆదుకోకుండా చచ్చిపోతే బీమా ఇస్తా మంటున్నారనీ అన్నారు. రైతు కూలీలకూ ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. దళితబంధు నెపంతో దళితులను మోసం చేస్తున్నారన్నారు. దళితుల సంక్షేమం కోసం వెచ్చించకుండా రూ.30 వేల కోట్లు మూలుగుతున్నాయని, వాటిని క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నారని చెప్పారు. గవర్నర్ ప్రసంగంలో అసలు డబుల్ బెడ్ రూంల ప్రస్తావనే లేదన్నారు. గిరిజనుల రిజర్వేషన్ పెంపుపై ఇప్పటికైనా జ్ఞానం రావడం సంతోషమన్నారు. ఈ నాలుగేండ్లలో వారు కోల్పోయిన ఉద్యోగాలకు సూపర్ న్యూమరీ పోస్టులు ఏర్పాటు చేసి వారికి జరిగిన నష్టం పూరించాలన్నారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి ఒక్క యాక్షన్ ప్లాన్ కూడా లేదన్నారు. ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ ఏమైందని ప్రశ్నించారు.

సంగారెడ్డి వరకు మెట్రో విస్తరించాలి : సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి

మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో లైన్‌ను విస్తరించాలని, అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అడుగుతానని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. యాదాద్రి వరకూ మెట్రో ట్రైన్ ఏర్పాటు గురించి అసెంబ్లీలో చర్చకు తీసుకొస్తానని చెప్పారు. ఉమ్మడి ఏపీలో ఉన్న అర్హులైన పేదలకు ఉచితంగా ఇండ్లు, స్థలాలు ఇచ్చే జీవోను ఈ ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. పేదలకు 100 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చే జీవోను ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తానన్నారు. వీఆర్ఏ, అంగన్‌వాడీ, ఐకేపీల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు నిధుల్లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనాథ పిల్లలకు ప్రత్యేక హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని గతంలో ముఖ్యమంత్రి చెప్పినా.. ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలోని ఆర్ఎంపీలకు గుర్తింపు కార్డులు, శిక్షణ ఇచ్చి వారి సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. రెండు నెలల యుద్ధం తర్వాత తప్పని పరిస్థితుల్లో గవర్నర్, ముఖ్యమంత్రి రాజీ పడ్డారనీ, బీఆర్ఎస్, బీజేపీకి, గవర్నర్ బీ టీమ్‌గా మారిపోయారని విమర్శించారు. ఇది ఎన్నికల ఏడాది అని, అసెంబ్లీలో మాట్లాడటానికి ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు.

అసెంబ్లీ సమావేశాలకు భారీ బందోబస్తు ఎన్ఎస్‌యూఐ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో ప్రత్యేక నిఘా వేశారు. సివిల్, టాస్క్‌ఫోర్సు, ట్రాఫిక్, ఎస్బీ, ఇంటెలిజెన్స్‌తోపాటు ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు. అనుమానితులను ఎవరినీ అసెంబ్లీ పరిసరాల్లోకి రాకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకున్నారు. అసెంబ్లీలోనికి వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరినీ తనిఖీ చేశారు. పాసులను పరిశీలించారు.అసెంబ్లీ ముట్టడికి యత్నించిన ఎన్ఎస్‌యూఐ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. రవీంద్రభారతి నుంచి అసెంబ్లీ వైపు చొచ్చుకొచ్చే ప్రయత్నం చేసిన ఎన్ఎస్‌యూఐ నాయకులు నందకిషోర్, అక్షయ్‌రెడ్డిని గమనించిన డీజీపీ అంజనీకుమార్ వారిని అడ్డుకున్నారు. వారిని చిక్కడపల్లి ఏసీపీ అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

విద్యావ్యవస్థకు అధిక నిధులు కేటాయించాలి

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా వ్యవస్థకు అధిక నిధులు కేటాయించాలని ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూర్ వెంకట్ డిమాండ్ చేశారు. పోలీసులు గుర్తించకుండా ఆయన బస్సులో వచ్చి అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. బడ్జెట్ సమావేశాల్లో విద్యావ్యవస్థకు అధిక నిధులు కేటాయించాలనీ, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. అప్రమత్తమై పోలీసులు ఆయనతోపాటు పలువురు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలను అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నూతన సచివాలయాన్ని పరిశీలిస్తాం

- పోలీసులతో కాంగ్రెస్ నేతల వాగ్వాదం
- గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత...అడ్డగింత

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అగ్ని ప్రమాదానికి గురైన నూతన సచివాలయాన్ని పరిశీలించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నించారు. అటుగా వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని శుక్రవారం గాంధీభవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. గాంధీభవన్ ఆవరణ నుంచి బయటకు వెళ్లకుండా బారికేడ్లు అడ్డుపెట్టారు. దీంతో పోలీసులకు, నాయకులు వాగ్వాదం కొనసాగింది. తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్ జన్మదినం రోజే సచివాలయాన్ని ప్రారంభించాలన్న ఒత్తిడితో ప్రభుత్వం ప్రమాణాలు పాటించడం లేదని విమర్శించారు. అగ్నిప్రమాదంపై నిజనిర్ధారణకు అఖిలపక్ష బందాన్ని అనుమతించాలని డిమాండ్ చేశారు. మాజీ శాసన మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి నాయకులు చామల కిరణ్ రెడ్డి, అనిల్ యాదవ్, నాయకులు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, సుధీర్ రెడ్డి, మెట్టు సాయి కుమార్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

భావవ్యక్తీకరణతో మెరుగైన సేవలు అందించొచ్చు

- కార్మిక, ఉపాధి కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నాణ్యమైన భాషలో భావవ్యక్తీకరణ ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించగలమని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని అన్నారు. జపాన్‌లో నర్సింగ్ రంగంలో పనిచేసేందుకు అర్హత గల సిబ్బందికి జపనీస్ భాషలో రెండో విడత శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం రాజేంద్రనగర్‌లోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ రంగంలో పెద్ద ఎత్తున అవకాశాలున్నాయనీ, వృత్తి, భాషా నైపుణ్యాలు పెంపొందించుకొని సద్వినియోగపరుచుకోవాలని అభ్యర్థులకు సూచించారు. రోగుల ఎమోషన్స్, ఫీలింగ్స్ తెలుసుకొని సరైన వైద్య సహాయం అందించడానికి భాషా పరిజ్ఞానం కీలకమన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసంతో జపనీస్ భాష నేర్చుకోవాలని సూచించారు. ఆ భాషలో శిక్షణ పొందిన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు రావాలని ఆకాంక్షించారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి, టాంకాం సీఈవో డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, యువతకు విస్తృత ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రభుత్వ సహకారంతో చేపట్టిన పథకం ద్వారా ఆశించిన ప్రయోజనం చేకూరిందన్నారు. కార్యక్రమంలో టాంకాం జీఎం నాగభారతి, అధికారులు విద్యుల్లత, విద్యావతి, నరేంద్రనాథ్ , తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లకు ప్రహరీగోడలు లేవు..

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాఠశాలలకు ప్రహరీ గోడలు, విద్యార్థులకు యూనిఫాం ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ.. సీఎం,ఎమ్మెల్యేలు ఉండటానికి రూ.12 వందల కోట్లు సెక్రటేరియట్ నిర్మాణానికి ఎక్కడి నుంచి వచ్చాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. విలాసవంతమైన డైనింగ్ హాల్‌కోసం ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం నుంచి కొందరు బీఎస్పీలో చేరారు. బహుజన రాజ్య స్థాపనకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

గవర్నర్‌తో అబద్ధాలు చదివించారు

- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌తో బడ్జెట్ ప్రసంగంలో అబద్ధాలు చదివించారని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. అసెంబ్లీ సెషన్ అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే విధంగా ఉందన్నారు. వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పడం తప్పు అన్నారు. కరెంటు లోడు తట్టుకోలేక సబ్‌స్టేషన్లు కుప్పకూలుతుండగా.. రైతుల మోటార్లు కాలిపోతున్నాయన్నారు. కనీసం రైతులకు ఆరేడు గంటలు కరెంటు రావడం లేదన్నారు. ధరణి గురించి గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించలేదన్నారు. ధరణి గురించి చెప్పుకోవడానికి ప్రభుత్వం వెనుకడుగు వేయడానికి రైతుల ఆత్మహత్యలే కారణమన్నారు. సిద్దిపేట, గజ్వేల్‌లో తప్ప రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తిగా నిర్మించలేదన్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందన్నారు. ఉద్యోగ నియామకాల్లో తప్పులు ఎందుకు దొర్లుతున్నాయని ప్రశ్నించారు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల్లో జరిగిన తప్పులను సరిచేయాలన్నారు. నాలుగేండ్లుగా గ్రామ పంచాయతీలు, సర్పంచులకు నిధుల్లేవన్నారు.

24 గంటల కరెంటు ఇస్తే.. ఏ శిక్షకైనా రెడీ : ఎమ్మెల్యే రఘునందన్ రావు

ంగవర్నర్ తమిళిసై బడ్జెట్ ప్రసంగమంతా ప్రభుత్వం రాసిచ్చిన స్క్రిప్ట్. జనాల నుంచి ఓట్లు రాబట్టుకోవడానికి ఆమెతో అన్ని తప్పులు చదివించారు. రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉన్నా.. అంతా బాగుంది అనే విధంగా గవర్నర్ ప్రసంగంలో ఉంది. 24 గంటలు కరెంటు రైతులకు ఇస్తున్నట్టు నిరూపిస్తే తాను ఏ శిక్షకైనా రెడీ.

కేజ్రీవాల్ పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే.!

- సమాజ మార్పు కోరేవారి ఆలోచనలకు వెన్నుపోటు
- అవినీతిలో కూరుకుపోవడం ప్రజలను మోసం చేయడమే : సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లిక్కర్ కుంభకోణంలో కూరుకుపోయిన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తోపాటు ఆ కేసులో ఉన్న అందరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'అవినీతికి వ్యతిరేకంగా సమాజంతోపాటు ప్రభుత్వ నిర్మాణం చేస్తానని చెప్పిన కేజ్రీవాల్ దేశంలో ఉన్నటువంటి ఆనేక మంది యువతీ, యువకులను, ముఖ్యంగా గాంధేయవాదులను మోసం చేశారని విమర్శించారు. అవినీతి లేని సమాజ నిర్మాణం చేస్తానంటూ ఆయన చెప్పిన మాటలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఇంత మందిని మోసం చేశారని ఆరోపించారు. అవినీతిలో మునిగి తేలితే ఇంత కంటే ప్రమాదకరమైన విషయం ఇంకొకటి ఉండదని' తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశ మార్పుకు ఆలోచన చేసే అనేక మంది ఆలోచనలకు వెన్ను పోటు పొడిచారని ఎద్దేవా చేశారు. దేశానికి, సమాజానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేజ్రీవాల్‌పై ఉన్నదని అన్నారు. ఈ కేసులో తెలంగాణ రాష్ట్రం నుంచి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొంత మంది పేర్లు వినిపిస్తున్నందున వారే కాకుండా, ఎంతటి వారు ఉన్నా ప్రభుత్వం ఉపేక్షించకూడదని చెప్పారు.

బీసీ రాజకీయ రిజర్వేషన్లు చట్టబద్ధం చేయాలి : దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ ప్రధానమంత్రి మోదీ హయాంలోనే బీసీలకు 27 శాతం రాజకీయ రిజర్వేషన్లను చట్టబద్దం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ నిర్మాతలు చేతి వృత్తిదారులంటూ ప్రధాని తన ప్రస్తావనలో గౌరవిస్తే సరిపోదని తెలిపారు. బ్రిటీష్ పాలనలో బీసీ కులాలకు దక్కిన గౌరవం స్వతంత్ర భారతదేశంలో కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి ఢిల్లీ కేంద్ర కమిటీ కన్వీనర్ ప్రకాష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

జమ్ములో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించిన సీడీఎస్

జమ్ము : చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ నేతృత్వంలో జమ్ములో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం శుక్రవారం జరిగింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ జమ్ముకాశ్మీర్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం జమ్ముకు అనిల్ చౌహాన్ చేరుకున్నారు. శుక్రవారం సమావేశంలో ఉధంపూర్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, డీజీపీ దిల్బాంగ్ సింగ్, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే, జమ్ము జోన్ అడిషినల్ డీజీపీ ముకేష్ సింగ్, జమ్ము 16 క్రాప్స్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెట్ జనరల్ సందీప్ జైన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నగ్రోత కంటోన్మెంట్‌ను సందర్శించిన తరువాత ఢిల్లీకి అనిల్ చౌహాన్ తిరిగి వెళ్లనున్నారు

బిజినెస్

హైదరాబాద్ నుంచి 150 డైలీ డిపార్చర్లు : ఇండిగో

హైదరాబాద్ : ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ఫిబ్రవరి 01 నుంచి ప్రతీ రోజు 150 పైగా డైలీ డిపార్చర్లను సాధించడంలో మరో మైలురాయిని చేరుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ప్రస్తుతం ఇక్కడి నుంచి దేశీయంగా 49 నగరాలతో పాటు ఢాకా, దోహా దుబాయ్, షార్జా, రియాద్, దమ్మామ్, మస్కట్, కువైట్ సిటీతో సహా అంతర్జాతీయంగా 8 నగరాలకు విమానయాన సేవలను అందిస్తున్నట్లు వెల్లడించింది. హైదరాబాద్ విమానాశ్రయంలో ఇండిగో జీరో కార్బన్ ఉద్గారాలతో 7 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపింది. "ఇండిగో ఇప్పుడు హైదరాబాద్ నుంచి 150 డైలీ డిపార్చర్లతో విమానాలను నడుపుతుందని ప్రకటించడానికి మేము హర్షం వ్యక్తం చేస్తున్నాము. రాష్ట్రంలో యాక్సెసిబిలిటీ, టూరిజం మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలనే ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఈ విమానాలు హైదరాబాద్‌కు మరియు ఇక్కడి నుంచి బయటి ప్రాంతాలకు వద్ధి చెందుతున్న ప్రయాణ డిమాండ్‌ను తీర్చగలవు." అని ఇండిగో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ రాందాస్ పేర్కొన్నారు.

పాల ధరలను పెంచిన సిద్స్ ఫార్మ్

హైదరాబాద్ : తెలంగాణా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రీమియం డి2సి డెయిరీ బ్రాండ్ సిద్స్ ఫార్మ్ పాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. తమ ఎ2 గేదె పాలు, స్కిమ్ మిల్క్, ఏ2 డబుల్ టోన్డ్ గేదె పాల ధరను ప్యాకెట్‌కు రూ.2 పెంచుతున్నట్లు వెల్లడించింది. ఈ సవరించిన ధరలతో 500 మిల్లీ లీటర్ల ఎ2 గేదె పాల ప్యాకెట్ ధర రూ.52కాగా, స్కిమ్ పాల ధర రూ.32గా ఉంటుంది. ఎ2 డబుల్ టోన్డ్ గేదె పాల ధర రూ.42గా, ఎ2 దేశీ ఆవు పాల ధర మాత్రం గతంలో ఉన్నట్లుగానే అర లీటరుకు రూ.75గా ఉంటుందని తెలిపింది. గత కొన్ని నెలలుగా ముడిపాలు ధరలు స్థిరంగా పెరుగుతుండటం చేత దాదాపు ప్రతి డెయిరీ బ్రాండ్ తమ పాల ధరలను సవరిస్తున్నాయని ఆ సంస్థ పేర్కొంది.

ఫ్రాన్స్ న్యూక్లియర్ టర్బైన్లకు విడిభాగాలు

- అజాద్ ఇంజనీరింగ్ వెల్లడి

హైదరాబాద్ : ఫ్రాన్స్ అణు టర్బైన్లకు విడి పరికరాలను సరఫరా చేస్తున్నట్లు ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ ఆజాద్ ఇంజనీరింగ్ తెలిపింది. న్యూక్లియర్ టర్బైన్‌లకు అవసరయ్యే కీలక భాగాలను సరఫరా చేసినట్టు వెల్లడించింది. ఫ్రాన్స్‌లోని బెల్ఫోర్ట్‌లో అణు టర్బైన్లను అసెంబుల్ చేసేందుకు ఉపయోగపడే ఈ భాగాల మొదటి సెట్‌ను డెలివరీ చేసినట్టు పేర్కొంది. జిఇ స్టీమ్ పవర్ తో ఉన్న దీర్ఘకాలిక ఒప్పందం వల్లే, ప్రపంచ వ్యాప్తంగా న్యూక్లియర్ విభాగంలో పెద్ద వ్యాపార అవకాశాన్ని దక్కించుకున్నట్లు ఆజాద్ ఇంజినీరింగ్ ఎండి రాకేష్ ఛోప్దార్ తెలిపారు. ప్రపంచ మార్కెట్‌కు న్యూక్లియర్ విడిభాగాలు సరఫరా చేసిన తొలి భారతీయ కంపెనీ తమదేనని ఆజాద్ ఇంజినీరింగ్ ఎండీ రాకేష్ ఛోప్దార్ అన్నారు. అయిదేళ్ల పాటు తమ ప్రగతి ప్రస్తానం కొనసాగుతుందన్నారు. దేశంలో అణు విడిభాగాల తయారీకి ఆమోదం పొందిన మొదటి, ఏకైక కంపెనీ తమదే కావడం గర్వంగా ఉందన్నారు.

భారత్ కంటి చుక్కల మందుతో అమెరికాలో ఒకరు మృతి

- ఐదుగురికి చూపు గల్లంతు



వాషింగ్టన్ : భారత్‌కు చెందిన గ్లోబల్ ఫార్మా హెల్త్‌కేర్ ప్రైవేటు లిమిటెడ్ తయారు చేసిన ఎజ్రికేర్ కంటి చుక్కల మందు కారణంగా అమెరికాలో ఒకరు మృతి చెందగా, ఐదుగురు కంటి చూపు కోల్పోయారు. పలువురికి కంటి చూపు మందగించింది. దీంతో అమెరికా ప్రభుత్వం ఈ మందుపై ఆంక్షలు విధించింది. అమెరికా మార్కెట్ నుంచి ఈ మందును రీకాల్ చేసుకుంటున్నట్లు భారత కంపెనీ వెల్లడించింది. ఎజ్రికేర్ కంటి చుక్కల మందు కారణంగా 12 రాష్ట్రాల్లో కనీసం 55 మంది తీవ్ర ఇబ్బందులు పడ్డారని అమెరికా అధికారులు ఇటీవల తమ ప్రజలను హెచ్చరించారు. ఇందులో ఒకరు ఇన్ఫెక్షన్ కారణంగా మరణించారని, మరో ఐదుగురికి కంటిచూపు పోయిందని అమెరికా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అధికార ప్రతినిధి చెప్పారు. 'న్యూయార్క్, వాషింగ్టన్‌తోపాటు మరో 10రాష్ట్రాల్లో పలువురు కంటి చుక్కలు వేసుకున్న తర్వాత బ్యాక్టీరియా వ్యాప్తి చెంది ఊపిరితిత్తులు, రక్తం, మూత్రంలో ఇన్ఫెక్షన్ కనిపించింది' అని సంస్థ తెలిపింది. ఈ నేపథ్యంలో ఎజ్రికేర్, డెల్సామ్ కంటి చుక్కల కొనుగోళ్లు, వినియోగాన్ని తక్షణమే నిలిపివేయాలని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తమ వైద్యులు, వినియోగదారులను హెచ్చరించింది.

సెంట్రల్ సర్వీస్ రూల్స్ అమలు కావడం లేదు

- ఛండీగఢ్‌లో ఎయిడెడ్ కాలేజీల సిబ్బంది ఆందోళన

ఛండీగఢ్ : సెంట్రల్ సర్వీస్ రూల్స్ అమలు కావడం లేదంటూ పంజాబ్ యూనివర్సిటీకి చెందిన ఏడు ఎయిడెడ్ కాలేజీల సిబ్బంది ఆందోళనకు దిగారు. గురువారం ప్రారంభమైన ధర్నా ఈ నెల 8 వరకూ జరగనుంది. ఏడు ఎయిడెడ్‌ల కాలేజీలకు చెందిన సుమారు 750 మంది ఉపాధ్యాయులు, 400 మంది బోధనేతర సిబ్బంది ఇందులో పాల్గొంటున్నారు. దీంతో ఈ ఏడు కాలేజీల్లో ఉన్న సుమారు 50 వేల మంది విద్యార్థులపై ఈ ఆందోళన ప్రభావం పడింది. ఛండీగఢ్‌లో ఉద్యోగులకు సెంట్రల్ సర్వీస్ రూల్స్ అమలు చేస్తామని గత ఏడాదిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. గత ఏడాది ఏప్రిల్‌లో దీనిపై నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎట్టకేలకు గత ఏడాది డిసెంబర్‌లో ప్రభుత్వ కళాశాలను సివిల్ సర్వీస్ నిబంధనల పరిధిలోకి తీసుకుని వచ్చారు. అయితే ఎయిడెడ్ కళాశాలలను దీనికి దూరంగా ఉంచారు. అప్పటి నుంచి ఎయిడెడ్ కళాశాల సిబ్బంది కూడా దీనికోసం విజ్ఞప్తి చేస్తున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎయిడెడ్ కాలేజీలకు కూడా ఈ రూల్స్ అమలు చేస్తామని గత ఏడాది మార్చిలో అమిత్ షా హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు విస్మరించారని డిఎవి కళాశాల ప్రొఫెసర్ సుమిత్ గోఖ్లానీ విమర్శించారు. అలాగే పదవీవిరమణ వయస్సును 58 నుంచి 60 ఏండ్లకు పెంచే మార్పు నియమాన్ని చాలా అస్పష్టత, గందరగోళంగా మార్చి వేశారు. దీంతో గత ఏడాది మే నుంచి తన నెలవారీ జీతాన్ని అందుకోలేదని పంజాబ్ యూనివర్సిటీకి చెందిన ఫ్యాకల్టీ నీలా తెలిపారు. ఈ ధర్నాలో లైబ్రరియన్లు, కాలేజ్ మేనేజ్‌మెంట్, లాబ్ టెక్నీషియన్ వంటి బోధనేతర సిబ్బంది కూడా పాల్గొంటున్నారు. ఆరో పే కమిషన్‌ను అమలు చేయాలని కూడా వీరంతా కోరుతున్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని కావడంతో చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతంగా ఉంది. అమిత్ షా హామీ మేరకు నోటిఫికేషన్ జారీ చేయక ముందు ఇక్కడ ఉద్యోగులకు పంజాబ్ సర్వీస్ రూల్‌ను అమలుచేసేవారు. మే ప్రస్తుతం ఏ సర్వీస్ రూల్ పరిధిలో ఉన్నామో.. మాకు తెలియదని శ్రీగురుగోవింద్ సింగ్ కళాశాల ప్రొఫెసర్ సందీప్ కౌర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్ సర్వీస్ రూల్ నుంచి మమ్మల్ని వేరు చేశారని, మరో వైపు కేంద్ర మమ్మల్ని పూర్తిగా తీసుకోలేదని.. సుమారు 10 నెలల నుంచి ఇదే గందరగోళం నడుస్తుందని, నిజానికి మేం సెలవులు కూడా తీసుకోవడం లేదని..ఎందుకంటే మేం పంజాబ్ పరిపాలన కిందకు వస్తామో.. లేదా సెంట్రల్ లీవ్ షెడ్యూల్ కిందకు వస్తామో అధికారులకే తెలియదని సందీప్ కౌర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 8 తరువాత కూడా విద్యాశాఖ నుంచి స్పందన రాని పక్షంలో నిరసనను మరింత ఉధృతం చేయాలని సిబ్బంది భావిస్తున్నారు. ఈ ధర్నా కారణంగా ఏడు కాలేజీల్లో విద్యా, పరిపాలన కార్యక్రమాలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ అంశంపై ఉన్నతాధికారులతో సంప్రదించడానికి మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా అధికారులు స్పందించడం లేదు.

ఏపీలో సీపీఎస్ ఆందోళనపై నిర్బంధం

యూటీఎఫ్ 'సంకల్ప దీక్ష'ను అడ్డుకున్న ప్రభుత్వం

- వందలాది మంది అరెస్టు
- నిరసనగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ దీక్ష మద్దతు తెలిపిన సీపీఐ(ఏం), సీపీఐ
- 5న జిల్లా కేంద్రాల్లో దీక్షలు : యూటీఎఫ్ పిలుపు





గన్నవరం వద్ద షాజ్జీని అరెస్టు చేస్తున్న పోలీసులు

అమరావతి : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు కోరుతూ ఉపాధ్యాయులు ఆందోళనపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం మరోమారు నిర్బంధాన్ని ప్రయోగించింది. యుటిఎఫ్ తలపెట్టిన సంకల్పదీక్షను అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు వందలాది మంది ఉపాధ్యాయులను అరెస్ట్ చేశారు. కంకిపాడు, ఉయ్యూరు, గన్నవరం, వీరవల్లి, ఆతుకూరు, హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్లు ఉపాధ్యాయులతో నిండిపోయాయి. ఈ నిర్బంధ కాండకు నిరసనగా పీడీఎఫ్ ఎంఎల్‌సీలు వి. బాలసుబ్రమణ్యం, కె.ఎస్ లక్ష్మణరావు, ఐ. వెంకటేశ్వరరావు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పీడీఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి యూటీఎఫ్ కార్యాలయంలోనే దీక్ష ప్రారంభించారు. శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు ఈ దీక్ష సాగింది. దీంతో యూటీఎఫ్ కార్యాలయం వద్ద కూడా పెద్ద సంఖ్యలో పోలీసులు మొహరించారు. ఎంఎల్‌సీల దీక్షకు సీపీఐ(ఎం), సీపీఐ ఏపీ శాఖలు మద్దతు ప్రకటించాయి. ఆ పార్టీల రాష్ట్ర కార్యదర్శులు వి. శ్రీనివాసరావు, కె. రామకృష్ణ యూటీఎఫ్ కార్యాలయానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఏపీ ఎన్‌జీఓ సంఘం కూడా మద్దతు తెలిపింది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 5న జిల్లా కేంద్రాల్లో సంకల్ప దీక్షలు నిర్వహించాలని యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కఎస్ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు.

గురువారం నుండే అరెస్టులు

రహదారులపై సభలు, సమావేశాలు రద్దు చేస్తూ జారీ చేసిన జిఓనెం.1 అమలులో ఉన్న నేపథ్యంలో విజయవాడ నగరానికి దూరంగా కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలో చిన్న అవుటపల్లి పరిధిలోని సుందరయ్య విద్యానగరంలో ఒక ప్రైవేటు స్థలంలో యూటీఎఫ్ నిర్వహించ తలపెట్టిన సంకల్ప దీక్ష కార్యక్రమానికి కూడా పోలీసులు అనుమతి ఇవ్వలేదు. పైగా ఈ కార్యక్రమానికి వచ్చే ఉపాధ్యాయులను గురువారం నుండే అరెస్ట్ చేయడం ప్రారంభించింది. పోలీసు ఆటంకాలను దాటుకుని గన్నవరం పరిసర ప్రాంతాలకు చేరుకున్న వారినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉభయ గోదావరి జిల్లాలూ, విశాఖ, శ్రీకాకుళం ప్రాంతాల వైపు నుంచి వస్తున్న వారిని టోల్‌గేట్ వద్ద, విజయవాడ, గుంటూరు, ఇతర ప్రాంతాల వైపు నుంచి వస్తున్న వారిని గన్నవరంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఉపాధ్యాయులను చుట్టుముట్టి బలవంతంగా ఈడ్చి పడేశారు. ప్రైవేట్ బస్సుల్లో హనుమాన్ జంక్షన్, ఉంగుటూరు, కంకిపాడు పోలీస్ స్టేషన్లకు తరలించారు. పెద్దఅవుటపల్లి వద్ద దశల వారీగా వచ్చిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, యూటీఎఫ్ ఏపీ గౌరవ అధ్యక్షులు కె శ్రీనివాసరావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, కార్యదర్శులు ఎస్‌పి మనోహర్, సుందరయ్య, ఎ కృష్ణ, కోశాధికారి బి.గోపిమూర్తి తదితరులను అరెస్టు చేశారు. వారిని వ్యక్తిగతపూచీతో సాయంత్రం విడుదల చేశారు.

సీపీఐ(ఎం) ఏపీ ఖండన

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. పెనమలూరు పోలీసు స్టేషన్‌లో అరెస్టయిన వారిని ఆ పార్టీ ఏపీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు, ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు కలిసి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సంఘాలు, పీడీఎఫ్ ఎమ్మెల్సీలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు పి మధు కంకిపాడు పోలీస్ స్టేషన్‌లో ఉపాధ్యాయులను పరామర్శించారు.

దీక్షకు దిగిన పీడీఎఫ్ ఎమ్మెల్సీలు

ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులకు నిరసనగా పీడీఎఫ్ ఎమ్మెల్సీలు యుటిఎఫ్ రాష్ట్రకార్యాలయంలో సంకల్పదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శాసనమండలి పీడీఎఫ్ ఫ్లోర్‌లీడర్ వి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్రప్రభుత్వ వైఖరి దుర్మార్గంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలోపు రద్దుచేస్తామని రాష్ట్రప్రభుత్వం హామీనిచ్చి ఆ ఊసేఎత్తడం లేదని విమర్శించారు. ప్రభుత్వం దమనకాండను కొనసాగించినంత కాలం పోరాటం సాగితీరుతుందన్నారు. డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన అప్రజాస్వామిక వైఖరితో ఉందని విమర్శించారు. ఇలాంటి ధోరణి సరికాదన్నారు. సీపీఎస్, జీపీఎస్ వద్దని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.. ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాదయాత్రలో 'వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామ'న్న హామీ, కాంట్రాక్టు ఉద్యోగుల రద్దు, డిఎలు సకాలంలో చెల్లింపు మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శులు బి లక్ష్మిరాజా,కృష్ణసుందరరావు, వి మహేష్,ఎఎన్ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

హామీ నిలబెట్టుకోండి : సీపీఐ(ఎం), సీపీఐ ఏపీ శాఖల డిమాండ్

పీడీఎఫ్ ఎమ్మెల్సీలు చేపట్టిన సంకల్పదీక్షకు సీపీఐ(ఎం), సీపీఐ ఏపీశాఖలతో పాటు, ఏపీ ఎన్జీవో సంఘం మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీపీఎస్ రద్దుతో రాష్ట్రప్రభుత్వానికి ఆర్థికభారం ఉండదన్నారు. . సీపీఎస్‌పై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తేనే జగన్ ప్రభుత్వం ఉంటుందన్నారు. . నూతన విద్యావిధానం(ఎన్ఈపీ) ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని ఆదానీకి, విద్య రంగాన్ని బైజూస్‌కు, పాల పరిశ్రమను అమూల్ కంపెనీకి జగన్ అప్పగించారని పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో ఐక్య ఉద్యమాలు వస్తాయని, అప్పుడు తప్పకుండా రద్దు చేయాల్సిందేనని తెలిపారు. సంకల్ప దీక్ష భవిష్యత్‌లో సమరదీక్షగా మారేందుకు పునాది పడిందని,ప్రభుత్వం తన తీరును మార్చుకోకపోతే ఫలితం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. సీపీఐ ఏపీ రాష్ట్రకార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు భయపడుతోందని అన్నారు. సచివాలయం, సీఎం క్యాంపు కార్యాలయానికి గన్నవరం దూరంగా ఉన్నా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదన్నారు. పాధ్యాయులు ప్రభుత్వానికి గుణపాఠాలు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. ఎపిఎన్జీవో సంఘం వెస్ట్‌కృష్ణా అధ్యక్షులు విద్యాసాగర్ దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, ఏపీ సీపీఐ రాష్ట్రనాయకులు జల్లివిల్సన్, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

మతమార్పిడి నిరోధక చట్టంపై ఐదు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు





న్యూఢిల్లీ : వివాదాస్పద 'మతమార్పిడి నిరోధక' చట్టాలు తీసుకొచ్చిన ఐదు రాష్ట్రాలకు భారత సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఇందులో ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కర్నాటక, హర్యానా, జార్ఖండ్ రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రాష్ట్రాలు తీసుకొచ్చిన మత మార్పిడి నిరోధక చట్టాలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ నోటీసులు పంపింది. యూపీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఈ విషయంలో ఇప్పటికే నోటీసులు జారీ అయిన విషయం విదితమే. ఈ కేసులో ప్రధాన పిటిషనర్‌గా మానవ హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాడ్ ద్వారా నడుపబడుతున్న సిటిజెన్స్ ఫర్ పీస్ (సీపీజే) స్వచ్ఛంద సంస్థ (ఎన్జీఓ) ఉన్నది. పిటిషనర్ల తరఫున సీనియర్ అడ్వొకేటు సి.యు. సింగ్ వాదించనున్నారు.

నిజానికి ఈ చట్టాలకు వ్యతిరేకంగా 2019 డిసెంబర్‌లోనే పిటిషన్ దాఖలైంది. అప్పటి నుంచి రెండు రాష్ట్రాలు ఆర్డినెన్సులను, చట్టాలనూ తీసుకొచ్చాయి. ఐదు రాష్ట్రాలు అలాంటి చట్టాలను తీసుకొచ్చాయి. దీంతో సీపీజే కూడా తన పిటిషన్‌లో మార్పులు చేస్తూ సదరు రాష్ట్రాలు తీసుకొచ్చిన కొత్త చట్టాలకు వ్యతిరేకంగా కొత్త పిటిషన్‌ను వేసింది. ఈ చట్టాలపై దాఖలైన పిటిషన్లపై విచారణకు గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది.

దేశంలోని హిందూత్వ శక్తులు ఆరోపించే 'లవ్ జిహాద్' సాకుతో దేశంలోని పలు బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త 'మత స్వేచ్ఛ' చట్టాలను తీసుకొచ్చాయి. అయితే, ఈ చట్టాలు ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని తీసుకొచ్చారనీ, మతాంతర వివాహాల విషయంలో (హిందూ అమ్మాయిని ఒక ముస్లిం వ్యక్తి వివాహం చేసుకున్న సందర్భాలలో) వేదింపులకు ఆయుధంగా దీనిని బీజేపీ పాలిత రాష్ట్రాలు వాడుకుంటున్నాయని సామాజిక విశ్లేషకులు తెలిపారు.

బలవంతపు మతనిరోధక చట్టాలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లలో బీజేపీ నాయకుడు అశ్విని కుమార్ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్ కూడా ఉన్నది. అయితే, ఉపాధ్యాయ అదనపు అఫిడవిట్ వెనక్కి తీసుకోబడిందని ఆయన తరపు లాయర్ వెల్లడించారు. "భారీ సంఖ్యలో మతమార్పిడులు" అని పేర్కొంటూ దాఖలు చేసిన అశ్విని కుమార్ పిటిషన్ మైనారిటీల గురించి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిందని సుప్రీంకోర్టు బెంచ్ విమర్శించిన విషయం తెలిసిందే. ఈ అభ్యంతరాల నేపథ్యంలోనే అదనపు అఫిడవిట్‌ను వెనక్కి తీసుకున్నట్టు అశ్విని కుమార్ తరపు లాయర్ తెలిపారు.

అదానీకి ఎస్‌బీఐ రూ.27వేల కోట్ల అప్పు



ముంబయి : అదాని కంపెనీలకు రూ.27వేల కోట్ల అప్పులు ఇచ్చినట్లు దేశంలోనే అతిపెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) వెల్లడించింది. ఇది అదాని మొత్తం రుణ పుస్తకంలో 0.88 శాతానికి సమానమని ఎస్‌బీఐ ఛైర్మెన్ దినేష్ ఖార తెలిపారు. "పోర్టుల నుంచి గనుల రంగాల్లో వ్యాపారాలు కలిగిన అదానీ గ్రూపు షేర్లను తనఖాగా పెట్టుకుని రుణాలు ఇవ్వలేదు. ఇప్పటి వరకు ఆ కంపెనీల రుణాల చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు లేవు. స్పష్టమైన ఆస్తులు, తగిన నగదు ప్రవాహాల ఆధారంగానే అప్పులిచ్చాం. అద్భుతమైన రీపేమెంట్ రికార్డును కలిగి ఉంది. అదానీ గ్రూపు నుంచి ఎలాంటి రుణాల పునరుద్ధరణ ప్రతిపాదన రాలేదు." అని దినేష్ ఖార పేర్కొన్నారు.

రూ.10 లక్షల కోట్ల నష్టం

అధిక ధరలకు విద్యుత్‌ను విక్రయిస్తున్న అదానీ పవర్‌తో చేసుకున్న ఒప్పందంపై సవరణలు కోరుతామని బంగ్లాదేశ్ ప్రభుత్వ వర్గాలు చేసిన ప్రకటనతో ఆ కంపెనీ సూచీ 5 శాతం పడిపోయి రూ.192 వద్ద ముగిసింది. హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌నకు తోడు అంతర్జాతీయ విత్త సంస్థలు అదానీ గ్రూపునపై ఆంక్షలకు దిగడంతో ఆ కంపెనీల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ఓ దశలో మరో 35 శాతం పతనమై రూ.1,017 కనిష్ట స్థాయిని తాకి.. అనంతరం కొనుగోళ్ల మద్దతుతో తుదకు 1.25 శాతం పెరిగి రూ.1,584 వద్ద ముగిసింది. అదానీ ట్రాన్స్‌మిషన్ 10 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 10 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 5 శాతం, అదానీ విల్మర్ 5 శాతం, ఎన్‌డీటీవీ 5 శాతం చొప్పున పతనమయ్యాయి. గడిచిన ఏడు సెషన్లలో అదానీ స్టాక్స్ రూ.10 లక్షల కోట్ల విలువను కోల్పోయారు. 10 స్టాక్స్ కూడా 51 శాతం మేర పతనం కావడంతో వాటి క్యాపిటలైజేషన్ రూ.9.31 లక్షల కోట్లు హరించుకుపోయింది.

21వ స్థానానికి అదానీ పతనం..

హిండెన్‌బర్గ్ దెబ్బకు ప్రపంచ కుబేరుల్లో గౌతం అదానీ టాప్-20 జాబితా నుంచి బయటికి నెట్టబడ్డారు. గతేడాది రెండో స్థానంలో ఉన్న అదాని.. గడిచిన వారం రోజుల్లో పాతాళానికి పడిపోయారు. తాజాగా 61.3 బిలియన్ డాలర్ల సంపదతో 21వ స్థానానికి దిగజారరని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ సూచీ తెలిపింది. కాగా 57.6 బిలియన్ డాలర్ల సంపదతో అదాని 22వ స్థానానికి పడిపోయారని ఫోర్బ్స్ లిస్ట్ వెల్లడించింది.

అమెరికన్ డోజోన్స్ నుంచి అదానీ ఔట్..



న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ రిపోర్ట్ ఆధారంగా అదానీ గ్రూపునకు అంతర్జాతీయ సంస్థలు ఒక్కొక్కటిగా వరుస కట్టి షాక్ ఇస్తున్నాయి. ఇప్పటికే పలు బ్యాంక్‌లు అదాని కంపెనీలకు బాండ్లపై రుణాల జారీని నిరాకరించగా.. తాజాగా శుక్రవారం అమెరికన్ సంస్థ ఎస్అండ్‌పీ డోజోన్స్ తన సస్టెయినిబిలిటీ సూచీ నుంచి అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను తొలగిస్తున్నట్టు ప్రకటన చేసింది. ఫిబ్రవరి 7 నుంచి ఇది అమల్లోకి వచ్చేలా సవరణలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. స్టాక్ మార్కెట్‌లో మానిప్యులేషన్, అకౌంటింగ్ మోసాలు, వాటాదారుల విశ్లేషణలు, మీడియా రిపోర్టులు, పలు విశ్లేషణలను ఆధారంగా చేసుకుని అదాని ఎంటర్‌ప్రైజెస్‌ను సస్టైనిబిలిటీ సూచీ నుంచి తొలగిస్తున్నట్టు డిజోన్స్ తన నోట్‌లో పేర్కొంది. ఒక కంపెనీ సామాజిక, ఆర్థిక ప్రగతి ఆధారంగా ఈ సూచీలో గుర్తింపును ఇస్తుంది. ఈ సూచీలో ప్రపంచంలోని అతిపెద్ద 2500 స్టాక్స్‌కు మాత్రమే గుర్తింపు ఉంటుంది. ఇప్పటికే అదానీ కంపెనీల షేర్లు అగాథంలో పడిపోతుండగా.. డోజోన్స్ నిర్ణయం ఆ కంపెనీ షేర్లను మరింత తీవ్ర ఒత్తిడికి గురి చేశాయి. దీంతో అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో 21వ స్థానానికి పతనమయ్యారు.



కర్నాటకలో అంగన్‌వాడీల ఆందోళనకు విజయం

బెంగళూరు : కర్నాటకలో అంగన్‌వాడీల ఆందోళనకు విజయం లభించింది. అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ గ్రాట్యూటీ చెల్లింపులు ఇవ్వడంతో సహా మూడు ప్రధాన డిమాండ్లను కర్ణాటక ప్రభుత్వం అంగీకరించడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు విజయం సాధించారు. తమ డిమాండ్ల సాధన కోసం జనవరి 23 నుంచి వారు నిరవధికంగా ఆందోళన చేస్తున్నారు. ప్రీ ప్రైమరీ ఎడ్యుకుషన్‌కు నిర్దిష్ట కాలపరిమితి వేళలు (ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు) విధించడం, మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పది పాసైన వర్కర్లకు, హెల్పర్లకు పదోన్నతులు వంటివి ప్రభుత్వం ఆమోదించిన ప్రధాన డిమాండ్లలో వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుండి రాతపూర్వక హామీ రావడంతో వారు తమ ఆందోళన విరమించారు. ఫ్రీడం పార్క్‌లో సిఐటియు పెద్ద ఎత్తున నిర్వహించిన నిరసన కార్యక్రమం కూడా అంగన్‌వాడీలు విజయం సాధించడానికి ఎంతగానో దోహదపడింది.

కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన కొత్త విద్యా విధానం (ఎన్ఇపి) పట్ల అంగన్‌వాడీలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. పిల్లల కోసం కొత్తగా ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని కేంద్రం యోచిస్తోంది. అదే గనుక జరిగితే అంగన్‌వాడీలు మూతబడతాయనే భయాందోళనలు వారిలో వ్యక్తమవుతున్నాయి. అంగన్‌వాడీల్లో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు నిర్దిష్టంగా కాలపరిమితిని ప్రభుత్వం విధించాలని సీఐటీయూ సూచించింది. వివిధ పథకాల కింద అంగన్‌వాడీ కార్యకర్తలకు పనులు అప్పచెబుతున్నారని, కానీ వారికి తగిన సాయం అందడం లేదని సీఐటీయూ పేర్కొంది. మినీ అంగన్‌వాడీల్లోని వర్కర్లు ఎవరైనా 12వ తరగతి పూర్తి చేసినట్లైతే వారికి పదోన్నతుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని ఇటీవల ప్రభుత్వ ఉత్తర్వులు పేర్కొన్నాయి. దానిపై వర్కర్లు ఆందోళన వెలిబుచ్చడంతో తర్వాత ఆ ఉత్తర్వులను సవరిస్తూ పది పాసైన వారికి కూడా ప్రాధాన్యత కల్పించేలా కొత్త ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సీనియారిటీకి కూడా ప్రాధాన్యత ఇస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ చెల్లింపులను ఆమోదించినట్లు ఆర్థిక శాఖ నుండి సమాచారం వెలువడింది.

1975 నుండి అంగన్‌వాడీ కార్యకర్తలను పూర్తి స్థాయి ఉద్యోగులుగా గుర్తించడానికి తిరస్కరిస్తూ వారికి వేతనాలు బదులుగా గౌరవ వేతనం చెల్లిస్తున్నారు. తమను టీచర్లుగా వర్గీకరించాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా వుంది. కానీ దాన్ని ప్రభుత్వం ఇంకా ఒప్పుకోలేదు.

రాజ్యాంగం సమానమంటుంది కుల వ్యవస్థ కాదంటుంది

- మతం పేరుతో ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్న బీజేపీ, ఆరెస్సెస్ : బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్

పాట్నా : హిందూ మతంలో కుల వ్యవస్థను ఆర్జేడీ అగ్రనేత, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ విమర్శించారు. భారత రాజ్యాంగం అందరినీ సమానమని చెప్తుందనీ, కుల వ్యవస్థ అలా కాదని అన్నారు. అందరూ హిందువులే అయినపుడు కొన్ని కులాలు ఎందుకు, ఎలా "ఎక్కువ"? ఇతర కులాలు "తక్కువ" అని ఆయన ప్రశ్నించారు. బీహార్ లెనిన్‌గా ప్రసిద్ధి గాంచిన చారిత్రక బీసీ ప్రముఖుడు జగదేవ్ ప్రసాద్ జన్మ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రామచరితమానస్ అనే హిందూ ఇతిహాసం ద్వేషాన్ని వ్యాప్తి చేస్తుందని బీహార్ విద్యాశాఖ మంత్రి చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ, హిందూత్వ శక్తులు వ్యతిరేకతను వ్యక్తం చేశాయి. దీంతో ఇప్పుడు తేజస్వీ యాదవ్ హిందూ మతంలో కుల వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. " కుల వ్యవస్థ కింద కొందరు ప్రజలను ఎక్కువ కులం కేటగిరీలో, చాలా మందిని తక్కువ కులం విభాగంలోకి తీసుకొచ్చారు.